



# వుదయం






ఖమ్మం | 25-01-2026 ఆదివారం | సంపుటి : 13 | సంచిక : 117 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal | Follow us on



## టి హబ్ యథాతథం

- స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగాలి
- అమెరికా నుంచి సిఎం ఆదేశాలు

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** టీ–హబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను టీ–హబ్‌కు మార్చుతున్నట్లు వస్తున్న వార్తలపై సీఎం శనివారం స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్‌లో మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు. టీ–హబ్‌ను ప్రత్యేకంగా స్టార్టప్‌ల కేంద్రంగానే గుర్తించాలని చెప్పారు. ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ–హబ్‌లో ఇతర కార్యాలయాలు ఉండకూడదని, అలాంటి ఆలోచనలు ఉంటే విరమించుకోవాలని ఆదేశించారు.

## ‘ఉన్నతుల’ సాదాసీదా పెళ్లి

### ఆదర్శ దంపతులు ‘సివిల్’ అధికారులు



**వుదయం, చౌటుప్పల్ :** వారిద్దరూ ఉన్నత హోదాలో ఉన్న అధికారులు. వీరిలో ఒకరు ఐఏఎస్.. మరొకరు ఐపీఎస్.. అయినా నిరాడంబర వివాహంతో సమాజానికి కొత్త సందేశాన్ని ఇచ్చారు. ఎలాంటి ఆడంబరాలు, హంగులు లేకుండా... సీదాసాదాగా రిజిస్టర్ ఆఫీసులో వివాహం చేసుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివాహం అంటే కోట్లాది రూపాయల ఖర్చు, ఆడంబరాలతో కూడిన వేడుకలు కనిపిస్తున్న నేటి సమాజంలో చౌటుప్పల్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువ ఐపీఎస్ అధికారిణి శేషాద్రిని రెడ్డి, కడప జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ రెడ్డి సాదాసీదా పెళ్లి చేసుకున్నారు.

మిగతా 2లో

## సమగ్ర దర్యాప్తుకి రెడీ



### హరీశ్ రావు లేఖ రాస్తే 2024 నుంచి సింగరేణి టెండర్లు కాంట్రాక్టులపై విచారణకు సిద్ధంగా ఉన్నాం

- సిఎం ఇండియాకు రాగానే ఆయనను ఒప్పించి ఆదేశాలు ఇప్పిస్తాను
- సుజన్ రెడ్డి కంపెనీకి, సిఎంకు ఎటువంటి సంబంధం లేదు
- సింగరేణి టెండర్లను సిఎం బావమరిదికి కట్టబెడుతున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు
- సింగరేణిలో పనులు నిర్వహిస్తున్న ఐదుగురు ప్రముఖ కాంట్రాక్టర్లు బిఆర్ఎస్ నేతల బంధువులు
- ప్రజాభవన్‌లో మీడియాతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సైట్ విజిట్ నిబంధన నేను పెట్టింది కాదు.. అది ఎప్పటి నుంచో ఉంది

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** హరీశ్ రావు లేఖ రాస్తే 2014 నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో జరిగిన అన్ని టెండర్లు, కాంట్రాక్టులపై విచారణకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇండియాకు రాగానే ఈ విషయంలో తానే స్వయంగా ఆయన్ను ఒప్పించి విచారణకు ఆదేశాలు ఇప్పిస్తానని చెప్పారు. శనివారం ప్రజాభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ శాఖకు తాను మంత్రిగా ఉన్నంత వరకు ఎట్టిపరిస్థితుల్లోనూ గద్దలు, రాబందులు, రాజకీయ పెద్దలను సింగరేణిపై వాలనివ్వనని తేల్చి చెప్పారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు.. మీడియాతో ప్రచారం జరుగుతున్నట్టు సృజన్ రెడ్డి కంపెనీకి సీఎంకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ టెండర్లను సీఎం బావ మరిదికి కట్టబెడుతున్నట్లు జరుగుతోన్న ప్రచారంలో నిజం లేదన్నారు. సుజన్ రెడ్డి కంపెనీ శోధా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అన్నారు. ఆ కంపెనీ ఎండీ దీప్తి రెడ్డి అనీ ఆమె బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె అన్నారు. ఆమె భర్త, ఆయన అల్లుడే సుజన్ రెడ్డి అని వివరణ ఇచ్చారు. సింగరేణి వ్యాప్తంగా పలు కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న ఐదు ప్రముఖ కాంట్రాక్టర్లు కూడా బీఆర్ఎస్

మిగతా 2లో

## నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

### మంటల్లో చిక్కుకున్న పిల్లలు : రక్షించిన స్థానిక యువకులు

### ఫర్నీచర్ షాపులో చెలరేగిన మంటలు



- అరగంట వ్యవధిలోనే నాలుగు అంతస్థులకు వ్యాప్తి
- భయంతో పరుగులు పెట్టిన ప్రజలు
- ఇరుకైన సందు, చుట్టూ సెట్‌బ్యాక్స్ లేమీతో రెస్క్యూకు ఇబ్బందులు
- జేసీబీ, భారీ క్రేన్లతో సహాయక చర్యలు
- ఆ భవనాన్ని ఖాళీ చేయించాలని గతంలోనే హైకోర్టు ఆదేశాలు
- భారీగా ట్రాఫిక్ జామ్
- రెస్క్యూను పరిశీలించిన కలెక్టర్, సీపీ
- విచారం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం
- రంగంలోకి రోబో ఫైర్ మెషిన్

**వుదయం, హైదరాబాద్ :** హైదరాబాద్ లోని నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నగరంలోని రద్దీ ప్రాంతమైన స్టేషన్ రోడ్డులోని బచ్చాస్ క్యాస్టిల్ ఫర్నీచర్ షాప్ లో శనివారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మొదట భవనం కింద ఉన్న సెల్లార్ లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో

మిగతా 2లో



## వదిలిపెట్టం

### ధరణి అక్రమాలపై ఆరా

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన వారినీ రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కాజేశారని ఆరోపించారు. దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు. ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. ధరణి పోర్టల్‌ను అడ్డు పెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు, ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు.

- అందరి బాగోతాలను బయటపెడతాం
- ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో అక్రమాల గుర్తింపు
- త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్
- ధరణి పోర్టల్ లొసుగులతోనే రిజిస్ట్రేషన్‌లలో అక్రమాలు
- 9 జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమినల్ కేసులు
- ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక
- మంత్రి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### నేడు సర్వేయర్లకు లైసెన్స్‌లు

*ప్రాథమిక విచారణలోనే రూ. 4 కోట్ల అవినీతి*

ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి 35 లక్షల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు కమిటీ గుర్తించిందని మంత్రి తెలిపారు. విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి రూ. 4 కోట్లు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు వివరించారని తెలిపారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా అనాలోచితంగా, కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వీటిపై ఆరోపణలు రావడంతో భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామన్నారు. వాస్తవ పరిస్దితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు రూ. వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు రూ. పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడు తున్నారని విమర్శించారు.

మిగతా 2లో

## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- 27న అఖిలపక్ష భేటీ
- జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి దశ
- మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండవ దశ
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్



**న్యూఢిల్లీ, జనవరి 24:** బడ్జెట్ సమావేశాలకు ముందు ముఖ్యమైన జాతీయ సమస్యలు, శాసన అంశాలను చర్చించేందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరన్ రిజిజు జనవరి 27, ఉదయం 11 గంటలకు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్టు మంత్రి త్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశం పార్లమెంటులో ప్రధాన కమిటీ గదిలో జరు గనుంది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగనున్న సమావేశాలకు అజెండాను విశ్లేషించ నుంది. బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమై, మధ్య విరామా నంతరం

మిగతా 2లో

## నామినీల వివరాలు ఉన్నప్పుడు వారసత్వ సర్టిఫికెట్‌తో పనిలేదు : సుప్రీం



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** టీ–హబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను టీ–హబ్‌కు మార్చుతున్నట్లు వస్తున్న వార్తలపై సీఎం శనివారం స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్‌లో మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు. టీ–హబ్‌ను ప్రత్యేకంగా స్టార్టప్‌ల కేంద్రంగానే గుర్తించాలని చెప్పారు. ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ–హబ్‌లో ఇతర కార్యాలయాలు ఉండకూడదని, అలాంటి ఆలోచనలు ఉంటే విరమించుకోవాలని ఆదేశించారు.


భారత ఎన్నికల సంఘం

16వ జాతీయ ఓటర్ల దినోత్సవం-2026 “వేడుకలు”

తేది: 25 జనవరి 2026

రవీంద్ర భారతి, హైదరాబాద్
ఉ॥ 11:00 గంటల నుండి

ముఖ్య అతిథి
శ్రీ జిష్ణు దేవ్ వర్మ
గౌ॥ గవర్నర్, తెలంగాణ

గౌరవ అతిథి
శ్రీమతి ఐ. రాణి కుముదిని ఐ.ఎ.ఎస్, (Retd.)
రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ

ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రతిజ్ఞతో భాగస్వాములవ్వండి

వేడుకలు దేశ వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో

QR కోడ్ స్కాన్ చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయండి

ఈ QR కోడ్ స్కాన్ చేయడం ద్వారా మరియు #VoteForSureని మీ సోషల్ మీడియా హ్యాండిల్స్ లో షేర్‌చేయడం ద్వారా భాగస్వాములవ్వండి.

“నా భారతదేశం, నా ఓటు”
భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు

ప్రధాన ఎన్నికల అధికారి,
తెలంగాణ

Follow us on: CEOTelangana CEO_Telangana CEOTelangana ChiefElectoralOfficerTelangana
For Details: Voters.eci.gov.in / or Call 1950 or Download Voter Helpline App

# బలవంతులుగా బాలికలు

**వారు శక్తివంతులైతే కుటుంబాలు శక్తిని పుంజుకుంటాయి : జస్టిస్ కోషి**





**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** బాలికలను శక్తివంతులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం అన్ని వ్యవస్థలపై ఉందని హైకోర్టు న్యాయ మూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషీ వెల్లడించారు. బాలికలను శక్తివంతం బలవంతులుగా బాలికలు చేస్తే కుటుంబం శక్తివంతమవుతుందన్న ఆయన కుటుంబాలను శక్తివంతం చేస్తే దేశ భవిష్యత్తు బలపడుతుందని వ్యాఖ్యానించారు. బాల్య వివాహాలు, బాలలపై పలు రకాల లైంగిక వేధింపులు, లింగ వివక్షను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. బాలికలపై ఉన్న వివక్ష నిర్మూలన, సమానత్వాన్ని ప్రోత్సాహం కోసమే ఏటా జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. గత కొన్ని దశాబ్దాల్లో సమాజంలో గణనీయమైన మార్పు వచ్చిందన్న ఆయన నేడు మహిళలు క్రీడలు, విజ్ఞానం, అంతరిక్ష పరిశోధన, న్యాయ రంగం సహా ప్రతి రంగంలో ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశానికి మహిళా రాష్ట్రపతి నాయకత్వం వహిస్తున్నారని, త్వరలోనే భారత దేశానికి తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి రానున్నారని తెలిపారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్తంగా, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ సహకారంతో శనివారం హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో 2కే రన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జస్టిస్ పి. సామ్ కోషీ అందులో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ హైకోర్టులో దేశంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా న్యాయమూర్తులు ఉన్నారనీ దీన్ని గర్వంగా భావిస్తున్నామన్నారు. న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియలో 60 శాతం కంటే ఎక్కువ మంది మహిళలే ఎంపికవుతున్నారని తెలిపారు.

న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొనే లింగ వివక్షను నిర్మూలించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బాలికల విద్య, ఆరోగ్య సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశ రథం ముందుకు సాగాలంటే పురుషులు, మహిళలు అనే రెండు చక్రాలు సమానంగా బలంగా ఉండాలని ఆమె వ్యాఖ్యానించారు. బాలికలను భారంగా చూసే మనస్తత్వం అనేక సామాజిక అన్యాయాలకు మూలమని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన ద్వారా బాలికలను సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఘటనల్లో నేరస్తులపై వేగవంతమైన దర్యాప్తు, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవసరమైతే చట్టపరమైన వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆమె సూచించారు. బాలికల విద్య పేదరిక నిర్మూలనకు కీలకమని ఐక్యరాజ్యసమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నాన్ వ్యాఖ్యలను ఆమె ఉదహరించారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో వైద్య శాఖ కీలక పాత్ర, మహిళలపై నేరాల నివారణలో పోలీసు శాఖ బాధ్యత, బాలికల విద్యను ప్రోత్సహించడంలో విద్యా హక్కు చట్టం ప్రాధాన్యత, ఈ అన్ని అంశాల్లో న్యాయవ్యవస్థ నిర్వహిస్తున్న పాత్రను ఆయన వివరించారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, ఈ.వి. వెంకుగోపాల్, న్యాయమూర్తి జస్టిస్ రెనుక యారా, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి. సురేష్, సీబీఐ కోర్టు ప్రిన్సిపల్ జడ్జి పట్టాభి, అదనపు జిల్లాసెషన్స్ జడ్జీలు అనిత , వినోద్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి, హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఆశారాణి, స్వచ్ఛంద అసోసియేషన్ డైరెక్టర్ వినయ్ సింగ్, ఇతర న్యాయాధికారులు, న్యాయ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఉన్నతుల' సాదాసీదా పెళ్లి

మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం శనివారం ఈ అపురూప వేడుకకు వేదికగా మారింది. శేషాద్రిని రెడ్డి కుత్బుల్లాపూర్ డీసీపీగా విధులు నిర్వర్తిస్తుండగా, శ్రీకాంత్ రెడ్డి ఐఏఎస్ శిక్షణలో ఉన్నారు. కేవలం అతికొద్ది మంది కుటుంబ సభ్యులు, సన్నిహితులు, ఉన్నత అధికారుల సమక్షంలో వీరి వివాహం చట్టబద్ధంగా ముగిసింది. రిజిస్టర్ ఆఫీసులో సంతకాలు చేసి పూలమాలలు మార్చుకొని ఈ జంట ఒక్కటయ్యారు. రూ. కోట్లు ఖర్చు చేసే వివాహాల కంటే ఇలాంటి నిరాడంబర వివాహాలు ఎంతో గొప్పవని, సామాన్యులకు ఇదొక స్ఫూర్తి అని అక్కడికి వచ్చిన అధికారులు వీరిని అభినందించారు. ఉన్నత చదువులు చదివి, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ఈ కొత్త జంట తీసుకున్న నిర్ణయంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వదిలిపెట్టం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేయగా నేడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్స్‌లు జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు డీఐజీ ఎమ్. సుభాషిని, సీఎమ్ఆర్వో మకరంద్, ఎసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ పాల్గొన్నారు.

# సమగ్ర దర్యాప్తుకి రెడీ

మొదటి పేజీ తరువాయి

నేతల బంధువులు, సన్నిహితులు అని వివరించారు. హరీశ్ రావుకు కానీ ఇంకా ఎవరికైనా కానీ అనుమానాలు ఉన్నట్లయితే తనను కోరినట్లయితే వివరించేవాడిని అని పేర్కొన్నారు. నైనీ బొగ్గు టెండర్ల విషయంలో తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వస్తున్న కథనాలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు. సింగరేణిలో టెండర్లు, వాటికి సంబంధించిన ఫైళ్లు తన వద్దకు, రాష్ట్ర ప్రభుత్వం వద్దకు రావని భట్టి స్పష్టం చేశారు. పారదర్శకంగా సేవలు అందించేందుకు సింగరేణి కాలరీస్ సంస్థకు ఒక బోర్డు ఉందని, అందులో సీనియర్ అధికారులు ఉంటారన్నారు. వారంతా ఒక స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకుంటారని చెప్పారు. అన్ని నిర్ణయాలు సంస్థలో అమలులో ఉన్న విధివిధానాలు, నిబంధనల ప్రకారమే స్వతంత్రంగా తీసుకుంటారన్నారు. ఇందులో రాజకీయ జోక్యానికి అవకాశమే లేదన్నారు. నైనీ బొగ్గు బ్లాకు కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్లు ముందుగా సైట్ విజిట్ చేయాలని, ఆ మేరకు గని అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందితేనే కాంట్రాక్టు లో బిడ్డింగ్ చేయడానికి అర్హత నిబంధన తాను పెట్టింది కాదన్నారు. సైట్ విజిట్ నిబంధనను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కోల్ ఇండియా 2018లోనే తన టెండర్ పత్రాల్లో పొందుపరిచిందన్నారు. 2021లో సెంట్రల్ మైనింగ్ కూడా సైట్ విజిట్ తప్పనిసరి అని పేర్కొన్నట్లు వివరించారు. ఆ సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేదన్న భట్టి... కేవలం సింగరేణిలోనే కాదు.. గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, రైల్వేస్‌కు చెందిన 'రైట్స్', హిందుస్థాన్ కాపర్స్ వంటి కేంద్ర సంస్థల టెండర్లలోనూ ఈ నిబంధన అమల్లో ఉందని వివరణ ఇచ్చారు.అలాగే సింగరేణిలో డీజిల్ సరఫరాను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణానికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను భట్టి ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదని, 2022లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధాన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కాంట్రాక్టుల్లోనూ ఈ పద్ధతే అమలులో ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు

# నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి



భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు ఎనిమిది ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించారు. భవనం ఇరుకైన సందులో ఉండటం , చుట్టూ సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. లోపలికి వెళ్లేందుకు రెస్క్యూ బృందాలు చాలా కష్టపడ్డారన్నారు. బిల్డింగ్ మొత్తం దట్టమైన పొగ అలుముకోవడంతో రెస్క్యూకు సమయం పట్టిందన్నారు. నివాస గృహాల మధ్య ఇలాంటి గోడౌన్లు, దుకాణాలు ఉండటంతో ప్రమాద తీవ్రత పెరుగుతోందని వెల్లడించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ తో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇటు హైదరాబాద్ కలెక్టకర్ హరిచందన సహాయక చర్యలను పర్యవేక్షించారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్ కష్టమవుతోందని చెప్పారు. ఈ ప్రాంతానికి ఎవరూ రావొద్దని.. వాహనదారులు కూడా ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని కోరారు. ప్రమాదంపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు. ఇప్పటతికే దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

### రంగంలోకి రోబో ఫైర్ మిషన్:

పోలీసులు, హైడ్రా, విపత్తు నిర్వహణ బృదాలు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయి. ఘటనా స్థలంలో జేసీబీ, భారీ క్రేన్లతో సహాయక చర్యలు చేపట్టినా అగ్నికీలలు, దట్టమైన పొగ, కారణంగా సిబ్బంది లోపలికి వెళ్లేందుకు వీలుకాలేదు. దీంతో రోబో అధికారులు ఫైర్ మిషన్‌ను రంగంలోకి దింపారు. విషయం తెలుసుకున్న నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ సహాయ చర్యలు పరిశీలించారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. సెల్లార్ నిండా ఫర్నీచర్ ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్ కష్టంగా ఉందన్నారు. అందుకు జేసీబీల సాయంతో ఫర్నీచర్ తొలగించినట్లు

### హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

ఇరుకైన స్థలంలో నిర్మించిన ఈ భవనంలో ఏర్పాటు చేసిన దుకాణాలను తక్షణమే తొలగించాలని హైకోర్టు గతంలోనే ఆదేశాలు సైతం చేసింది. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన అక్రమార్కులు అక్కడ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రమాదం జరిగిన భవన నిర్మాణం 1960లోనే జరిగింది. అచ్యుత్ రెడ్డి అనే వ్యక్తి ఈ ఖాళీ స్థలం ఇవ్వగా, పలువురు దాతల విరాళాలతో హిందీ ప్రచార సభ పేరుతో నిర్మించారు. కాగా కొన్నేళ్లుగా ఆ భవనం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లింది. దీంతో అందులో షాపులు వెలిశాయి. ఈ విషయాలను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ధృవీకరించారు.

### ఇన్ ఛార్జ్ మంత్రి ఆరా

నాంపల్లిలో అగ్ని ప్రమాదం పై హైదరాబాద్ ఇన్ ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ లతో ఫోన్ లో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. మంటలు విస్తరించకుండా పక్క భవనాలు ఖాళీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ ,ఫైర్ అధికారులు సమన్వయం చేసుకుంటూ మంటలు అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ ఇంజిన్స్ తో పాటు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

# ఫాంహౌస్ కు, ఏఐసిసి మధ్య ట్యాపింగ్ డీల్

**కేంద్రమంత్రి బండి సంజయ్**

**అది కుదిరే వరకు విచారణ జరుగుతుంది**

**కేటీఆర్ విచారణే దీనికి నిదర్శనం**

**ఫోన్ ట్యాపింగ్ విచారణతో రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలు**

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేసీఆర్ ఫాంహౌస్‌కు, ఏఐసీసీకి మధ్య డీల్ కుదిరే వరకు విచారణ పేరుతో డ్రామాలు కొనసాగిస్తుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో అందరి కొంపలు ముంచిన కేటీఆర్‌ను సాక్షిగా విచారణకు పిలిచిన సిట్ ఆయన నుంచి వాంగ్మూలం తీసుకోవడమే విడ్డూరంగా ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణను చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారన్న ఆయన విచారణ పేరుతో చేస్తున్న డ్రామాలతో రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతోందని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్ లోని హకీంపేటలో ఆయన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై మీడియాతో మాట్లాడారు. సమర్థవంతమైన, నిజాయితీవంతులైన అధికారులు సిట్‌లో ఉన్నారని చెప్పారు. వారిని స్వేచ్ఛగా పని చేయనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం అజమాయిషీ చేస్తుందని ఆరోపించారు. తాము చెప్పినట్లుగా విచారణ జరగాలని అధికారులపై బెదిరింపులకు పాల్పడుతోందని చెప్పారు. ఉద్యోగాలు భర్తీకి నోచుకోక నిరుద్యోగులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బండి సంజయ్ విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి, కేంద్రం నిర్వహిస్తున్న ఉద్యోగాల భర్తీకి ఉన్న తేడాను గమనించాలని కోరారు. టీజీపీఎస్సీ అంటేనే లీకేజీలు, పైరవీలు, కోర్టు కేసులన్నారు. ఆందోళనలు, ధర్నాలతో ఏళ్ల తరబడి పరీక్షలు, నియామకాలు సాగుతున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఒక్క పైరవీకి, అవినీతికి, లీకేజీలకు ఆస్కారం లేకుండా జాబ్ క్యాలెండర్ ఇచ్చి క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేసినా చేయకపోయినా నిరుద్యోగులెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని బండి సంజయ్ నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీంతో నిరుద్యోగులు తమ కాళ్లపై తాము నిలబడుతూ పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదుగుతున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.



# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి



ఏప్రిల్ 2న ముగుస్తాయి. తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకూ సాగుతాయి, రెండవ దశ మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. బడ్జెట్ సమావేశాల సందర్భంగా 30 సిట్టింగ్ లు ఉంటాయి, కేంద్ర బడ్జెట్ 2026-2027ను ఫిబ్రవరి 1న సభలో ప్రవేశపెట్టనున్నారు.

పార్లమెంటు ఇరు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే ఉపన్యాసంతో ప్రారంభమవుతుంది. బడ్జెట్ కు ముందు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇంతకు ముందే ప్రకటించిన కస్టమ్స్ డ్యూటీ రేట్లను వివరించనుంది. అంతర్జాతీయ ఎలక్ట్రానిక్ కేంద్రంగా భారత్ స్థానాన్ని బలోపేతం చేసేందుకు, దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ఇంతకు ముందు బడ్జెట్స మావేశాలలో కేంద్ర విత్త మంత్రి ఫ్లాట్ పానెల్ డిస్ప్లే పై బేసిక్క స్టమ్స్ డ్యూటీ (బిసిడి) 20శాతం పెంచారు. ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ (ఔట్‌పుట్లపై పన్ను కంటె ఇన్‌పుట్లపై పన్ను అధికంగా ఉండటం)ను సరిచేసేందుకు ఈ చర్య చేపట్టారు. మంత్రిత్వ శాఖ ఓపెన్ సెల్స్, కీ కాంపొనెంట్స్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బిసిడి)ని 5 శాతం తగ్గించారు. మేకిన్ ఇండియా విధానానికి అనుగుణంగా, డ్యూటీ నిర్మితిని సవరించేందుకు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్ డిస్ప్లే (ఐఎఫ్‌పిడి)పై పన్నును 10 శాతం నుంచి 20 శాతానికి పెంచుతున్నానని, ఓపెన్ సెల్స్, కీ కాంపొనెంట్లపై పన్నును 5శాతానికి తగ్గిస్తున్నానని ఆర్థిక మంత్రి ఎక్స్‌పై పోస్ట్ చేశారు. ఎల్‌సిడి, ఎల్ఇడి టీవీలకు ఓపెన్ సెల్స్ స్థానికంగా ఉత్పత్తి చేయడాన్ని ప్రోత్సహించేందుకు, ఓపెన్ సెల్స్ భాగాలను పూర్తిగా పన్ను మినహాయించారు. సమావేశాలు సజావుగా సాగేందుకు సర్వసభ్య సమావేశం అజెండాను కూడా సమీక్షించనుంది. గత రెండు సెషన్లు - వర్షాకాల, శీతాకాల సెషన్లలో ప్రతిపక్ష పార్టీలు దేశంలో కొనసాగుతున్న వోటర్ల జాబితాకు సంబంధించిన స్పెషల్‌ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై చర్చను కోరాయి. గత సెషన్‌లో, పలువురు నాయకులు ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుళ్లు, వాయు కాలుష్యం, తదితర తక్షణ సమస్యలపై చర్చను కోరాయి. అంతిమంగా, ప్రభుత్వం ఈ ప్రత్యేక చర్చలను వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం రోజున నిర్వహించాలని నిర్ణయించింది.

## వికసిత్ భారత్ లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలి

**18వ విడత ఉద్యోగ మేళాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**213 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేత**

**నిర్దిష్ట కాలపరిమితితో ఉద్యోగ నియామకాలు**



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** అన్ని మంత్రిత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నిర్దిష్ట కాలపరిమితితో నియామక ప్రక్రియలను చేపడుతోందని కేంద్రబొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాల్లో నియామక ప్రక్రియ క్రమబద్ధీకరణ, వేగవంతం కోసం 2022 నుంచి రోజ్‌గార్ మేళాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన యువత... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగంలో ఖాళీలను భర్తీతో పాటు అంకుర సంస్థల ప్రోత్సాహం, కొత్త పెట్టుబడుల ఆకర్షణ ద్వారా ప్రైవేటు రంగంలోనూ ఉపాధి కల్పనపై కేంద్రం దృష్టి సారించిందన్నారు. శనివారం చాంద్రాయణగుట్టలోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో నిర్వహించిన 18వ విడత ఉద్యోగ మేళాలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం అనిశ్చితుల మధ్య ప్రపంచ దేశాలకు భారత్ నమ్మకమైన గమ్యస్థానంగా ఉందన్నారు.. ఆయా దేశాల నుంచి వచ్చే కొత్త పెట్టుబడులు మన దేశంలో ఉద్యోగాలను సృష్టించడంలో సహాయపడతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 213 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. వీరిలో సీఆర్‌పీఎఫ్‌లో 179, ఎస్ఎస్‌బీలో 5, ఐటీబీపీలో 16, బీఎస్ఎఫ్‌లో 5, ఐఎఫ్ఎల్‌యూలో 1, ఐఐటీ-హైదరాబాద్‌లో 3, బ్యాంక్ ఆఫ్ బరోడాలో 1, విద్యా మంత్రిత్వ శాఖలో 3 ప్రొఫెసర్లు ఉన్నారు. ఉద్యోగం పొందిన వారిలో 15 మంది మహిళలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ మెడికల్ ఐజీ గణేష్ చంద్ర పాడి, హైదరాబాద్ సెంటర్ డీఐజీ ఉదయ భాస్కర్ బిల్లా, కమాండెంట్ మోహన్ దాస్ కోబ్రుగాడే తదితరులు పాల్గొన్నారు.

# సిట్.. రూట్ ఛేంజ్

**ఇక వాట్సాప్ కాల్స్ డేటాపై సిట్ ఫోకస్**

**ప్రభాకర్ రావుకు వచ్చిన ఫోన్ కాల్స్ పై విచారణ**

**ఇంటర్నెట్ ప్రోటోకాల్ డివైజ్ రికార్డ్స్ కోసం**

**ఇంటర్నెట్ ప్రొవైడర్లతో సంప్రదింపులు**

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ అధికారుల దర్యాప్తు కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఇప్పటి వరకు అధికారులు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌ను విచారించిన సిట్ అధికారులు.. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించారు. ఇప్పటి వరకు జరిగిన విచారణలో అధికారులు, రాజకీయ నాయకులు ఇచ్చిన సమాచారం... వెలుగుచూసిన అంశాలపై విచారణ ముమ్మరం చేయాలని సిట్ భావిస్తున్నది. ఈ క్రమంలో తాజాగా వాట్సాప్ కాల్స్ డేటాపై సిట్బృం దం ఫోకస్ పెట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో వాట్సాప్ ద్వారా ఎవరెవరు ఎవరిని సంప్రదించారనే విషయంలో నిఘా పెట్టారనే కోణంలోనూ సిట్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు సిట్ అధికారులు ఇంటర్నెట్ ప్రోటోకాల్ డివైజ్ రికార్డ్స్ కోసం ఇంటర్నెట్ ప్రొవైడర్లను సంప్రదిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందులో భాగంగా ఆరొందల ఫోన్ నంబర్లకు సంబంధించిన వాట్సాప్ కాల్స్‌పై సిట్ నిఘా ఉంచినట్లు సమాచారం. ఇదంతా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే జరిగిందని సిట్ భావిస్తున్నది. దీంతో ప్రభాకర్‌రావు ఎంత మందితో మాట్లాడారు..? వారిలో రాజకీయ నేతలు ఎవరున్నారు..? అనే దానిపై సిట్ ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఇదీలావుంటే గత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ తో చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో పాటు పలువురు ఉన్నతాధికారులు సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు సంకోచించారు. తమ ఫోన్లపై నిఘా ఉంచారనే కారణంతో తాము వాట్సాప్, ఫేస్ కాల్, సిగ్నల్ యాప్‌లలో సంభాషించుకోవాల్సి వస్తోందని పలువురు నేతలు బహిరంగంగానే ఆరోపణలు చేశారు. చాలా మంది సాధారణ ఫోన్ కాల్స్‌కు బదులు వాట్సాప్ వంటి యాప్స్ ద్వారా సమాచార మార్పిడి చేసుకుంటున్నారని గుర్తించి.. ఆ దిశగా కూడా గత ప్రభుత్వంలోని పాలకులు, అధికారులు నిఘా పెట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిట్ ఇవ్వనున్న ఈ ట్విస్ట్ తో గులాబీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే హరీశ్‌రావు, కేటీఆర్‌ను విచారించిన సిట్ బృందం అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పి పంపించేశారు. అయితే ఇంతకాలం అధికారులు, చోటా లీడర్ల వరకు పరిమితమైన సిట్ ఇప్పుడు ఏకంగా అగ్రనేతల జోలికి రావడంతో సిట్ కు.. తర్వాత టార్గెట్ ఎవరు అనేది బీఆర్ఎస్‌లో టెన్షన్‌గా మారింది. ఒకరి తర్వాత ఒకరిని పిలవడం వారిచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా దర్యాప్తును మరింత స్పీడ్‌తో ముందుకు తీసుకువెళ్తుండడం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది. తాము ఎలాంటి తప్పు చేయకున్నా రాజకీయ కక్షసాధింపులో భాగంగానే తమను టార్గెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే తప్పు చేయకుంటే భయమెందుకని అధికార కాంగ్రెస్ ప్రశ్నిస్తున్నది.

# రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలి

**హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన**

**ఉత్తమ డ్రైవర్లకు అవార్డులు అందజేత**

**వుదయం, హైదరాబాద్ :** రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడు భాగస్వాముడు కావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పిలుపునిచ్చారు. అందుకోసం ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. అతివేగాన్ని నివారించడం, ట్రాఫిక్ సిగ్నల్ను గౌరవించడం వంటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శనివరాం ముషీరాబాద్ డిపో లో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రీజియన్ లో ప్రమాద రహిత, అత్యధిక సర్వీస్ ఇచ్చిన ముగ్గురు డ్రైవర్లకు ప్రశంసాపత్రం, నగదు బహుమతితో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వం రవాణా శాఖలో ఎన్నో మార్పులు తెచ్చిందని ఆమె వివరించారు. రోడ్డు భద్రతపై ఆర్టీసీ డ్రైవర్లు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు.

# తప్పు చేయకపోతే భయమెందుకూ..?

**కేటీఆర్, హరీశ్ రావుకు మంత్రి జూపల్లి సూచన**

**మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు**



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ఏ తప్పు చేయకపోతే ఫోన్ ట్యాపింగ్ పై సిట్ చేపడుతోన్న విచారణకు ఎందుకు భయపడుతున్నరని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కేటీఆర్, హరీశ్ రావును ప్రశ్నించారు. అధికారంలో ఉండగా చేయాల్సిందంతా చేసి ఇప్పుడు దిగజారి మాట్లాడితే చెల్లుబాటు కాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అంతా చట్టప్రకారం జరుగుతోందన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందనీ దానికి ఎవరూ అతీతులు కాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరు పాత్రధారులు? ఎవరు సూత్రధారులు అన్నది తెలుసుకోవడం కోసమే విచారణ జరుగుతోందన్నారు.. శనివారం ప్రజాభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉండగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కేటీఆర్, హరీశ్ రావు ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తమను రాజకీయ కక్షతో వేధిస్తున్నదని కేటీఆర్, హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. మీపై నిజంగానే కక్ష సాధింపే చేయాల్సి వస్తే మరో సెక్షన్ కింద నోటీసులు ఇచ్చి అరెస్టు చేసేవారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మిమ్మల్ని కేవలం సీఆర్ పీసీ 160 కింద సాక్షులుగా మాత్రమే నోటీసులు ఇచ్చిన విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఇంత వరకు వినబడని ఫోన్ ట్యాపింగ్ అంశం బీఆర్ఎస్ హయాంలోనే ఎందుకు తెరపైకి వచ్చిందని మంత్రి ప్రశ్నించారు. గతంలో తమ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి, బూరనర్సయ్య గౌడ్ మాట్లాడారని చివరకు మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సైతం తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించించారన్నరు. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ జరగకపోతే ప్రభాకర్ రావు అందుబాటులో లేకుండా విదేశాల్లో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. మీరు ఎన్ని అవినీతి, అప్రజాస్వామిక చర్యలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుగా ఉండాలా? ప్రభుత్వం విచారణ జరిపించవద్దా అని నిలదీశారు.

# సీఎం కనుసన్నల్లోనే బొగ్గు స్కాం

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్**

**టెండర్ల రద్దుకు కారణాలు బయటపెట్టండి**

**డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్సీ దాసోజు డిమాండ్**

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే సింగరేణి టెండర్ల స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లు ఏ కారణంతో రద్దు చేశారో చెప్పాలని .. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన బామ్మర్ది కళ్లలో సంతోషం చూసేందుకు బొగ్గు గనులు కట్టబెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ విషయంలో భట్టి విక్రమార్క మాటలతో నిరూపితం అయిందన్నారు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కోసం స్కామ్ జరిగిందని భట్టి ఎందుకు చెప్పలేకపోయారని దాసోజు ప్రశ్నించారు. సోలార్ స్కామ్‌పైనా భట్టి స్పష్టత ఇవ్వలేదన్న ఆయన దోపిడీ కోసమే గద్దెనెక్కారా? అని నిలదీశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాభవన్ లో మీడియాతో మాట్లాడిన భట్టి... బీఆర్ఎస్ పార్టీపై ఎదురుదాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి తప్పుడు పద్ధతిలో టెండర్ ఇచ్చారా.. లేదా? సమాదానం చెప్పాలన్నారు. విచారణకు మీనమేషాలు ఎందుకని ప్రశ్నించారు. లాల్ బహదూర్ శాస్త్రి లాగా టెండర్లు రద్దు చేశామని భట్టి తాను నిజాయితీపరుడని చెప్పుకొనే ప్రయత్నం చేశారన్నారు. భట్టిపై ప్రచారం వెనక కథ, స్క్రీన్‌ప్లే మొత్తం రేవంత్ రెడ్డే అని దాసోజు ఆరోపించారు. బొగ్గు కుంభకోణంపై హరీశ్‌రావు ఆధారాలతో బయటపెట్టారని చెప్పారు. హరీశ్‌రావు మాట్లాడగానే సిట్ నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ప్రత్యర్థులను తిట్టవద్దని రేవంత్ రెడ్డికి ఎందుకు చెప్పరని భట్టిని ప్రశ్నించారు.



# గ్రేటర్ హైదరాబాద్



## బాల్యవివాహాలు అరికట్టాలి



**అందోల్ జనవరి 24 (వుదయం) :** బాల్యవిహహాలను అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒకరిపై ఉందని సర్పంచ్ కవిత, అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి లు అన్నారు శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల పరిధిలోని ముప్పారం గ్రామంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో గ్రామ పిల్లల సంరక్షణ కమిటీని సర్పంచ్ కవిత ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల శ్రేయస్సుకు గ్రామస్థులు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. పిల్లల భవిష్యత్తు భద్రత ఉండేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. గ్రామ సర్పంచ్ కవిత అంగన్వాడి టీచర్లు, వి సి పి సి కమిటీ సభ్యులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వార్డ్ మెంబర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాగలక్ష్మి పంచాయతీ సెక్రెటరీ గణేష్, ఐకెపి మల్లప్ప , వైద్య సిబ్బంది నిర్మల ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు







## కోడ్ కూయకముందే ప్రచారాలు

**గద్వాల, జనవరి 24 (వుదయం) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికలకు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకముందే గద్వాల మున్సిపల్ ఎన్నికలలో బరిలో దిగే నాయకులు ఆత్రుతతో ఎన్నికల కోడ్ (అధికారిక ప్రకటన) రాకముందే ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేపడుతున్నారు. మాజీ కౌన్సిలర్లతో పాటు నూతన ఆశవాహులు సైతం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ముందస్తు కొందరు లీడర్లు ప్రతి గడపగడపకు తిరుగుతూ క్యాలెండర్లు లడ్డూలు పంచుతూ తమ వార్డు ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ముసలి, ముతక, చిన్నారులను సైతం పలకరించుకుంటూ ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. చరవాణిలో ప్రతిరోజు స్టేటస్లలో ప్రచారాలు జోరుగా సాగిస్తున్నారు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకే కాకుండా ప్రతి ఒక్కరికి బహుమతులు పంచడం వెనుక ఎన్నికల పరమార్ధం ఉందని కొందరు అనుకుంటున్నారు. క్రికెట్ పోటీలు, ఆటల పోటీలను కూడా నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా మంచినీటి సరఫరా ఉండాలని బోర్లను సైతం మరమత్తులు చేయించారు. ఎన్నికలు రాకముందే ఇలా చేస్తే ఎన్నికల సమయంలో ఇంకెంత జోరుగా ప్రచారాలు విందులు, వినోదాలు పంచుతారో ఎవరెవరికి ఎంత లబ్ధి చేకూరుతుందోనని వార్డు ప్రజలు ఆశతో ఎదురు చూడటం వారికి అలవాటుగా మారింది. ఏదేమైనా గెలిచిన అభ్యర్థులు తాము ఖర్చు పెట్టింది వడ్డీతో సహా రాబట్టుకోకుండా వార్డును అభివృద్ధి చేస్తే చాలని రాజకీయ విశ్లేషకులు ఆశిస్తున్నారు

## 'భగీరథ' అధికారులపై ఆగ్రహం



**ఊర్కొండ , జనవరి 24 (వుదయం)** మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం గ్రామంలో పెద్ద గుంతలు ఏర్పడి అందులో నీళ్లు లీకేజీ అవుతుందని అధికారులు ఇప్పుడైనా స్పందించి పూర్తి లీకేజీలను బాగు చేయాలని గ్రామ సర్పంచ్ రషీద్ తెలిపారు , ప్రజల నీటి కష్టాలకు సంబంధిత అధికారులైన ఏఈ మరియు డిఈఈలే పూర్తి బాధ్యులని గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ మండిపడ్డారు.శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఊర్కొండపేటలోని కొన్ని వార్డు లో మిషన్ భగీరథ వాటర్ పూర్తిగా రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం ఇంటింటికీ నీరు అందించడమే. కొన్ని వార్డు లో చుక్క నీరు కూడా రావడం లేదని మిషన్ భగీరథ నీళ్లు రాని వాడల్లో మిషన్ భగీరథ నీళ్ళు అందించాలని ఆయన తెలిపారు .శుక్రవారం డిఈఈ గ్రామానికి వచ్చి ఒక వార్డు సమస్య కాదని,ఊర్కొండపేట గ్రామం మొత్తం నీటి సమస్య ఉందని అన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.గ్రామ సర్పంచ్గా సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు మొండిగా వ్యవహరిస్తున్నారు.ప్రజల ప్రాథమిక అవసరమైన నీటి విషయంలో ఏఈ, డిఈఈలు నిర్లక్ష్యం వహించరాదని. వెంటనే ,గ్రామమంటా నీటి సరఫరాను అందించాలని.జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు,పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని అబ్దుల్ రషీద్ హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

- కలెక్టర్ సంతోష్ బాదావత్ సంతోష్
- ఆయుష్మాన్ భారత్ సేవల అమలుపై కలెక్టర్ ఆరా



**వెల్దండ జనవరి 24 (వుదయం):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్‌పేషెంట్ వార్డు సహా ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందిస్తున్న వైద్య సేవల అమలు తీరుపై ఆరా తీశారు. రోగులకు వైద్యం సక్రమంగా అందుతున్నదీ, అవసరమైన సదుపాయాలు ఉన్నాయా అనే విషయాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన నూతనంగా నిర్మిస్తున్న భవనాలను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించి వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ డీఎంహెచ్వోను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాడని ప్రభుత్వాసుపత్రి వైద్యుల ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఇతర వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజీనామా



**అలంపూర్, జనవరి 24 (వుదయం):** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కుమార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వంకు, పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా నన్ను నమ్మి నాకు అయిజ పట్టణ అధ్యక్ష పదవి ఇచ్చిన ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కి, నా అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు నన్ను నమ్మి నా వెంట ఉండినవారికి దన్యవాదాలు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కమార్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా క్రింద ఉన్నాము. అప్పటి టి అర్ ఎస్ ప్రభుత్వం పై ప్రజల తరుపున పోరాటాలు చేశాము. ఈ రోజు ఆ భగవంతుని దయ వలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కాని నాకు పార్టీలో గుర్తింపు తగ్గింది. కావున నాకు గుర్తింపు లేని చోట నేను పార్టీకి సేవా చేయలేను అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వంకు రాజినామా చేశానని తెలిపారు. నా రాజీనామా పత్రాన్ని ఎఐసిసి కార్యదర్శికి వాట్సప్ ద్వార పంపాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మదుకుమార్ మిత్ర బృందం, కాలని వాసులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.




## పరిశుభ్రత పై అవగాహన

**అలంపూర్, జనవరి 24 (వుదయం) :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి ఆరిఫుద్దీన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై, ఓటు అవగాహన కార్యక్రమం పై తెలంగాణ సాంస్కృతి సారధి ప్రభుత్వ కళాకారుల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రాహుల్, కేశవులు, హజరత్ స్వామి తమ ఆట పాట మాటలతో ప్రజలకు ఓటు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాట్ ఓనర్స్‌కు న్యాయం చేయాలి



**మేడిపల్లి/ నారపల్లి/ ఘట్ కేసర్, జనవరి24 (వుదయం):** దివ్య నగర్ ఫేస్ 1 ప్లాట్ ఓనర్స్ కు న్యాయం చేయాలని దివ్య నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజారెడ్డి డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోచారం సర్కిల్ ఉప్పల్ డివిజన్ ఘట్కేసర్ మండలం మల్కాజ్గిరి జిల్లా కాచివాని సింగారం గ్రామంలోని దివ్య నగర్ లేఅవుట్ ఫేస్ వన్ సర్వేనెంబర్ 62 లోని సుమారు 50 ప్లాట్ ను ప్రభుత్వం భూమి అనే నెపంతో హైడ్రా అధికారులు దీర్ఘాస్టర్ మేనేజ్మెంట్ టీం తో వచ్చి సుమారు 50 ప్లాట్ల చుట్టు కంచె వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. సింగరేణి పోస్ట్ ఆఫీస్ రైల్వే డిపార్ట్మెంట్లో పనిచేసే నెలసరి వాయిదా ప్రకారం 1988 నుండి 2003 వరకు అది స్వల్ప ఆదాయం కలిగి నెలసరి వేతనంతో ఆదా చేసిన డబ్బులతో కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు దివ్య నగర్ ఫేస్ 1 2 3 4 5 లలో సుమారు 21 50 ప్లాట్ల కొనుగోలు కొనుక్కోవడం జరిగిందని ఫేస్ వన్ లో సుమారు 400 కలిగి ఉన్నాయని మల్లి పెద్దిరెడ్డి వేణుధర్ రెడ్డి రామ్ రెడ్డి యాదగిరి రెడ్డి మలి పెద్దిరెడ్డి హనుమంత రెడ్డి జి పి ఏ రాబిరెడ్డి నుండి కొనుక్కోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రైవేట్ వ్యక్తుల భూములను ప్రభుత్వం చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. దివ్య నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రిజిస్ట్రేషన్ ఫీజు ఎల్ఆర్ఎస్ తదితర ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న మా ప్లాట్ లో ఉండే విధంగా ప్రభుత్వ చర్య తీసుకోవాలని ప్లాట్ ఓనర్స్ కు న్యాయం చేయాలని ఆయన కోరారు. డాక్టర్ దివ్య నల్ల మాట్లాడుతూ సర్వే నెంబరు 62 సుమారు 50 ప్లాట్లను ప్రభుత్వ భూమి అనే నెపంతో ప్లాట్ల చుట్టు కంచె వేయడం జరిగిందని ఇది న్యాయం కాదని తెలిపారు. సర్వే నెంబరు 62 63 64 నెలలో ఉన్నదని నిర్ధారించడం జరిగిందని హైడ్రాధికారులు కంచె వేయడం ఎలా వేస్తారని ఆమె ప్రశ్నించారు తన మూడు ఎకరాలు భూమిని ప్రభుత్వ భూమిగా కంచి వేయడం సరికాదని ఆమె ప్రశ్నించారు. హైడ్రాధికారి కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడితో సర్వే నెంబర్లు మార్చి ప్లాట్ ఓనర్ గా న్యాయం చేయవద్దని ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు. నల్ల మల్లారెడ్డి మాట్లాడుతూ హైడ్రాధికారులు టీమ్గా వచ్చి ఈ 50 ప్లాట్ ను చుట్టు కంచ వేయడం న్యాయం కాదని ఆయన చెప్పారు. పేదల భూములను ప్రభుత్వ భూములుగా చెప్పుకోవడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. హైడ్రా అధికారులు కొంతమంది రాజకీయ నాయకులు ఒత్తిడితో సర్వే నెంబర్లు మార్చి ప్లాట్ ఓనర్లకు అన్యాయం చేయవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## భజన బృందాలకు ఆహ్వానం

**అలంపూర్, జనవరి 24 (వుదయం) :** మహాశివరాత్రి సందర్భమును పురస్కరించుకొని శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం వారి ప్రాతినిధ్యంతో వివిధ భజన మండలి వారిచే ఓం నమః శివాయ పంచాక్షరి మహా యంత్రము అఖండ నామావళి సప్తహ కార్యక్రమం నిర్వహించబడును. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ని, ఎమ్మెల్యే విజయుడుని ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమం లో భక్త మహాశయులు, వివిధ భజన బృందంవారు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ జోగుళాంబ సమేత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి అనుగ్రహం పొంది తరించగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి భజన మండలి, ప్రజలు పాల్గొన్నారు.

## నోటీసు రాజకీయ కుట్రాలలో భాగమే



**అందోల్, జనవరి 24 (వుదయం) :** కేటీఆర్ కు నిబంధన కూడిన నోటీసులు కేవలం రాజకీయ కుట్ర, డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని, హరీష్ రావు నోటీసులు నేడు కేటీఆర్ నోటీసులని రోజుకో కొత్త డ్రామాకు తెరలేపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వమనీ, ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికొదిలేసి తమ అక్రమాలను కుంభకోణాలను బయటపెడుతున్న ప్రతిపక్ష నాయకులపై నేడు అక్రమ కేసులు పెడుతున్నారు. ఇలాంటి ఎన్ని కేసులు ఎన్ని నోటీసులు జారీ చేస్తారని కెసిఆర్ సైనికుల ఆత్మధార్యానికి దెబ్బ తీయలేవని మరింతగా రెట్టింపు ఉత్సవాన్ని కలిగిస్తాయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాజీంహుస్సేన్ తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



**ఊర్కొండ, జనవరి 24 (వుదయం):** మండల పరిధిలోని పలు గ్రామాల సమస్యలపై జనహృదయనేత అభివృద్ధి ప్రదాత జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ని కలిసి గ్రామంలో ఉన్న సమస్యలపై మాట్లాడడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరిగింది.కార్యక్రమంలో గునగుంటపల్లి సర్పంచ్ రమేష్ నాయక్ గారు , నాయకులు మనోహర్ రెడ్డి, వహిదోద్దీన్, శ్రీనివాసులు, మధురెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన




**అలంపూర్, జనవరి 24 (వుదయం) :** అయిజ మండల కేంద్రంలోని ఎంపీడీఓ మీటింగ్ హాల్ నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల ప్రోగ్రామ్ లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలపైన సర్వీస్ ప్రొవైడర్స్ (పురోహితులు, ఖాజీలు పాస్టర్స్, ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, టెంట్హౌస్, ప్రింటింగ్ ప్రెస్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ జ్యోతి, జిల్లా బాలల సంరక్షణ అదికారీ నరసింహ హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్ కు అడ్డంకులు అని తెలిపారు. కావున బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించవద్దని అన్నారు. ముఖ్యంగా పెళ్ళిల ఏర్పాటులో ముందుగా తెలిసేదే మీకు అని, మీరు పెళ్లి ఏర్పాట్లు చేసేముందు పిల్లల వయస్సు ముందే దృవీకరించుకోవాలని సూచించారు. లేని పక్షంలో అట్టి బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిగా శిక్షార్హులు అవ్వతారని హెచ్చరించారు. చైల్డ్ మ్యారేజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు మనమే కాలరాసినట్టు అవుతుందని తెలిపారు. పిల్లలందరూ కూడా బడిలో ఉండాలని పెద్దలందరికీ కూడా పనిలో ఉండాలని తెలియజేయడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని అందరూ కూడా అమలు చేయాలని, పిల్లలందరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒక లక్ష రూపాయలు జరిమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటాయని తెలిపారు. బాల్య వివాహానికి సహకరించిన వారి పైన కూడా ఎఫ్ ఐ ఆర్ అవుతుందని తెలిపారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న 100,1098 కు కాల్ చేయమని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా బాలల సంరక్షణ అదికారి నరసింహ, బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఎంఈఓ రాముడు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శివలీల, చైల్డ్ లైన్ సూపర్వైజర్ దస్తగిరి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్**



**వెల్దండ, జనవరి 24 (వుదయం) :** ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పోతే పెల్లి సర్పంచ్ కొండల్ యాదవ్ సూచించారు శుక్రవారం ఉచిత పాడి పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స జిల్లా పశుసంవర్ధక శాఖ మరియు డిఎల్ డిఎ మహబూబ్ నగర్ సంయుక్తంగా నిర్వహించిన శిబిరాన్ని సర్పంచ్ కొండల్ యాదవ్ ప్రారంభించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల శారద ఈ పశు వైద్య శిబిరంలో డా శ్యాంసుందర్ డా. సంతోష్ కుమార్ పశువైద్యాధికారులు మరియు పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి జె విఓ గోపాలమిత్రులు డి సాయిబాబు మొగులయ్య బాలయ్య మరియు గ్రామ విజయ డైరీ సభ్యులు గోపాలమిత్ర సూపర్వైజర్ గట్టు మురళీధర్ రెడ్డి పాడి రైతులు తదితరులు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డా. శ్యాంసుందర్ మాట్లాడుతూ సకాలంలో ఎద లక్షణాలను గుర్తించి కృత్రిమ గర్భాధారణ చేయించాలని కృత్రిమ గర్భాదారణ వలనఅనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు పాడి పశువులకు సకాలంలో గర్భకోశ వ్యాధి పరీక్షలు చేయించి వాటికి తగిన చికిత్స చేయించి సరైన పోషణ ఉంటేసకాలంలో ఎదకు వచ్చి చూలు కట్టే అవకాశం ఉంది అని రైతులకు సూచించారు సకాలంలో దూడలకు నట్టల మందులు త్రాగించవలె నని పాడి రైతులు విధిగా పచ్చిమేతను వేసుకోవాలని సూచించారు.



"ఇండియా మీద అమెరికా అదనంగా విధించిన 25 శాతం సుంకాలు ఫలితాలను ఇస్తున్నాయి. రష్యానుంచి ఇండియా ఆయిల్ దిగుమతులు భాగా తగ్గాయి. అది మా విజయం. అయితే మేము విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌లు ఇంకా కొనసాగుతున్నాయి. వాటిని తొలగించడం ఎలాగో నాకు తెలుసు. వాస్తవానికి ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగిస్తున్న రష్యాకు అందులో యూరపు దేశాలే పరోక్షంగా తోడ్పడుతున్నాయి. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి ముందు భారత ఆయిల్ లో రెండు లేదా మూడు శాతం యూరపు దేశాల రిఫైనరీలలోకే వెళ్లింది. రష్యానుంచి భారత్ కొనుగోలు చేసిన ఆ చమురు మీద అమెరికా ఆంక్షలు ఉన్నాయి. ఇండియా నుంచి శుద్ధిచేసిన ఆయిల్ ఉత్పత్తులను యూరపు దేశాలే కొనుగోలు చేశాయి అంటే తమ మీద రష్యా చేసిన యుద్ధానికి తామే నిధులు సమకూర్చాయి."

అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్

## వే'మన'పద్యం

చంపతగినయెట్టి శత్రువు తనచేత
చిక్కనేని కీడు చేయరాదు
పొసగమేలుజేసి పొమ్మనుటయె మేలు
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# ఉక్రెయిన్ శాంతి చర్చలు

2022 ఫిబ్రవరిలో మొదలైన ఉక్రెయిన్ యుద్దానికి నాలుగేళ్ళయింది. ఉక్రెయిన్ నాటో సైనిక కూటమిలో చేరే సూచనలున్నట్టు తెలియడం తో అది తనకు ప్రమాదకారి కాగలదని భావించి రష్యా దానిపై దాడికి సమకట్టింది. ఉక్రెయిన్ కి దండిగా ఆయుధాలు తదితర సహాయాన్ని అందిస్తూ అమెరికా, యూరపులు పరోక్షంగా ఈ యుద్ధం లో పాల్గొన్నాయి. ఇన్ని దేశాలు కలిసి తనతో తలపడినా యుద్ధ రంగం నుంచి రష్యా తప్పుకోలేదు. నాలుగేళ్ళ తర్వాత కూడా పరిస్థితిలో మార్పు లేదు. ఈ నేపథ్యంలో గత ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడుగా అధికారాన్ని చేపట్టిన డోనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధానికి తెర దింపడమే తన తక్షణ కర్తవ్యమని ప్రకటించారు. అయితే తాను ఆక్రమించుకొన్న ఉక్రెయిన్ భూభాగాలను వదిలిపెట్టబోనని రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి అందుకు నిరాకరించారు. ఆయనను వైట్‌హౌస్‌కి పిలిచి ట్రంప్ చీవాట్లు పెట్టాడు. యూరపు అందుకు నొచ్చుకొని జెలెన్స్కి కి మద్దతు పెంచింది. ఉక్రెయిన్ లోని అపురూప ఖనిజాల మీద దృష్టితో ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడిని దువ్వి దారిలోకి తెచ్చుకొన్నాడు. ఫలితంగా చర్చలు శ్రీకారం చుట్టుకొన్నాయి. ట్రంప్ నిర్దేశించిన శాంతి పథకం మేరకు ఈ చర్చలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అబుదాభి లో జరుగుతున్నాయి. అమెరికా, రష్యా, ఉక్రెయిన్‌లు ఇందులో పాల్గొంటున్నాయి. చర్చలకు వెళుతూ రష్యా ఉక్రెయిన్ లు తమ ప్రకటిత విధానాలనే తిరిగి ప్రకటించాయి. ఉక్రైన్ పై ఏకపక్షంగా దాడికి వెనుక రష్యా కారణాలు ఏమైనప్పటికీ అమెరికా, యూరపు దేశాలు, అధిక శాతం ప్రపంచ ప్రజలు, ఐక్యరాజ్య సమితి అందరూ ఉక్రెయిన్‌నే సమర్థించాయి. రష్యాను ఒక్క కంఠంతో ఖండించాయి. ఇంత సుదీర్ఘకాలం యుద్ధం తర్వాత క్రిమియా, లుహన్స్కి, డోనెట్స్‌కి తోబాటు ఖేర్సన్, జాపోరిజ్జియాల్లో భాగాలు రష్యా ఆధీనంలో ఉన్నాయి.ఏ రకంగా చూసినా ఉక్రెయిన్ కంటే రష్యా సైనికంగా అమిత బలవంతమైనది.రష్యా వద్ద 4300 యుద్ధ విమానాలుండగా, ఉక్రెయిన్ వద్ద 4300 మాత్రమే ఉన్నాయని సమాచారం. మాజీ సోవియట్ అయిన ఉక్రెయిన్ లో రష్యన్ భాష మాట్లాడేవారు సహజంగానే అధికంగా ఉన్నారు. రష్యా ను లక్ష్యంగా చేసుకొని అమెరికా, యూరపులు ఉక్రెయిన్ లో తమ ఏజెంటుగా గెలెన్స్కీ ని వాడుకోవడం కూడా ఈ యుదానికి దారి తీసింది. అన్ని కోణాలనుంచి ఆలోచించి పెద్దరికాన్ని ప్రదర్శించినప్పుడే ఫలితం సాధించగలుగుతారు. బల్ల మీద తుపాకీ ఉంచి భయపెట్టి సాధించుకొనే అమెరికా విధానం బెడిసి కొడుతుంది. అయితే రష్యా మెడలు వొంచడం సులభ సాధ్యం కాదనే వాస్తవం నేపథ్యంలో చర్చలు ఆచరణాత్మకంగా ఆశావహకంగా జరిగే అవకాశాలు లేకపోలేదు.



## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# నీటి వేటలో పల్లె బాటలు

ఒక్క గంట నీళ్లు లేకపోతే తల్లడిల్లే మనం, ఒక్క బొట్టు నీటిని ఎప్పుడైనా కాపాడే పయత్నం చేశామా? వాన చినుకులకు తగిన గౌరవం ఇస్తున్నామా? ప్రాణాధారమైన నీటిని ప్రాణప్రదంగా చూసుకుంటున్నామా? ఇవన్నీ ఇపుడు ఆలోచించక పోతే భవిష్యత్‌లో చింతించాల్సిన అవసరం రావచ్చు. వర్తమానంలో కొన్ని చోట్ల అలాంటి పరిస్థితులు వచ్చేశాయి కూడా! మన అద ష్టం కొద్దీ, మనకు నదులు, అడవులూ ఉన్నాయి కానీ, అన్నిరుతువులు కలకాలం ఒకేలా ఉండవు. మన నీటి అవసరాలు మాత్రం అలాగే ఉంటాయి. మరి వాటిని తీర్చుకోవాలంటే పతీ బొట్టూ ఒడిసిపట్టాల్సిందే. నీరు ఉంటేనే శాంతి, లేకపోతే యుద్ధం. నీటి కష్టాలను ముందే ఊహించి నీటి కొరతను ఎదుర్కోవడానికి , కొందరు మారుమూల గామాల పజలు స్థానిక వనరులతో విభిన్నమైన పనులు చేసి, సుజల సాధనను సఫలం చేసిన జల పాఠాలు.

### నీళ్లులేని ఊరు, నేర్పింది పాఠం!

అన్ని మారుమూల గిరిజన తండాల్లాగే అల్లూరి సీతారామరాజు జిల్లా , దుం బిగూడ మండలంలోని పనసపుట్టు గామంలో సాగుబడి అంతా వర్షాధారమే. అక్కడ వందకు పైగా కుటుంబాలున్నాయి. వారికి వర్షాధార పంటలే ఆధారం. అవి ఏ మూలకూ సరిపోక యువకులు ఉపాధి కోసం వేసవిలో వలస పోయి వర్షాకాలంలో తిరిగి వచ్చి పొలం పనులు చేసుకుంటారు. ఈ గామాన్ని ఆనుకొని కొండల మీది ఊటనీరు గు రంగెడ్డ వాగు ద్వారా పవహిస్తున్నప్పటికీ ఊరి పజలకు ఉపయోగం లేకుండా పోయింది. వాగు కంటే పొలాలు ఎత్తులో ఉండటం వల్ల ఆ నీరు వీరికి అందదు. ఈ సాగునీటి సమస్యలను గుర్తించింది 'వికాస' స్వచ్ఛంధ సంస్థ. తమ టెక్నికల్ బ దంతో చర్చించి, భూమ్యాకర్షణ నీటిపారుదల పాజెక్ట్ ద్వారా పంటలకు నీటిసరఫరా చేయాలని నిర్ణయించారు. గు రం గెడ్డను ఆయకట్టును పరిశీలించి వాగుకు అడ్డంగా చెక్ డ్యామ్‌ని కట్టారు. అక్కడి నుండి దాదాపు 60 ఎకరాలు నీరు అందించ వచ్చని అంచనా వేశారు. అయితే ఓపెన్ ఛానల్ ద్వారా ఎక్కువ దూరంలో ఉన్న పొలాలకు నీరందించడం వల్ల కొంత అవిరి రూపంలో మరికొంత భూమిలో ఇంకడం వల్ల నీరు వ ధా అవుతుంది. అలాగే కొండవాలు నుండి నీటి పవాహం వల్ల భూమి కోతకు గురై కాలువల్లో పూడికలు ఏర్పడతాయి. ఈ సమస్యలు లేకుండా పైప్ లైన్లద్వారా దిగువ ఉన్న పొలాలకు నీటిని మళ్లించారు. " ఈ గావిటీ పాజెక్ట్ పారంభించే ముందు రైతులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాం. తవ్వకం పనుల్లో పజలు శమదానం చేశారు. చెక్ డ్యామ్ నిర్మాణానికి, పైపుల కు అయిన ఖర్చును 'ఆజీమ్ పేమ్‌జీ ఫౌండేషన' అర్థిక సాయంతో 'వికాస ' సంస్థ పూర్తి చేసింది. ఫలితంగా 53మంది రైతులకు సాగునీరు అందుతోంది. అయితే నీటి వాడకంలో కొన్ని నిబంధనలు పెట్టుకున్నాం. ఎక్కువ నీరు అవసరం అయ్యే వరి,చెరకు లాంటివి కాకుండా రాగులు,సజ్జలు,జొన్నలు వంటి మెట్టపంటలు మా తమే పండించాలి, పతీ రైతుకు 7రోజులకో సారి నీరు అందేలా ప్లానింగ్ చేశాం. " అన్నారు 'వికాస ' సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కిరణ్. ఈ సంస్థ తూరుపు కనుమల్లో ఆదివాసీల స్వయం సమ ద్ధి కోసం పనిచేస్తుంది.





### వాగు కింద ఆనకట్ట!

పాజెక్టులు నదుల మీద కడతారనే సంగతి అందరికీ తెలిసిందే కానీ, భారీ కాం కీట్ నిర్మాణాలు, వందల కోట్ల ఖర్చు లేకుండా, రైతులే ఇంజనీర్లుగా మారి, పవహించే వాగు కింద భూమి అంతర్భాగంలో నిర్మించిన భూగర్భ డ్యామ్ ఇది. తెలంగాణ లోని, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా, కాటారం మండలం, ధన్‌వాడ రైతులు సాగునీరు లేక సాగుబడిని పక్కన పెట్టి కూలీ పనులు వెతుక్కోసాగారు. అలాంటి పరిస్థితిల్లో పాడి పంటలు లేక అష్టకష్టాలు పడుతున్న ఆ గామస్తుల కోసం 'షార్ప' స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి, రైతుల భాగస్వామ్యంతో అమలు చేసిన ఒక వినూత్న ఐడియా నే ' సబ్ సర్ఫేస్ డైక్ ' అంటే పవహించే నీటి అడుగున ఆనకట్టలు. వర్షాకాలంలో ధన్‌వాడ లో చెలిమెల వాగు ఉధ తంగా పవహిస్తుంది. వేసంగిలో ఎండిపోతుంది. ఆ వాగులో 25 మీటర్ల పొడవునా మీటరన్నర లోతులో పూడిక తీశారు. దాని అడుగున పాలిథిన్ కవర్ వేసి, దాన పై నల్ల మట్టిని పోసి కవర్‌ని కుట్టేశారు.వాగు అడుగున ఒక చెక్‌డ్యామ్‌లా కట్టి పవహించే నీటికి నడకలు నేర్పారు. రైతుల శమదానంతో కేవలం నాలుగు రోజుల్లో ఈ పని పూర్తి చేశారు. " కరువు నుండి పంటలను కాపాడుకోవడానికి ఈ భూగర్భ జలడ్యామ్‌ని ఇంజనీర్ల సాంకేతిక సలహాలతో మా టీమ్ నిర్మించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం వాటర్ షెడ్ కార్య కమంలో భాగంగా లక్షరూపాయలు గాంట్‌గా ఇచ్చారు, ఈ డ్యామ్ వాగులో నీటి పవాహాన్ని నిలువరిస్తుంది. తద్వారా భూగర్భ జలాలు పెరిగాయి. సమీపంలో ఎండిపోయిన బోర్లు రీచ్చార్జి అయి వేసంగిలో కూడా నీళ్లు వస్తున్నాయి." అన్నారు ' షార్ప' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కూరెళ్ల నరసింహాచారి.

### కొండమీద గంగను ఊరికి తెచ్చారు!

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరిసీతారామరాజు జిల్లా , దుం బిగూడ, సోవ్వ పంచాయితీ, గిరిజన గూడెం పనస వలస గామంలో బావులు అడుగంటిపోయాయి. ఊట కుంటల నీరే అక్కడి ప్రజలకు తాగునీటి వనరు. గిరిజన మహిళలు రోజూ రెండు కిలోమీటర్లు నడుస్తూ ఆ కొండలెక్కి నీటిని మోసుకొచ్చుకునే వారు. ఈ క్రమంలో పనస వలసకు 'దేవుళ్లు' అనే ఎన్జీఓ పతినిధి వచ్చారు. ఆయన సంజీవని అనే సంస్థకు ఫౌండర్. ఊరి జనంతో మాట్లాడి సమష్టి కృషితో సమస్యను పరిష్కరించుకోవచ్చు అని చెప్పాడు. కిలోమీటరన్నర దూరం లో దిగువన ఉన్న ఊరికి పైప్ లైన్ వేయాలి. అక్కడే కూర్చుని అందరూ అంచనాలు వేస్తే దాదాపు రూ.3లక్షలు ఖర్చు అవుతుందని తేలింది. విశాఖ పోర్ట్ టస్ట్ వారు సి.ఎస్.ఆర్ నిధులనుండి రూ 3లక్షలు మంజూరు చేశారు. గిరిజనమంతా చేతులు కలిపి 14 రోజుల్లో కొండవాలులోని ఊటనీటిని పైప్ లైన్ ద్వారా గ్రామం నడిబొడ్డుకు రప్పించుకున్నారు.ఊరి మధ్య నీటి నిలువ ట్యాంకర్లు ఏర్పాటు చేసుకొని ట్యాప్‌లు బిగించారు. ఊటనీరు ఊరికి చేరడానికి ముందు.. ఆ నీటిని వడకట్టడానికి కొండల దగ్గర తొట్టెలు నిర్మించి, శాస్త్రీయమైన వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. ఇదంతా 11 ఏళ్ల కితం జరిగింది. ఇప్పటికీ ఇరవైనాలుగు గంటలు వారికి తాగునీరు వస్తోంది. ' ఈ పాజెక్టు వల్ల దాదాపు 50 కుటుంబాలు లబ్దిపొందాయి. ' అన్నారు సంజీవని సంస్థ పతినిధి దేవుళ్లు.

### గాలి నుండి నీరు

దేశంలోనే అత్యంత కరువు పాంతం అనంతపురం జిల్లా. వజ్రకరూర్ కి చెందిన యువ ఇంజనీరు మధు కొన్ని పరిశోధనలు చేశాడు. గాలి నుండి నీళ్లతో పాటు విద్యుత్ కూడా సష్టించే టెక్నాలజీ కనిపెట్టాడు. " ముందుగా గాలిలో వ్యాపించిన దూలికణాలను ఫిల్టర్ చేసి తేమను సేకరిస్తాం. తేమ ద్వారా నీటిని ఒక ఒక ట్యాంకులోకి పంపి ఫిల్టర్ చేసి తాగునీటిని అందిస్తున్నాం." అంటాడు మధు. పయోగాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ పరికరం అందరినీ అకట్టుకుంటున్నది. దీని ద్వారా రోజుకు 80 నుండి 100 లీటర్ల నీరు వస్తుంది.

### ఒక్కసారి నీళ్లు పోస్తే నెలరోజులు పోసినట్టే

మొక్కలు అందరూ నాటుతారు కానీ, నాటిన తరువాత వాటికి నీరు పోయడంలోనే నిర్లక్ష్యం చూపుతారు. దీనికో పరిష్కారం చూపాడు రాహుల్. హైదరా బాద్ యువకుడు రాహుల్ 'ప్లాంట్ బాక్స' టెక్నాలజజీని అందుబాటులోకి తెచ్చాడు. వీటిని మొక్కకు సమీపంలో అమర్చితే నీరు వ ధా కాకుండా పొదుపు చేయవచ్చు. పండ్ల తోటలకు ఇంట్లో పెరటి మొక్కలకు ఈ విధానం ఎంతో మంచిది. ' మన రైతులకు ఉపయోగపడేలా ప్లాంట్ బాక్స తయారు చేశాను . అర్ధచం దాకారంలో ఉండే ఫైబర్ ప్లేట్ కింద కిరోసిన్ దీపాలకు వాడే వత్తి లాంటిది ఉంటుంది. దానిని మొక్క చుట్టూ అమర్చి పైనుండి నీళ్లను పోయాలి. 10లీటర్ల వరకు నీరు పడుతుంది. వత్తి ద్వారా నీరు మెల్లగా చెట్టుకు అందుతుంది. దీని వల్ల మొక్కకు అవసరమైన నీటిని మా తమే పీల్చుకుంటుంది. ఒక్క సారి నీరు పోస్తే 30 రోజుల వరకు అవసరం ఉండదు.' అన్నాడు. ఉద్యోగం కూడా చేశారు. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుల పభావం వల్ల రాబోయే రోజుల్లో సాగునీటికి తాగునీటికి కటకట ఎదురైనా , ఈ సామాన్యులు అనుసరించిన విధానాలు పాటిస్తే, కొంత వరకు నీటి సమస్యలను తట్టుకొని మనుగడ సాగించవచ్చు !

మోహన (రచయిత గ్రామీణ పాత్రికేయుడు )



## గోల్డ్ హోరు.. బేజారు

స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువలు ఊగిసలాడుతున్న తరుణంలో, దేశాలన్నీ ఇప్పుడు ఒకే ఒక లోహం వైపు చూస్తున్నాయి.. అదే బంగారం. తాజాగా పోలాండ్ దేశం చేస్తున్న పని ఇప్పుడు ప్రపంచ ఆర్థిక రంగంలో హాట్ టాపిక్ అయింది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ దగ్గర ఉన్న దానికంటే ఎక్కువ బంగారాన్ని పోలాండ్ నిల్వ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. యూరోపియన్ దేశాల ఆర్థిక విధానాలను నియంత్రించే యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ దగ్గర ప్రస్తుతం 506.5 టన్నుల బంగారం ఉంది. అయితే పోలాండ్ నేషనల్ బ్యాంక్ తన పసిడి నిల్వలను ఏకంగా 550 టన్నులకు పెంచుకుంది. అంటే ఒక శక్తివంతమైన కేంద్రీయ బ్యాంక్ కంటే కూడా పోలాండ్ దగ్గరే ఎక్కువ బంగారం ఉందన్నమాట. ఇది కేవలం అంకెలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలో పోలాండ్ తన పట్టును ఎంతగా పెంచుకుంటుందో చెప్పడానికి ఇదొక నిదర్శనం. జనవరి 18న ప్రధాన నగరాల్లో రేట్లు ఎలా ఉన్నాయంటే? అసలు పోలాండ్ ఎందుకు బంగారం కొంటోంది? పోలాండ్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ ఆడమ్ గ్లాపిన్స్‌కీ గత కొన్నేళ్లుగా ఒకే మాట చెబుతున్నారు.. "బంగారం అనేది కేవలం ఆభరణం కాదు, అది ఒక దేశ ఆర్థిక రక్షణ కవచం". ఆయన మాటల్లో చెప్పాలంటే.. క్రెడిట్ రిస్క్ ఉండదు: వేరే దేశాల కరెన్సీల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఆర్థిక స్థిరత్వం: యుద్ధాలు లేదా ఆర్థిక మాంద్యం వంటి పరిస్థితులు వచ్చినప్పుడు బంగారం ధరలు నిలకడగా ఉంటాయి. స్వతంత్ర నిర్ణయాలు: ఇతర దేశాల ద్రవ్య విధానాలతో సంబంధం లేకుండా తన సొంత ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవచ్చు. 2025లో పెరిగిన వేగం.. లక్ష్యం 700 టన్నులు! 2024 నాటికి పోలాండ్ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా కేవలం 16.86% మాత్రమే ఉండేది. కానీ, 2025 చివరి నాటికి ఇది ఏకంగా 28.22% కి పెరిగింది. ప్రపంచంలో ఏ సెంట్రల్ బ్యాంక్ కూడా ఇంత వేగంగా బంగారాన్ని పోగు చేయలేదు. పోలాండ్ ఇక్కడితో ఆగడం లేదు. తమ వద్ద ఉన్న బంగారాన్ని 700 టన్నులకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని విలువ సుమారు 400 బిలియన్ పోలిష్ జ్లోటీలు (సుమారు 94 బిలియన్ యూరోలు) ఉంటుందని అంచనా. ప్రపంచ దేశాల ధోరణి ఇదేనా? వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదికల ప్రకారం.. ఒక్క పోలాండ్ మాత్రమే కాదు, ప్రపంచంలోని 95% సెంట్రల్ బ్యాంకులు తమ వద్ద ఉన్న బంగారాన్ని పెంచుకోవాలని చూస్తున్నాయి. డాలర్ మీద ఆధారపడటం తగ్గించి ఆస్తులను వైవిధ్యంగా మార్చుకోవడమే వీరి ప్రధాన ఉద్దేశం. చైనా, రష్యా వంటి దేశాలు కూడా రహస్యంగా భారీ స్థాయిలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో ఒక కొత్త రకమైన మనీ మోడల్ రాబోతోందని, అందులో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. 2026లో బంగారం ధరలు ఎలా ఉండబోతున్నాయి? బంగారం కొనాలనుకునే వారికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. 2026లో కూడా బంగారం ధరలు తగ్గకపోగా, సరికొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉందని చెప్తున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్: ఔన్సు బంగారం ధర $4,900 వరకు వెళ్లొచ్చని అంచనా వేస్తోంది. జెపి మోర్గాన్: ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగితే ఇది ఏకంగా $5,300 కి చేరొచ్చని చెబుతోంది. బంగారాన్ని ఎంచుకుంటున్నారు.

# గాజా పీస్‌బోర్డుపై భారత్ వైఖరి

పశ్చిమాసియాలో రావణకాష్టంలా తయారైన గాజా పరిస్థితిని చక్కదిద్దేందుకు,శాంతిని నెలకొల్పేందుకు యుఎస్ అధ్యక్షుడు గాజా పీస్బోర్డ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో పలు దేశాల అధినేతలను సభ్యులుగా ఉండమని ఆయన ఆహ్వానం పలికిన విషయమూ విదితమే. ఆనేపథ్యంలోనే భారత్‌ను కూడా బోర్డులో సభ్యునిగా ఉండమంటూ భారత్‌కు కూడా ఆహ్వానం పంపారు. కానీ, భారత్ నుంచి ఇంతవరకూ అధికారికంగా ఎటువంటి స్పందనా వెలువడలేదు. ట్రంప్ ఆహ్వానం పంపిన వారిలో అనేక దేశాధితనేతలు ఉన్నారు, కాగా, భారత్ నుంచి తక్షణ స్పందన రాకపోవడంతో పలు ఊహాగానాలు నెలకొన్నాయి. అయితే, భారత్ తక్షణమే తన స్పందనను తెలుపకపోవడానికి పలు కారణాలు ఉన్నాయి. ఇది అంత సరళమైన విషయం కాదు. యుఎస్ అధ్యక్షుడు జనవరి 18న పంపిన ఆహ్వానంపై తక్షణం చర్య తీసుకోకపోవడం కూడా మంచిదే. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు సంక్షోభంలో ఉండటం, పరిగణనలోకి తీసుకోవలసిన అంశాలు పలు ఉండడంతో ఈ ప్రతిపాదన పరిణామాలు ఎలా ఉంటాయోననే అంచనా వేసుకోవడం భారత్‌కు అవసరం. భారత్ కొంతకాలంగా బలంగా ప్రకటిస్తున్న వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి నేపథ్యంలో, ప్రపంచం కూడా రెండు పక్షాలుగా విడిపోయి ఉండటం వంటి కారణాలతో ఇటువంటి నిర్ణయాలు తొందరపడి కాక ఆలోచించి తీసుకోవలసి ఉంటుంది.

### ఇంతకీ ఏమిటీ బోర్డ్ ఆఫ్ పీస్

ఈ నెలలో అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన బోర్డ్ ఆఫ్ పీస్ అన్నది యుద్ధానంతర గాజా పునర్నిర్మాణాన్ని, మారుతున్న పాలనను పర్యవేక్షించేందుకు ఒక పద్ధతి. అధ్యక్షుడు ట్రంప్ అధిపతిగా, ఎంపిక చేసిన కొందరు రాజకీయ నాయకులు, అంతర్జాతీయ ప్రముఖులు, ఆహ్వానిత దేశాలు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఇందులో సభ్యులుగా ప్రపంచ బ్యాంక్అ ధ్యక్షుడు అజయ్ బంగా, యుకె మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ఉన్నారని వార్తలు వచ్చాయి. వీరితో పాటుగా, ఇజ్రాయెల్, పాకిస్తాన్, సౌదీ అరేబియా, ఈజిప్టు, యుఎఇ సహా 25 నుంచి 35 దేశాలు ఆహ్వానాన్ని మన్నించినట్టు వార్తలు వచ్చాయి. కాగా, దీనికి సంబంధించి మరొక విషయం వెలుగులోకి వచ్చింది. ఒక బిలియన్డా లర్లను చెల్లించడం ద్వారా ఈ బోర్డులో శాశ్వత సభ్యత్వాన్ని సంపాదించవచ్చు. ఈ మొత్తాన్ని పునర్నిర్మాణానికి, పాలనాపరమైన విధులకు ఉపయోగిస్తారు. పాలనా బోర్డుతో పాటుగా, ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ (ఐఎస్ఎఫ్) అంటే అంతర్జాతీయ స్థిరీకరణ దళం ప్రస్తావన కూడా ఇందులో ఉంది. ఇక్కడ భారత్ వైఖరి స్పష్టం. ఈ ఫోర్సు ఐరాస శాంతి దళంగా పని చేయదు కనుక తమ దళాలను పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం నుంచి వస్తున్న వ్యాఖ్యానం, ముఖ్యంగా జారెడ్ కుష్నర్ చేస్తున్న వ్యాఖ్యలు ఇందులో ఉన్న అస్పష్టతను పట్టి చూపుతున్నాయి. గాజా భవిష్యత్తును పునర్నిర్మాణ నమూనాలు, ఆర్థిక సంభావ్యత, పునర్ అభివృద్ధి చట్రాల పరిధిలో ఉంచి మాట్లాడుతున్నారు. ఇది యుద్ధానంతర ఆర్థిక ప్రాజెక్టులా అనిపించడం సహజమే. పెట్టుబడి, పునర్నిర్మాణం తప్పనిసరి కాగా, ఒక రాజకీయ రోడ్ మ్యాప్లే కుండా పునర్నర్మాణంపై దృష్టి పెట్టడం అన్నది గాజాను ఒక సాంకేతిక లేదా వాణిజ్య సవాలుగా చూస్తున్నారనే భావన వస్తుందే తప్ప సుదీర్ఘకాలిక రాజకీయ వివాదంలా చూస్తున్నట్టు అనిపించదు. ఎంత గొప్ప అభివృద్ధి అయినా, న్యాయబద్ధతకు ప్రత్యామ్నాయం కాదు. భారత్ జాగురూకత అర్థం చేసుకోదగినదే ఈ ప్రతిపాదనకు సంబంధించి భ ఆరత్ అంచనా మూడు కీలక అంశాల చుట్టూ తిరుగుతుంది. మొదటిది ఐక్యరాజ్య సమితి కేంద్రంగా ఉండటం. చారిత్రికంగా భారత్ ఐరాస నాయకత్వంలోని బహుళపాక్షికతను సమర్థిస్తోంది. అలా అని ఐరాస మచ్చలేనిదని కాదు, కానీ ఒక వ్యవస్థాపిత చట్రాన్ని ప్రత్యామ్నాయాలు బైపాస్ చేసినప్పుడు అంతర్జాతీయ పాలన విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉంది. బోర్డ్ ఆఫ్ పీస్ ఈ చట్రానికి ఆవల ఉందని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. అంతేకాదు, ఐరాస భద్రతా మండలికి దాదాపు సమాంతరంగా ఉందని భావిస్తున్నారు. ఎంపిక చేసిన నియమాలు, పోటీ వ్యవస్థాగత నిర్మాణాలతో ఇప్పటికే కునారిల్లుతున్న అంతర్జాతీయ క్రమానికి, అదనపు ఒత్తిళ్లు ఎదురైనప్పుడు, సంఘర్షణలను నిర్వహించే ప్రపంచ సామర్థ్యాన్ని లేదా నిలకడగా స్థిరత్వాన్ని నిర్వహించే శక్తిని దెబ్బతీసి బలహీన పరుస్తుంది. రెండవది, స్పష్టమైన రాజకీయ పరిష్కారం లోపించడం. ఇజ్రాయెల్, పాలెస్తీనాల మధ్య చర్చల ద్వారా రెండు దేశాలను ఏర్పాటు చేయాలన్న పరిష్కారాన్ని భారత్ నిరంతరం సమర్థిస్తూ వస్తోంది. ఇది మాత్రమే ఆ రెండు దేశాల మధ్య శాంతిని తేగలదని విశ్వసిస్తోంది. కానీ, ప్రస్తుత గాజా ప్లాన్‌లో ఈ చట్రం అసలు కనిపించదు. స్థిరీకరించడం, పునర్నిర్మాణం, పాలనాపరమైన మార్పు అవసరమే, కానీ విశ్వసనీయమైన రాజకీయ పరిష్కారం లేకుండా అవి సంఘర్షణను నిర్వహించే యంత్రాంగాలుగా మాత్రమే మారే అవకాశం ఉంది. మూడవది దేశీయ, రాజకీయ సున్నితత్వం. విదేశాంగ విధానం అన్నది సర్వసమ్మతితో రూపొందించేది కానప్పటికీ, ముఖ్యంగా బలమైన నైతిక, చారిత్రిక ప్రతిధ్వని కలిగి అంశాలలో రాజకీయ అంతర్వాహినులను విస్మరించలేరు.




భారత్ ప్రస్తుత పరిస్థితుల్లో చేయవలసింది మానవీయ సహాయానికి, పునర్నిర్మాణానికి, గాజాలో హింసను అంతమొందించే కృషికి, యుఎస్, యుకె, కీలక ప్రాంతీయ నాయకులు సహా వాటాదారులందరితో చర్చలకు సానుకూలంగా స్పందించడమని రాజకీయ విశ్లేషకుల భావన. అయితే, బహుపాక్షిక చట్టబద్ధతను తక్కువ చేసి, ఐరాస అధికారాన్ని పలచన చేసేట్టుగా కాదని వారంటున్నారు. ఎటువంటి షరతులు లేకుండా సమర్ధించడం, లేదా నిర్మొహమాటంగా తిరస్కరిం చడం లేదా మౌనం పాటించడం, కానీ వీటన్నింటికీ ఒక మూల్యం ఉంటుంది. పూర్తి సమర్ధించడం వల్ల ప్రయోజనాలు తక్కువ. తిరస్కరణ అన్నది ఫలితాలను రూపొందించే భారత్ సామర్థ్యాన్ని నివారిస్తుంది. ఇక మౌనం పాటిస్తే ఇతరులు ఆ దౌత్యపరమైన జాగాలోకి చొరబడే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో, షరతులతో వ్యవహరించడం అన్నది మన సరళతను పరిరక్షించుకునేందుకు తోడ్పడుతుంది. ధ్వంసమైన క్రమంలో వ్యూహాత్మక ప్రతిపత్తి భారత్ ఆందోళన కేవలం గాజాకే పరిమితం కాదు. పంచుకున్న నియమాలు క్షయం కావడం, తాత్కాలిక ఏర్పాట్లు, సామూహిక నిర్ణయాలు చేసే యంత్రాంగాలను బలహీనపరచడం అన్నది అంతర్జాతీయంగా ప్రపంచ తీరును మారుస్తోంది. అంగీకరించిన చట్రాల నుంచి పక్కకు వెళ్లడం అన్నది భవిష్యత్స హకారాన్ని సంక్లిష్టం చేస్తుందే తప్ప సరళీకరించదు. అది గాజా పనిని తేలిక చేయదు, పరీక్షించని ఒక ఫార్మాట్ ఎంత నిలకడగా ఉంటుందనేది సస్పెన్సుగానే ఉంటుంది. ప్రపంచ పాలనలో భారీ పాత్రను కోరుకుంటున్న దేశానికి సవాలు క్రమరాహిత్యాన్ని సమర్ధించకుండా వారితో కలిసి పని చేయడం. సుదీర్ఘకాలంగా ఉన్న పాలస్తీనా ప్రత్యేక రాష్ట్రం, ఇజ్రాయెల్భ ద్రతపై అంతర్జాతీయ వైఖరులకు సమాంతర వైఖరులు ఉద్భవించి రాజకీయ పరిష్కారానికి దారి తీస్తే, దానికి తోడ్పడేందుకు భారత్ ముందుకు వెళ్లవచ్చు. అప్పటి వరకూ, జగరూకత వహించడం అన్నది సంశయం కాదు, అది బాధ్యతాయుత ప్రవర్తనకు సంకేతం. వ్యవస్థీకృతమైన నియమాలను బలహీనపరిచే శాంతి చొరవలు వేగవంతమైన ఫలితాలను ఇవ్వవచ్చు కానీ, అవి అరుదుగా నిలకడగా ఉంటాయి. గత ఏడాది అంతా భారత్ విధానపరంగా ఎంతో సంయమనంతో వ్యవహరించింది. సంయమనమే బాధ్యత, సంశయం కాదు. ఇప్పుడే కాకపోయినా, భారత్ ఎంత సరిగ్గా వ్యవహరిస్తోందో ప్రపంచం గుర్తించే రోజులు రాకపోవు.

ఉదయ



# జాతీయం-అంతర్జాతీయం



## వస్త్ర పరిశ్రమపై దృష్టి పెట్టండి

### ప్రధాని మోదీని అభ్యర్థించిన రాహుల్



**దిల్లీ:** అమెరికా విధిస్తున్న సుంకాలు భారత వస్త్ర ఎగుమతిదారులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని శుక్రవారం రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని వ్యాపారులు, కార్మికులకు ప్రాధాన్యమిస్తూ అమెరికాతో వ్యాపార ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఇప్పుడు భారత్‌కు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ తన వ్యక్తిగత బలహీనతతో దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయకూడదన్నారు. ఇటీవల హరియాణాలోని వస్త్ర కర్మాగారాన్ని సందర్శించిన వీడియోను 'ఎక్స్'లో రాహుల్ పంచుకున్నారు. 50 శాతం అమెరికా సుంకాలు, అనిశ్చితి భారత వస్త్ర ఎగుమతిదారులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయన్నారు. ఆర్డర్లు తగ్గి పరిశ్రమలు మూతపడుతున్నాయని, చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. 4.5 కోట్ల ఉద్యోగాలు, లక్షల వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నా.. మోదీ ఎలాంటి పరిహారం ప్రకటించలేదని, సుంకాల గురించి కనీసం మాట్లాడలేదని అన్నారు. ఈ అంశంపై ప్రధాని దృష్టి సారించాలని రాహుల్ అభ్యర్థించారు.

## భారత్‌పై 25 శాతం సుంకాలు

# తగ్గొచ్చు..!





భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలు (25 శాతం) విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికాకు భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు అమలవుతున్నాయి.

స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.."రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు విధించాం. అయితే రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం. ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని నేను అనుకుంటున్నాను" అని సుంకాల తొలగింపు గురించి పరోక్షంగా వెల్లడించారు.

కొన్నిరోజుల క్రితం అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ.. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణం అని చెప్పారు. ఇలా కొన్ని రోజుల వ్యవధిలోనే ఇరువురు మంత్రులు భిన్నమైన వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## గవర్నర్ పదవిని అవమానించారు

**ఎం.కె.స్టాలిన్**



తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ విమర్శలు చేశారు. తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ ప్రసంగిస్తూ.. సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజున ఆర్ఎన్ రవి ప్రసంగించకుండా గవర్నర్ పదవిని అవమానించారన్నారు. గతంలో ఏ గవర్నర్లు కూడా ఇలా ప్రవర్తించలేదని అసహనం వ్యక్తంచేశారు. మాజీ సీఎంలు అన్నాదురై, కరుణానిధి, ఎం.జి.రామచంద్రన్, జయలలిత చూడని రాజకీయ సంక్షోభాన్ని తాను ఎదుర్కొంటున్నానని అన్నారు. ఇటువంటి సంక్షోభాలు తనకు కొత్త కాదని, ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటన్నింటినీ అధిగమించానని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశం ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా, జాతీయ గీతాన్ని ప్లే చేయాలని గవర్నర్ పట్టుబట్టారని స్టాలిన్ పేర్కొన్నారు. ప్రసంగం ముగింపులో జాతీయ గీతాన్ని ప్లే చేస్తామని చెప్పినా వినకుండా సభ మధ్యలో వెళ్లిపోయారన్నారు. తన స్థానాన్ని గౌరవించని వారు దేశభక్తి గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశభక్తి గురించి తమకు ఎవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు.

ఇటీవల జరిగిన తమిళనాడు తొలి శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్.ఎన్.రవి సభ నుంచి నిష్క్రమించారు. తమిళ తల్లి ప్రార్థనా గీతం పూర్తవగానే జాతీయగీతం ఆలపించకుండా ఆ గీతాన్ని, ప్రసంగ సమయంలో పలుమార్లు మైక్ కట్ చేసి తనను అవమానించారని గవర్నర్ పేర్కొన్నారు. అందుకే సభ నుంచి బయటకు వచ్చేసినట్లు వివరణ ఇచ్చారు. కాగా ఆర్.ఎన్.రవి శాసనసభ సమావేశాల నుంచి బయటికెళ్లడం వరసగా ఇది నాలుగోసారి.

## చైనా వారిని తినేస్తుంది.. కెనడాపై ట్రంప్ ఫైర్



'గోల్డెన్ డోమ్' రక్షణ వ్యవస్థ ప్రాజెక్టును కెనడా తిరస్కరించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు . తమ భద్రత వ్యవస్థను కాదని.. చైనాతో వ్యాపారం చేసేందుకు ఆ దేశం మొగ్గు చూపడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి వారు మూల్యం చెల్లించుకుంటారంటూ.. ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు.

'గోల్డెన్ డోమ్ నిర్మాణంతో కెనడాకు కూడా రక్షణ లభిస్తుంది. అయినా వారు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. దీనికి బదులుగా చైనాతో వ్యాపారం చేసేందుకు వారు మొగ్గు చూపుతున్నారు. ఏడాదిలోపే చైనా వారిని తినేస్తుంది' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఇటీవల దావోస్ వేదికగా గ్రీన్‌లాండ్ సుంకాలను కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేసిన ట్రంప్.. గాజా శాంతిమండలిలో చేరాలని ఆ దేశానికి పంపిన ఆహ్వానాన్ని కూడా వెనక్కి తీసుకున్నారు. కాగా.. ఇటీవల చైనాతో కొత్త వాణిజ్య ఒప్పందం జరిగిందని కార్నీ ప్రకటించారు. దీనిద్వారా కెనడియన్ కార్మికులు, వ్యాపారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. కెనడా ఆహార ఉత్పత్తులపై తక్కువ సుంకాలకు ప్రతిగా.. చైనా ఎలక్ట్రిక్ కార్లపై విధించిన 100 శాతం సుంకాలను తగ్గించడానికి అంగీకరించామని ఆయన తెలిపారు.

**వైట్‌హౌస్ పోస్టు.. విమర్శల వెల్లువ**

ఇదిలాఉండగా.. గ్రీన్‌లాండ్ పై వైట్‌హౌస్ పెట్టిన పోస్టు తీవ్ర చర్చకు దారితీసింది. ట్రంప్ పెంగ్విన్‌తో గ్రీన్‌లాండ్ వైపు నడుచుకుంటూ వెళ్తున్న ఏఐ ఫొటోను అది పోస్టు చేసింది. దీనికి 'పెంగ్విన్‌ను ఆలింగనం చేసుకోండి' అని రాసుకొచ్చింది. ఇది సోషల్‌మీడియాలో వైరల్ అవుతుండగా.. నెటిజన్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రీన్‌లాండ్‌లో పెంగ్విన్‌లు నివసించవంటూ నెటిజన్లు వైట్‌హౌస్‌ను ట్రోల్ చేస్తున్నారు.

## 2,600 కేజీల వక్కపొడి పట్టివేత



బంగ్లాదేశ్ నుంచి జరుగుతున్న అక్రమ రవాణాను భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది అడ్డుకున్నారు. చేపల పడవలో 2,600 కేజీల వక్కపొడిని తరలిస్తున్నట్లు గుర్తించిన సిబ్బంది దాడి చేసి పట్టుకొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బంగ్లాదేశ్ నుంచి పడవలో అక్రమంగా వక్కపొడిని తరలిస్తున్నట్లు మాకు సమాచారం అందింది. వెంటనే సిబ్బందిని అక్కడికి పంపగా.. లక్ష్మీనారాయణ్ అనే పేరుతో ఉన్న చేపల పడవను వారు గుర్తించారు. అప్రమత్తమైన సిబ్బంది పడవలో తనిఖీలు చేపట్టగా ఒక్కొక్కటి 50 కేజీల బరువున్న 52 వక్కపొడి బ్యాగ్‌లు అందులో లభ్యమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం సరకు తీసుకొచ్చిన పడవను ఫ్రేజర్‌గంజ్‌లోని కోస్ట్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నట్లు కోస్ట్‌గార్డ్ అధికారులు వివరించారు.

## అమెరికాలో భార్య, బంధువులను చంపిన భర్త



అమెరికాలో భారత సంతతికి చెందిన నలుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. కుటుంబ తగాదాల వల్ల ఓ వ్యక్తి తన భార్యతో పాటు బంధువులను కాల్చి చంపాడు. జార్జియాలోని లారెన్స్‌విల్లే నగరంలో శుక్రవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) జరిగిన ఈ ఘటనకు సంబంధించి విజయ్ కుమార్ (51)ను పోలీసులు అరెస్టు చేశారు. మీడియా కథనాల ప్రకారం.. కాల్పుల విషయం పోలీసులకు ఫోన్‌కాల్ ద్వారా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా.. అక్కడ నలుగురు భారత సంతతి వ్యక్తులు విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కుటుంబ తగాదాల వల్లే విజయ్‌కుమార్ వారిని కాల్చి చంపాడని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. మృతులను కుమార్ భార్య మీను డోగ్రా (43), బంధువులు గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (37), హరీష్ చందర్(38)గా గుర్తించారు. కాల్పుల సమయంలో ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఆత్మరక్షణ కోసం వారు ఒక గదిలో దాక్కున్నారని పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు తమకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతోనే.. విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. పిల్లలను సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఇక, ఈ ఘటనపై అట్లాంటాలోని భారత కాన్సులేట్ జనరల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. నిందితుడు అరెస్టయ్యాడని.. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొంది.

## బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



మద్యం మత్తులో నాలుగో అంతస్తు నుండి దూకి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో చోటు చేసుకుంది. ఝాన్సీ జిల్లాకు చెందిన ఉదిత్ సోని అనే విద్యార్థి నోయిడాలోని నాలెడ్జ్ పార్క్ కాలేజీలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. కాగా అతడు శుక్రవారం రాత్రి ఫుల్లుగా మద్యం సేవించి శనివారం తెల్లవారుజామున తిరిగి హాస్టల్ కు చేరుకున్నాడు. మద్యం మత్తులో ఉన్న ఉదిత్ ప్రవర్తనను హాస్టల్ యాజమాన్యం చిత్రీకరించి అతడి తండ్రికి వీడియోను పంపింది.

## అమెరికాపై మంచు తుపాను.. 8 వేల విమాన సర్వీసులు రద్దు





అమెరికా ను భారీ మంచు తుపాను తాకింది. దీంతో పలు రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం టెక్సాస్, ఓక్లహోమాపై మంచు తుపాను పంజా విసురుతోంది. ఈ భీకర తుపాను కారణంగా పలు రాష్ట్రాల్లో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం నాటి 3,200 విమాన సర్వీసులు, ఆదివారం నాటి 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ వెల్లడించింది. మున్ముందు ఈ పరిస్థితి మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉండడంతో పెద్దసంఖ్యలో రవాణా సర్వీసులకు అంతరాయం కలగొచ్చని అంచనా వేసింది. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

**అప్రమత్తం.. ఎమర్జెన్సీ విధింపు**

వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట్రాలు ఎమర్జెన్సీ విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని.. మిస్సోరి, ఇల్లినోయాలలోనూ భారీ మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని, వాహనదారులు మంచులో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఈ దశాబ్దిలోనే అతి తీవ్రమైనదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## కశ్మీర్‌ను ముంచెత్తుతున్న హిమపాతం



**జమ్మూ:** జమ్మూకశ్మీర్‌లో భారీగా మంచు కురుస్తోంది. గురువారం సాయంత్రం నుంచి విపరీతంగా మంచు కురుస్తుండడంతో పలు ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారాయి. ప్రతికూల వాతావరణం కారణంగా, పలు రోడ్లను మూసేశారు. కీలక ప్రాంతాల్లో రైల్వే సేవలను రద్దు చేశారు. ఇక్కడ కురుస్తోన్న మోస్తరు వర్షాలు విమాన సేవలకూ అంతరాయం కలిగించాయి. శ్రీనగర్ విమానాశ్రయంలో కార్యకలాపాలన్నీ రద్దయినందున విమాన రాకపోకలను నిలిపివేసినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. దట్టంగా మంచు కురుస్తోన్న పూంచ్, ఉదంపుర్ జిల్లాల్లో చిక్కుకుపోయిన 100 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. కొన్ని ప్రాంతాల్లో మంచు రెండు అడుగుల మేర పేరుకుపోవడం ఇక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. జమ్మూలోని మాతా వైష్ణో దేవి ఆలయంలోనూ మంచు కురవడంతో కొన్నిగంటలపాటు యాత్రను నిలిపివేశారు. విపరీతంగా కురుస్తోన్న హిమాపాతం వల్ల జమ్మూశ్రీనగర్ జాతీయారహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని, వేల వాహనాలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు.

## 10 టన్నుల స్టీల్ వంతెన చోరీ



రాత్రికి రాత్రే.. 10 టన్నుల స్టీల్ వంతెన చోరీకి గురైన ఘటన ఛత్తీస్‌గఢ్ లోని కోర్బా జిల్లాలో చోటుచేసుకుంది. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కోర్బా నగరంలో నాలుగు దశాబ్దాల క్రితం ధోధిపారా ప్రాంతంలోని హస్దియో ఎడమకాలువపై 70 అడుగుల పొడవైన ఉక్కు వంతెనను నిర్మించారు. ఈ వంతెన బరువు 10 టన్నులకు పైనే ఉంటుంది.

జనవరి 18న ఉదయం నిద్ర లేచిన స్థానికులకు కాలువపై స్టీల్ వంతెన కనిపించకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ముందురోజు రాత్రి వరకు ఉన్న వంతెన తెల్లవారేసరికి మాయమైపోవడంతో ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ లక్ష్మణ్ శ్రీవాస్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జనవరి 17న రాత్రి సమయంలో గుర్తుతెలియని 15 మంది దుండగులు గ్యాస్ కట్టర్లను ఉపయోగించి వంతెన రెయిలింగ్‌లను కట్ చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. రెయిలింగ్‌లను నిందితులు స్క్రాప్‌గా విక్రయించినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు.

ఈ కేసులో ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. స్టీల్ రెయిలింగ్‌లను విక్రయించి సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో దానిని దొంగిలించినట్లు తమ కస్టడీలో ఉన్న నిందితులు అంగీకరించారన్నారు. ఏడు టన్నుల ఉక్కును కాలువలో దాచినట్లు వారు ఇచ్చిన సమాచారంతో కాలువలో ఉన్న రెయిలింగ్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఉక్కును రవాణా చేయడానికి ఉపయోగించిన వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామని.. మిగిలిన సామగ్రిని ఎక్కడ విక్రయించారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

# పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత

*కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాటులోకి తెచ్చాం*

*: ఎస్పీ నరసింహపోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం*

**సూర్యాపేట, జనవరి 24 (వుదయం)**



సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 600 మందికి పైగా పోలీసు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం, సూర్యాపేట పట్టణానికి చెందిన హెల్తీఫై హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. “పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే తమ బాధ్యత” అని తెలిపారు. సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఈ స్థాయి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు శాఖను ఆయన అభినందించారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది నిరంతర విధి భారం కారణంగా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోలేక పోతున్నార ని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలను ఉచితంగా అందుబాటులోకి తెచ్చి, సిబ్బంది, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, డెంటల్, ఈఎన్‌టీ విభాగాలకు చెందిన నిపుణులు సేవలందించగా, రక్త పరీక్షలు, గుండె, కిడ్నీ, కాలేయం, కొలెస్ట్రాల్ వంటి పలు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఆసుపత్రి వైద్యులు, డీఎస్పీలు, హెల్తీఫై హాస్పిటల్ నిర్వాహకులు, పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డిమైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**ఖమ్మం, జనవరి 24 (వుదయం) :**



ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. ఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 3.2 కిలోల గంజాయి పట్టివేత

**ముగ్గురు నిందితులు అరెస్ట్**

**పినపాక, జనవరి 24 (వుదయం) :** ఆంధ్ర నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిను పోలీసులు శనివారం పట్టుకున్నారు. బూర్గంపాడు ఎస్ఐ నాగబిక్షం తెలిపిన వివరాల ప్రకారం.. డొంకరాయ్ నుంచి ఖమ్మంకి అక్రమంగా గంజాయి తరలిస్తున్న విశ్వసనీయమైన సమాచారం మేరకు పోలీసుల నిఘా పెట్టారు. ఇదే క్రమంలో ముగ్గురువ్యక్తులు బైక్‌పై అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని ఆపి సోదా చేయగా వారి వద్ద 3.2 కిలల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మంకు చెందిన ఎస్.కె సాదిక్, బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాలి, బెజవాడ గోపిలను పోలీసులు అదుపులోకి తీసుకోగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు

**సహజంసీఐ రమణమూర్తి**



**లక్షెట్టిపేట, జనవరి 24 (వుదయం):**

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని సీఐ రమణమూర్తి అన్నారు. బదిలీపై వెళ్తున్న ఎస్సై 2 రామయ్య, ఏఎస్ఐ సుధాకర్‌లను సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ఏ ఉద్యోగంలోనైనా బదిలీలు సహజమని, కానీ తాను చేసే పనితీరుపు బట్టి అక్కడి ప్రజల మనసులో ఉండిపోతారన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సై2 రామయ్య, గత పది నెలల నుంచి ఏఎస్ఐ సుధాకర్ ప్రజలకు ఎన్నో విశేష సేవలందించారని తెలిపారు. అనంతరం శాలువా, పూలమాలలతో ఘనంగా ఇద్దరిని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై సురేశ్, దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్, జన్నారం ఎస్సై అనూష, ఏఎస్ఐ అన్వర్, హెడ్ కానిస్టేబుల్ కొట్టే తిరుపతి, మురళి, లింగారెడ్డి, రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్: ఎస్సై2 రామయ్య, ఏఎస్ఐ సుధాకర్ లను సన్మానిస్తున్న సీఐ, ఎస్సై

# ఘనంగా ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు**



**ఖమ్మం, జనవరి 24 (వుదయం) :**

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఖమ్మం తెలంగాణ భవన్‌లో శనివారం ఘనంగా జరిగాయి. తన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకున్న ఎంపీ రవిచంద్రకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర చేత కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సన్మానించారు, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో పార్టీ నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ,బెల్లం వేణు,ఖమర్,సామినేని హరిప్రసాద్, లకావత్ గిరిబాబు, పగడాల నరేందర్, మక్బూల్,దేరంగుల బ్రహ్మం,బలుసు మురళీకృష్ణ,లింగనబోయిన సతీష్, నమలికొండ వంశీ, మహ్మద్ రఫీ,భాష బోయిన వీరన్న, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

**ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డిమధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవం**



**మధిర, జనవరి 24 (వుదయం)**

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని మధిర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25 పురస్కరించుకొని మధిర డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం కళాశాల రాజనీతి శాస్త్ర విభాగము మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ ఎం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ద్వారానే మంచి నాయకులను, తద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చు అన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని బాధ్యతగా ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ జి.అరుణకుమారి మాట్లాడుతూ.. విద్యార్థులు బాధ్యతగా ఉంటూనే ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ ఎస్.ఇందిర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుజాత,రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.రామకృష్ణ ఓటు విలువను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ డాక్టర్ నాగరాజు, లక్ష్మీనారాయణ,శ్రీనివాస్, వెంకటేష్,మాధురి,జ్యోతి,హారిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించాలి

- జాతీయ ఉపాధి హామీకి మహాత్ముడి పేరునే కొనసాగించాలి
- సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ సారపాక గ్రామసభ తీర్మానం

**పినపాక, జనవరి 24 (వుదయం) :**



ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించడంతోపాటు జాతీయ ఉపాధి హామీకి మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలని సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ గ్రామసభ వాడివేడిగా జరిగింది. సంవత్సరానికి గాను పనులు చేపట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీపై సారపాకలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... జాతీయ ఉపాధి హామీకి మహాత్ముడి పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామసభ నిర్వహిస్తున్నామంటే ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు హాజరవ్వాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని మరోసారి పునరావృతం కావద్దన్నారు. అలాగే కూలీల వేతనాలు బ్యాంకు ఖాతాలో త్వరగా జమ చేయించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, గ్రామపంచాయతీ ఈవో మహేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు కొమరం సావిత్రి ,ముప్ప వెంకటేశ్వరరావు, మూలం నవ్యశ్రీ, పాడి అశోక్, ఏసోబు, బీమా, మిగతా సభ్యులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మరియు ఈజీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీని ఆవిష్కరణ

**యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు**

**ఖమ్మం, జనవరి 24 (వుదయం)**



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన డైరీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అనుదీప్ శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు, జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి,

జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రిపబ్లిక్ డే వేడుకలకు**

# ప్రత్యేక అతిథిగా శివాని

**విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ తదితరులు**

**హనుమకొండ, జనవరి 24 (వుదయం) :**



జనవరి 26 వ తేది, కర్తవ్య పథ్, న్యూఢిల్లీలో జరుగబోయే రిపబ్లిక్ డే వేడుకలు వీక్షించేందుకు, పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో బిఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎ.శివాని " 100 బెస్ట్" మై భారత్ వలంటీర్స్" లో ఎంపికై, ప్రత్యేక అతిథిగా పాల్గొనే అవకాశం లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారులు ఇ. కవిత, రామా రత్నమాల, డా.వి.మమత ఆ విద్యార్థికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి అభినందించారు. న్యూఢిల్లీలో జరిగే వేడుకలను చూసేందుకు ఎ.శివాని జనవరి 22వ తేదీన కాజీపేట నుండి బయలుదేరి ఢిల్లీ వెళ్తుందని, తనతోపాటు ఆమె తండ్రి సతీష్ కు కూడా ఈ వేడుకలలో పాల్గొనే అవకాశం లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.డా.బి. చంద్రమౌళి తెలియచేశారు. శివానిని కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధన, బోధన ఇతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

# తాపీ మేస్త్రీలతో అల్ట్రాటెక్ కంపెనీ ప్రతినిధుల సమావేశం



**మధిర, జనవరి 24 (వుదయం) :**

మధిర మండలంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలతో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ప్రతినిధులు స్థానిక వాణి ట్రేడర్స్ యజమాని నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అత్యంత నాణ్యత ప్రమాణాలతో అల్ట్రాటెక్ సిమెంట్ తయారవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మొదటి స్థానంలో అల్ట్రాటెక్ సిమెంట్ నిలిచిందని తెలిపారు. పలు పరీక్షల ద్వారా తయారయ్యే ఈ సిమెంట్ పర్యావరణ పరిరక్షణగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిల్డర్లు, గృహ నిర్మాణదారులకు ,తాపీ మేస్త్రీలకు అల్ట్రాటెక్ సిమెంట్ యొక్క నాణ్యత ప్రమాణాలు మరియు అల్ట్రాటెక్ కంపెనీలో కొత్తగా కన్స్ట్రక్షన్స్ సంబంధించిన మెటీరియల్, వాటి టెక్నికల్ వివరాలు గురించి తెలిపి బలమైన గృహ నిర్మాణాలకు సహకరించాలని వారు కోరారు. సమావేశంలో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ సేల్స్ మేనేజర్ నాగరాజు,టెక్నికల్ మేనేజర్ రఘుపతి రెడ్డి,సేల్స్ ఆఫీసర్ గోవిందరాజు, మొబైల్ లాబ్ ఇంజనీర్ శేషు కుమార్, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్సీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**నల్లగొండ, జనవరి 24 (వుదయం) :**

నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం పరిధిలోని ఎన్జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన దాదాపు 50 మంది నిరుపేద వృద్ధులకు జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నూనెముంతల వెంకటమ్మ జ్ఞాపకార్థకం వారి కుమారులు నూనెముంతల యాదగిరి, నరహరి, సత్తయ్య, వెంకన్న సాయంతో పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని నేషనల్ చైర్మన్ డాక్టర్ పి.సంపత్, రాష్ట్ర చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు సూచనల మేరకు నిర్వహించామని ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర సీనియర్ సభ్యుడు వీపూరి పరాంకుశం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంకటి లింగయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఎన్‌హెచ్‌ఆర్సీ సభ్యులు సిరిపంగి రఘు, నార్కట్పల్లి పరమేశ, కొమ్ము మల్లేష్ , శ్రవణ్, కృష్ణ సాయి, సంకటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్‌ను గుర్తిద్దాం.. గౌరవిద్దాం

**కోదాడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ**



**కోదాడ, జనవరి 24 (వుదయం) :**

డ్రైవర్స్ డే సందర్భంగా శనివారం కోదాడ ఆర్టీసీ డిపో నందు డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ డ్రైవర్ సోదరులకు గులాబీ పువ్వులను అందజేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ మాట్లాడుతూ.. డ్రైవర్ సోదరులు ప్రాణాన్ని ఫణంగా పెట్టి సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్ సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్టీసీ లాభదాయకంగా నడవడానికి చేస్తున్నటువంటి వారి కృషికి ప్రత్యేక డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ లు ఎస్ ఎస్ రావు, శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**తహసీల్దార్ దిలీప్ కుమార్**

**లక్షెట్టిపేట, జనవరి 24 (వుదయం) :**



ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత విలువైన వజ్రాయుధం అని, అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ దిలీప్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఓటర్ల పాత్ర అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహాత్మ సంతోష్, రాజనీతి శాస్త్రం ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, కోఆర్డినేటర్ సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాన పహాడ్ దర్గా సర్వమత సమ్మేళానికి ప్రతీక

**సూర్యాపేట, జనవరి 24 (వుదయం)**



జాన పహాడ్ దర్గా సర్వ మత సమ్మేళ్యానికి ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. పాలకవీడు మండలంలోని జాన పహాడ్ దర్గాను శనివారం ఆయన దర్శించుకుని సైదులు బాబాకు చాదర్, దట్టిని సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవులు అందరూ ఈ దర్గాకు వచ్చి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, డీఎస్పీ ప్రసన్న కుమార్, మైనార్టీ సంక్షేమ అధికారి నరసింహారావు, తహసీలార్ కమలాకర్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహబూబ్, ముజవర్ జానీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కోదాడ, జనవరి 24 (వుదయం)**

నల్లబండగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కోదాడ రూరల్ ఏఈ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు, కొత్త లైన్ల పనుల కారణంగా దొరకుంట, నల్లబండగూడెం ఏజీయల్, రెడ్లకుంట ఏజీయల్, ఎంఫీఎల్ ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమయంలో చిమిర్యాల, రెడ్లకుంట, నల్లబండగూడెం గ్రామాలకు చెందిన గృహాలు, వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నదని ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# భద్రాచలం, పాల్వంచ నుంచి మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

**భద్రాచలం, జనవరి 24 (వుదయం) :**



మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు టీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో ప్రత్యేక బస్సులు ఈ నెల 25 ఆదివారం నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయని భక్తులకు ఆర్టీసీ డి ఎం జక్కయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పాల్వంచ, భద్రాచలం బస్సు స్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాని కోరారు. ఇతర వివరాలకు 9505198590, 930612253, 9553990399, 9885148415 నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## క్యాతనపల్లి అభివృద్ధికి
# రూ.120 కోట్ల నిధులు వెచ్చించాం



- చిరు వ్యాపారులకు నిర్మించిన గదుల ప్రారంభం
- ప్రజల సౌకర్యార్థం కూరగాయల మార్కెట్
- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, జనవరి 24 (వుదయం) :**

క్యాతనపల్లి మున్సిపాలిటీ వీధి వ్యాపారస్తుల సౌకర్యార్థం రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో కూరగాయల మార్కెట్ ప్రాంగణమును కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం, నగరాభివృద్ధి నిధులనుంచి రూ.15 లక్షల నిధులను వెచ్చించి వీది వ్యాపారస్తులు కూరగాయలు, పూలు,పండ్లు అమ్మకాలు జరుపుకునేందుకు వీలుగా కూరగాయల మార్కెట్ ప్రాంగణం నిర్మాణం చేపట్టి త్వరితగతిన పనులను పూర్తి చేయించారు. రాత్రి పూట వెలుగు కోసం లక్ష రూపాయలతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేశామని తెలిపారు.
క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి గత రెండు సంవత్సరాలలో రూ.120 కోట్ల అభివృద్ధి నిధులను వెచ్చించామని, అభివృద్ధి కోరుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మారుతీ ప్రసాద్, అధికారులు, డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ఒడ్నాల శ్రీనివాస్, మాజీ చైర్పర్సన్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, 17వ వార్డు నాయకులు రామకృష్ణ, రవీందర్,గోపతి రాజయ్య, 22 వార్డుల ఇంచార్జిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దమ్మపేట హైస్కూల్లో
# వ్యాసరచన పోటీలు



**దమ్మపేట, జనవరి 24 (వుదయం) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట హైస్కూల్లో ఘనంగా వ్యాసరచ, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు, నిత్యజీవిత ఆటలు నిర్వహించారు.
ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం
# ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'చలో కోదాడ' ర్యాలీ

**కోదాడ, జనవరి 24 (వుదయం)**



దళిత యువకుడు కర్ల రాజేష్ హత్య జరిగి 60 రోజులు గడిచినా ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కర్ల రాజేష్ పోలీస్ హత్యకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కోదాడలో 'చలో కోదాడ' నిరసన ర్యాలీ శాంతియుతంగా కొనసాగింది. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఈ ఘటనపై స్పందించకపోవడం దారుణమన్నారు. కోదాడలో పోలీసులకు అదుపు లేకుండా వ్యవహారం సాగుతోందని, అక్రమాలకు పాల్పడుతున్న వారిని కాపాడే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కేవలం లక్ష రూపాయల చెక్కు విషయంలో రాజేష్‌ను విచారణ పేరుతో స్టేషన్‌కు పిలిపించి హత్యకు కారణమైన అధికారిపై ఇప్పటివరకు చర్యలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి, కార్ల రాజేష్ తల్లి కర్ల లలితమ్మ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ గుర్తింపునకు క్విజ్ పోటీలు



దున్నా శ్రీనివాస్

**కోదాడ, జనవరి 23 (వుదయం) :**

విద్యార్థుల్లోని సామర్థ్యాలను గుర్తించేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, ఎన్ఎస్‌యూఐ నేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుంచే జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలి

- విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలి
- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి




**రామకృష్ణాపూర్, జనవరి 24 (వుదయం) :**

విద్యార్థులు తమ పాఠశాల స్థాయి నుంచే వినయ విధేయతలు కలిగి ఉండాలని, విజ్ఞత తో కూడిన విద్యను అవలంబిస్తూ పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని బీఎల్ అల్ఫోన్సా పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా జోషఫ్ తచాప రంభాత్, బినోయ్ మ్యాథ్యూ , ఎంఈఓ రమేష్ రాథోడ్, సిస్టర్ నోబుల్ లు హాజరవ్వగా పాఠశాల హెడ్ మిస్ట్రెస్ బ్లేస్సి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ.. అల్ఫోన్స లాంటి పాఠశాల రామకృష్ణాపూర్ పట్టణంలో ఉండడం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరం అని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను మందలించినపుడు తల్లిదండ్రులు విజ్ఞతతో మెలగాలని తెలిపారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు కనబర్చిన సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులను అబ్బురపరచాయి. పాఠశాలలో ప్రతీ రోజూ,ప్రతీ కార్యక్రమంలో నిర్వహించే అంశాలను వీడియో ఆల్బమ్ రూపంలో చక్కగా చూపించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

## లింగ వివక్షతపై కఠిన చర్యలు తీసుకోవాలి




ఇంద్రకంటి సుమలత

**నల్లగొండ , జనవరి 24 (వుదయం) :**

లింగ వివక్షత చూపే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇటుకులపహాడ్ గ్రామ సర్పంచ్ ఇంద్రకంటి సుమలత–శ్రీనివాస్ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండల పరిధిలోని ఇటుకులపహాడ్ గ్రామంలో ఆంగన్‌వాడీ సెంటర్స్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ ఇంద్రకంటి సుమలత– శ్రీనివాస్ మాట్లాడుతూ... బాలికలు పౌష్టిక ఆహారమైన పాలు, గుడ్లు, ఆకు కూరలు ప్రతిరోజు తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా, బలంగా ఉంటారన్నారు. బాల్య వివాహాలు,మేనరిక వివాహాలు నిరోధించాలన్నారు. బాలికలు వ్యక్తిగత విషయాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుల్తాన్ యల్లయ్య , పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్స్ ధనలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

- రూ.20 వేల విలువైన 2 కుట్టు మిషను అందజేత
- ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్

**పెద్దవంగర, జనవరి 24 (వుదయం ప్రతినిధి):**




ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ అన్నారు. మండలంలోని అవుతాపురం పీఎంశ్రీ ఉన్నత పాఠశాలకు శనివారం తొర్రూరు లయన్స్ క్లబ్ రూ.20 విలువైన 2 కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్నం రామనర్సయ్య, ప్రధాన కార్యదర్శి ముదుపు రవీందర్‌రెడ్డి, కోశాధికారి వజినపల్లి శ్రీనివాస్‌తో కలిసి ప్రధానోపాధ్యాయుడు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగిశెట్టి రమేష్ కుమార్, సింహాద్రి, సమ్మయ్య, సురేందర్, సోమయ్య, రామతార, శిల్ప అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం కోసమే పోరాడుతాం

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి




**ఖమ్మం, జనవరి 24 (వుదయం) :**

జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు.అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తౌడు లారీ బోల్తా.. డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలు



**రాయపర్తి, జనవరి 24 (వుదయం) :**

రాయపర్తి మండల కేంద్రంలోని శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. మండల తహసిల్దారూ కార్యాలయం ఎదుట వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై తౌడులోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా పడింది. స్థానికుల వివరాల ప్రకారం.. మంచిరాల నుంచి 387 తౌడు బస్తాల లోడుతో ఏలూరుకు వెళ్తున్న లారీ, రాయపర్తి శివారులోకి రాగానే ఒకసారి గా నియంత్రణ కోల్పోయి పక్కకు ఒరిగిపోయింది ప్రమాదంలో లారీలోని తౌడు బస్తాలు రోడ్డు పక్కన చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రమాద సమయంలో లారీలో డ్రైవర్ శంకర్రావు, క్లీనర్ సంతోష్ కుమార్ ఉండగా, వారికి స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చునని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. అదృష్టశాత్తు ప్రమాదం జరిగిన సమయంలో రహదారిపై ఇతర వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. సంఘటన సమాచారం అందుకున్న అధికారులు సంఘటన స్థలానికి పరిశీలించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఖానాపురం, జనవరి 24 (వుదయం):**

స్వయంపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా విద్యను బోధించారు. గీతాంజలి డిజి విద్యాసంస్థలోని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు సమక్షంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వయంపాలన దినోత్సవం సందర్భంగా తోటి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయ విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్, ప్రిన్సిపాల్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గీతాంజలి డిజి విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

*అదనపు కలెక్టర్ దీపక్ తివారీ*

**ఆసిఫాబాద్, జనవరి 24 (వుదయం)**



పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని బురుగుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, 10వ తరగతి వార్షిక పరీక్షల సంసిద్ధత, అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ రానున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సిద్ధతను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. భోజనం నాణ్యతతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు. వంట గది, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుదిని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి 24(వుదయం):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రం లోని కేజీబీవీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి సూచనలతో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం 'బేటీ బచావో బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి జి. సి.డి.ఓ శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళ సాధికారత ఇన్ ఛార్జ్ కో ఆర్డినటర్ క్రిష్ణ మాట్లాడుతూ.. బాలిక కడుపులో ఉన్నప్పటి నుండి పుట్టి, పెరిగే వరకు వారికి సంక్షేమ శాఖ అండగా నిలుస్తుంది అని, బాలికలకు అంగన్వాడి సెంటర్ ల ద్వారా పౌష్టికాహారం అందించడం, ప్రీ స్కూల్ విద్యని అందించడం, పై చదువులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు తల్లితండ్రులు లేని పిల్లలకి మిషన్ వాత్సల్య ద్వారా నెలకి రూ.4,000లు, 70 మందికి అందించామని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098,181 గురించి, బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ పిల్లలలో ఏకాగ్రత, పోటీతత్వం, సమన్వయం పిల్లలలో తప్పకుండా ఉండాలని ఈ మూడు పిల్లలలో ఉంటే ఏదైనా సాధించగలరని తెలిపారు. జి. సి. డి. ఓ.శైలజ మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, వివక్షతకి బాలికలు గురైతే ప్రశ్నించాలని సూచించారు. అనంతరం సన్మానించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మహిళ సాధికారత సిబ్బంది మమత సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

*సర్పంచ్ దుంపల శ్రీదేవి శ్యామ్*

**పెద్దవంగర, జనవరి 24 (వుదయం :**



వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించి, విధిగా ఇంటికో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సర్పంచ్ దుంపల శ్రీదేవి శ్యాం అన్నారు. శనివారం మండలంలోని ఉప్పెరగూడెం గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. వృథాగా పోయే నీటిని ఒడిసిపట్టి భూమిలో ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి హేమలత, ఉపసర్పంచ్ చిదిమిల గోవర్ధన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సాంబయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు ముసుకు శోభన్, నాయకులు అశోక్, వేముల మణి తదితరులు పాల్గొన్నారు.

## 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

*జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.*

**రంగారెడ్డి జిల్లా జనవరి 24 (వుదయం) :**



భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రేపు (జనవరి 25, ఆదివారం) జిల్లా వ్యాప్తంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంతో పాటు, అన్ని అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాలు, మండల కార్యాలయాలు మరియు పోలింగ్ బూత్ స్థాయిలో నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమ ముఖ్యాంశాలు:అవగాహన ర్యాలీలు: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది.ఓటరు ప్రతిజ్ఞ: ప్రతి కార్యాలయంలో మరియు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుంది.కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డులు: ఇటీవల కొత్తగా ఓటరుగా నమోదైన యువతకు ఈ సందర్భంగా ఓటరు గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తారు.సీనియర్ ఓటర్లకు సన్మానం: ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములవుతున్న సీనియర్ సిటిజన్లను (వృద్ధ ఓటర్లను) గౌరవపూర్వకంగా సన్మానించడం జరుగుతుంది.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈ వేడుకల్లో ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# వనదేవతలను దర్శించుకున్న సిపి దంపతులు

**మేడారం, జనవరి 24 (వుదయం) :**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో శనివారం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు సీపీ దంపతులకు సత్కరించి అమ్మవార్ల పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ములుగు ఎస్పీ కేకన్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులతో జాతర బందోబస్త్ ఏర్పాట్లపై ముచ్చటించారు.

## ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

**హనుమకొండ, వుదయం:**



జాతీయ బాలికా దినోత్సవ సంధర్భంగా లింగ వివక్షత ను తగ్గించేందుకు, బాలురతో సమానంగా బాలికల నిష్పత్తి ని మెరుగు పరిచేందుకు, లింగ నిర్ధారణ నేరం అని తెలిసేందుకు గౌరవ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రత్యేకంగా రూపొంధించిన "సంక్షిప్త సందేశాన్ని" ఎస్ఎంఎస్ ద్వారా గర్భిణీ స్త్రీల మొబైల్ కు ఈ రోజు నుండి పంపించడం జరిగింది. ఈ రోజు 386 మంది 3 వ నెల నిండిన గర్భిణీ స్త్రీల కు ఈ సందేశం పంపించడం జరిగింది. "అలాగే గర్భిణీగా నమోదు చేసుకున్న దంపతులకు తప్పని సరిగా చేసుకోవలసిన 4 పరీక్షలు, లింగ వివక్షత తగ్గుతున్న బాలికల సంఖ్య, లింగ నిర్ధారణ చట్టం, ప్రభుత్వ ఆసుపత్రులో ప్రసవానికి సంబందించిన లేఖ ను కూడా రూపొందించడం జరిగింది." దీనిని సంబంధిత ఆరోగ్య సిబ్బంది దంపతుల గృహాన్ని సందర్శించి ఇవ్వడం జరుగుతుంది. సంక్షిప్త సందేశం (SMS) గర్భవతి అయిన మీకు శుభాకాంక్షలు "గర్భం దాల్చిన వెంటనే ఏఎన్ఎం వద్ద పేరు తప్పకుండా నమోదు చేసుకోవాలి" పుట్టబోయే బిడ్డ అమ్మాయా, అబ్బాయా అడగడం నేరం! PCPNDT( లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం) ప్రకారం అడిగిన వారికి చెప్పిన వారికి 3 సం. జైలు శిక్ష. 50000 వేల వరకు జరిమానా ఖాయం! లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు మీ దృష్టికి వస్తే 6300030940 కి తెలియ చేయండి" "ప్రసవం – ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలి. సాధారణ ప్రసవమే శ్రేయస్కరం తల్లి, బిడ్డ ఆరోగ్యానికి ఇది ఉత్తమం. ముహూర్తపు ప్రసవాలు వద్దు" జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు బాలికలు అన్ని రంగాల్లో బాలురకు దీటుగా రాణిస్తున్నారని, బాలికల పట్ల వివక్ష తగదని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం బ్రూణ హత్యలకు పాల్పడటం చట్ట రీత్యా నేరం అని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య గారు తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవ సంధర్భంగా గౌరవ హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశములకు అనుగుణంగా జిల్లా కేంద్రంలో, పిహెచ్సి లు, యూపిహెచ్సి లలో విస్తృతంగా అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞ లు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో, స్కాన్ సెంటర్ లలో లింగ వివక్షత గురించి దంపతులకు అవగాహన కలిగిస్తామని లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబోమని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.వైద్య ఆరోగ్యశాఖతో పాటు మహిళ శిశు సంక్షేమ శాఖ ఇతర విభాగాలతో క్షేత్ర స్థాయి లో 30 వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండ, పరకాల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రు లలో పుట్టిన అమ్మాయిలకు వారికి అవసరమైన వస్తువులు, డ్రెస్ లు, దోమ తెర బెడ్ తో కూడిన కిట్ ను కానుకగా అందించడంతో పాటు తల్లి దండ్రులను సత్కరించి అభినందన పత్రం అందించడం జరిగింది. ఈ సంధర్భంగా డిఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ డాక్టర్ విజయ లక్ష్మి, గర్భిణీ స్త్రీలు, వారి బంధువులకు అమ్మాయి అయిన అబ్బాయి అయిన సమానంగా ఆదరించాలని ఎలాంటి వివక్ష చూపించకూడదని పుట్ట బోయే బిడ్డ ఆడ, మగ అని అడిగిన, ప్రోత్సహించిన వారికి మరియు చెప్పిన డాక్టర్ కు 50000 వేల రూపాయల జరిమానా తో పాటు 3 సం. ల జైలు శిక్ష ఉంటుందని ఈ విషయాలు మీతోటి వారికి కూడా తెలియ చేయాలన్నారు. లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం నుండి గోపాల్ పూర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక ప్రజలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన చేసి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు సాధారణ ప్రసవలను ఎక్కువగా చేస్తూ, దంపతులకు లింగ నిర్ధారణ పై అవగాహన కలిగిస్తూ, బాలికల నిష్పత్తిని పెంచడం లో కృషి చేస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ ఎల్ రాధిక ను అంబేద్కర్ భవన్ లో బాలికా దినోత్సవ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి గారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయ లక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, డిటిసిఓ హిమ బిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభు దాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీన, డెమో వి అశోక్ రెడ్డి, ఎస్ఓ ప్రసన్న కుమార్, చంద్ర శేఖర్, శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

**హనుమకొండ టౌన్, వుదయం:**




జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ కూరపాటి హాస్పిటల్ నుండి ప్రారంభమై హనుమకొండ ప్రెస్ క్లబ్ వరకు సాగింది. ఈ ర్యాలీని ఐఎంఏ బాధ్యులు డా. మన్ మోహన్ రాజు ప్రారంభించారు.ర్యాలీ అనంతరం ప్రెస్ క్లబ్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. పల్లేపాడు దామోదర్ జ్యోతి ప్రజ్వలనతో ముద్దుబిడ్డ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న బేటీ బచావో జన్ ఆందోళన్ వ్యవస్థాపకులు డా. గణేష్ రాఖ్ మాట్లాడుతూ బాలికల సంరక్షణ, విద్య, సాధికారత పట్ల సమాజం బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డా. కూరపాటి రమేష్ మాట్లాడుతూ ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబాల్లో ఒక బాలికకు సుకన్య సమృద్ధి యోజన పథకం కింద నమోదు చేసి, ఒక నెల ప్రీమియాన్ని కూరపాటి ఫౌండేషన్ తరపున చెల్లిస్తామని ప్రకటించారు. అలాగే, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లి దండ్రులను సన్మానించారు.అనంతరం డా. రాధిక కూరపాటి మాట్లాడుతూ కూరపాటి హాస్పిటల్లో ఆడపిల్ల జన్మిస్తే పూర్తి హాస్పిటల్ చార్జీలు ఉచితంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ మండల పరశురాములు, డా. సంబమూర్తి (ఎన్ఎంఏ బాధ్యులు), కె. భారతి (అసిస్టెంట్ కమిషనర్ – కార్మిక శాఖ),డా. పారికి సుధాకర్ (సీడబ్ల్యూసీ మెంబర్),డా. సీతారాములు (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్), డా. సంధ్యారాణి (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్),రాణి (ఐసిడిఎస్ సూపర్వైజర్), రజిత రాణి (డీఎంసీ – మేప్మా) హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం బాలికల రక్షణ, గౌరవం, సాధికారత కోసం సమాజం అంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిస్తూ విజయవంతంగా ముగిసింది.

## రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే అరైవ్ అలైవ్ ఉద్దేశ్యం

**మహబూబాబాద్, వుదయం**



రోడ్డు ప్రమాదాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే అరైవ్ అలైవ్ ఉద్దేశంతో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో హెల్మెట్లు ధరించి నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్, ఎంఎల్సీ రవీందర్ రావు తో పాటు జిల్లా ఎస్పీ డా. శబరీష్, పోలీస్ అధికారులు, టీఎన్జీవో సంఘం ప్రతినిధులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారి తీస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.అనంతరం ఎంఎల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, గత 9 రోజులుగా జిల్లావ్యాప్తంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ 9 రోజుల కాలంలోరోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీలు, బైక్ ర్యాలీలు, పాఠశాలలు–కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, మార్కెట్లు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించామని చెప్పారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి "అరైవ్ అలైవ్" సందేశాన్ని ఆచరణలో పెట్టాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

## ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తాం పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, వుదయం :**



సమాజన రక్షణ కై 24x7 పనిచేయాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు పదిహేను రోజుల పాటు నిర్వహించిన పున:శ్చరణ శిక్షణ తరగతులు శనివారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధి గా పాల్గోని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమిషనర్ సిబ్బంది నిర్వహించిన పోలీస్ పరేడ్ ను తిలకించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడు నిరంతరం సాధన చేయడం ద్వారా విధుల్లో మరింత రాణించగలమని. పున:శ్చరణ శిక్షణ తరగతుల ద్వారా నేర్చుకున్నా అంశాలపై సిబ్బంది పట్టు సాధించాలని, ఈ శిక్షణలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులను అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ట్రైనీ ఐ. పీ. ఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, సురేంద్ర, అంతయ్య, ఆర్. ఐ లు సతీష్, చంద్రశేఖర్, శ్రీధర్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## భక్తులకు దారి తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు




**జయశంకర్ భూపాలపల్లి (వుదయం):**

మేడారంకు వెళ్లే భక్తులకు దారి తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మేడారం సమ్మక్క సారాలమ్మ జాతరకు వేళ్ళు భక్తుల కు మహాదేవపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ వారి సౌకర్యార్థం దారి తెలుపుట గురుంచి ఫ్లెక్సీలు ఏర్పాటు చెయ్యటం జరిగిందని తెలిపారు.

వాహనదారులు తమ వాహనాలను అతివేగంగా నడపకుండా అవగాహన కల్పిస్తూ రహదారులపై పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..



**పరకాల, వుదయం:**

పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురంలో ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన పంచగిరి భాస్కర్ కుటుంబ సభ్యులను టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ యాదవ్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా ఇద్దరి పిల్లల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి టి అర్ పి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తీర్మార్ మల్లన్న హామీ ఇచ్చారు అని, ఇద్దరి పిల్లల చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బాల్నే లక్ష్మీ, టిఆర్పి పరకాల మండల అధ్యక్షుడు అడప బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఆంధ్ర దినపత్రిక 2026 క్యాలెండరు ను ఆవిష్కరించిన ఏవన్ కాంట్రాక్ట్ గట్టు కృష్ణమూర్తి

**గద్వాల, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గట్టు మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి నివాసంలో శనివారం రోజు విజన్ ఆంధ్రదినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండరు ను ఏవన్ కాంట్రాక్ట్ గట్టు కృష్ణమూర్తిచేతులమీద ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్బంగా విజన్ ఆంధ్ర దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎప్పటి వార్తలు అప్పుడు అందిస్తూ పత్రిక రంగంలో విజన్ ఆంధ్రచురుకైనా పాత్ర వహిస్తుందని,ప్రభుత్వం సంబంధించిన వార్తలు క్షణాల్లో అందరికి అందిస్తూ అందరి మన్ననలను పొందింది అని అన్నారు,పక్షపాతా ధోరణి లేకుండా అటు ప్రజలకు, ప్రభుత్వనికి సమాచారం అందిస్తుంది అన్నారు.ఈ ఏడాదిలో కూడా విజన్ ఆంధ్ర పత్రిక ఇదే చూపుతో సమాజానికి ఉపయోగ పడే కథనాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర రిపోర్టర్ పి నర్సింలు రిటైర్మెంట్ ఎంఈఓ సత్యనారాయణ కురువపల్లె సర్పంచ్ భర్త తిరుపతి స్వతంత్ర టీవీ రిపోర్టర్ కే రవికుమార్ వంటివి రిపోర్టర్ వి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ.. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్

**వెల్దండ వుదయం**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్‌పేషెంట్ వార్డు సహా ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని ఆదేశించారు.అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందిస్తున్న వైద్య సేవల అమలు తీరుపై ఆరా తీశారు. రోగులకు వైద్యం సక్రమంగా అందుతున్నదీ, అవసరమైన సదుపాయాలు ఉన్నాయా అనే విషయాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన నూతనంగా నిర్మిస్తున్న భవనాలను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించి వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ డీఎంహెచ్వోను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాడని ప్రభుత్వాసుపత్రి వైద్యుల ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఇతర వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సరస్వతి పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు**

వసంత పంచమి పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్ లో బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతి దేవి పూజ కార్యక్రమంలో పటాన్చెరువు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టించాయి. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు షకీల్, రామ్మోహన్, ఉత్సవ కమిటీ సభ్యులు రవి, చటర్జీ, మండల్, తదితరులు పాల్గొన్నారు.

## మిల్క్ బ్యాంక్ కు ఆరు బ్రెస్ట్ పంపులు డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య

**హనుమకొండ, వుదయం :**



ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉన్న మిల్క్ బ్యాంక్ కు 6 బ్రెస్ట్ పంపులను అందించడం అభినందనీయమని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య తెలిపారు. తల్లుల నుండి పాలను ( దొనోర్స్ మిల్క్) సేకరించడానికి ఈ బెస్ట్ పంపులు చాలా ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు. సేకరించిన పాలను ప్రసూతి ఆసుపత్రిలో అవసరమున్న వారికి వినియోగించడంతో పాటు శిశు గృహ కు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బ్రెస్ట్ పంపులను అందించిన ఎన్. విజయేందర్ రెడ్డి ని అభినంధించారు. ఈ కార్యక్రమంలో జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, పిల్లల వైద్య నిపుణులుడాక్టర్ మానస, డాక్టర్ సుబాష్, ఎన్. విజయేందర్ రెడ్డి, అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, డిటిసిఓ హిమ బిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభు దాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీన, డెమో వి అశోక్ రెడ్డి, మిల్క బ్యాంక్ మేనేజర్కనిష్క, ఎస్ఓ ప్రసన్న కుమార్, చంద్ర శేఖర్, శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**మహబూబాబాద్, వుదయం:**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ హాజరయ్యారు. అలాగే మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ .భూక్య మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ , మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు భుక్యా ఉమా మురళి, మాజీ డీసీసీ భరత్ చంద్ర రెడ్డి తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ బలంగా పోటీ చేయాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## మినీ మేడారం పనులను పరిశీలించిన బిజెపి నాయకులు

**పరకాల, వుదయం:**

పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని మినీ మేడారం గా పిలువబడే అగ్రంపహాడ్ జాతరకు బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మరియు బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు దర్శించుకునేటువంటి ఈ జాతరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం అనంతరం అసంపూర్తిగా నిర్మించినటువంటి మరుగుదొడ్లను పరిశీలించి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు మరియు స్నాన ఘట్టాలు మరియు మరుగుదొడ్లు,నీటి వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది మరియు జాతర చుట్టూ ఉన్నటువంటి వ్యవసాయ భూములను భక్తుల సౌకర్యార్థం రైతులకు పరిహారం ఇప్పించి జాతరకు వినియోగించుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్,చౌల్లపల్లి సర్పంచ్ మోరే రాజేశ్వరరావు మాజీ సర్పంచ్ గుల్లపెల్లి వెంకన్న మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం బలవంతుల రాజు మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ఉపాధ్యక్షులు పూజారి రవి పీసాల సాంబయ్య వజ్ర రవికుమార్ కోశాధికారి జక్కుల మహేందర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మాటేటి మహేందర్ బలభద్ర దినేష్ ఆవుల వెంకన్న,బొరిగం వీరన్న,యాదగిరి,సుమన్, నాగరాజు రమేష్ యాద కుమార్ మాచర్ల స్వామి బలబద్ర సాయిరాం వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల కేంద్రంలో 151 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రులు

**మహబూబాబాద్, వుదయం**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో 151 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క,వాకిటి శ్రీహరి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ , మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, రాష్ట్ర రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్,కేసముద్రం మండల కేంద్రంలో 23 కోట్ల రూపాయలతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రులు.61.86 లక్షల రూపాయల తో కేసముద్రం మున్సిపాలిటీ లో రోడ్లు ,డ్రైనేజీ ఇతర వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.4 కోట్ల రూపాయలతో కేసముద్రం మండల కేంద్రంలో బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన.60 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన.2 కోట్ల రూపాయలతో సేవలాల్ సంత్ బంజారా భవన నిర్మాణానికి శంకుస్థాపన..గీతా వృత్తిదారులకు 53.40 లక్షల విలువైన కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ.–రోడ్ సేఫ్టీ క్లబ్ లోగో ను ఆవిష్కరించిన మంత్రులు.–మంత్రి పొన్నం ప్రభాకర్ కామెంట్స్.కేసముద్రం లో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి వేం నరేందర్ రెడ్డి అభినందించి సత్కరిస్తున్న.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం..ఇప్పుడు నియోజకవర్గంకి 3500 ఇందిరమ్మ ఇళ్లు..గిరిజన ప్రాంతాల్లో మరో వెయ్యి అదనంగా ఇచ్చాం అన్నారు.8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం.మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. రెండు ఏళ్లలో 9 వేల కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది.200 యూనిట్ల ఉచిత విద్యుత్.500 కి గ్యాస్ అందిస్తున్నాం.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడం జరుగుతుంది.ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక కార్యక్రమాలు అందిస్తున్నాం.. కొన్ని హామీలు ఉన్నాయి.. రాబోయే రోజుల్లో అమలు చేస్తాం.కేసముద్రం బస్ స్టేషన్ ల్యాండ్ కోర్టు కేసుల్లో ఉండే దానిని పరిష్కరించుకొని ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం.కేసముద్రంలో వందల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి..విద్యా, వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక పథకాలు అమలు అవుతున్నాయి.గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది.గీతా వృత్తిదారులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నాం.ప్రభుత్వం మీ గౌరవాన్ని పెంచే విధంగా సంక్షేమం కార్యక్రమాలు చేస్తుంది..

## బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన చీమల కృష్ణ

**బయ్యారం, వుదయం**



బయ్యారం మండలంలో నామలపాడు పంచాయతీ పరిధిలోని ఐదో వార్డ్ సభ్యులు చీమల కృష్ణ శుక్రవారం బిజెపి పార్టీ మండల కార్యదర్శులు ఊరికే రాంమూర్తి,తుమ్మల శ్రీనివాస్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరినట్లు పత్రికా ప్రకటన ఇచ్చారు.శనివారం రోజున కాంగ్రెస్ నాయకులు జారీ సూర్నపాక వెంకన్న,జార సాగర్,ఎల్లబోయిన జంపన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. శుక్రవారం బిజెపి పార్టీలోకి నన్ను బలవంతంగా నాకు తెలియకుండానే చేర్పించారని అన్నాడు. చీమల కృష్ణ ఇలా రోజుకో పార్టీ మారుతుండడంతో రేపు ఏ పార్టీ లో చేరుతాడో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మహిళా బిల్డింగ్ నిర్మాణం కోసం సర్పంచ్ కి వినతిపత్రం

**ఖానాపురం, వుదయం:**



మండలంలోని రాగంపేట గ్రామంలోని మహిళా సంఘాలకు నూతన భవన నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజుకు మహిళా సంఘాల వివో సిఏలు సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహిళా సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సంఘాలకు నూతన భవన నిర్మాణం కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నూతన భవన నిర్మాణం మంజూరు అయ్యే విధంగా చేస్తానని మహిళా సంఘాల సభ్యులకు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొడ్డటి రాంబాబు, వాంకుడోతు వెంకటేష్, ఏపూరి శోభారాణి, కుందనపెల్లి జానయ్య, తడుగుల యాకమ్మ, మహిళా సంఘం సీఏ రజిత, సంఘాల సభ్యులు సుభద్ర, కళ్యాణి, యాకలక్ష్మి, ఎల్లమ్మ, కౌసల్యా, బాలమ్మ, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతి

### మృతదేహంపై పూలమాల వేసిన మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్

**ఖానాపురం, జనవరి 24 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కత్తల వెంకటయ్య(80) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామి నాయక్ మృతదేహాన్ని సందర్శించి మృతదేవంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంతిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కుమార్, కార్యదర్శి సత్యం, నాయకులు ఆరెల్లి రామచందర్ రావు, కత్తల వెంకటేశ్వర్ రావు, అడ్డూరి మోహన్రావు, కత్తల సంపత్ రావు తదితరు పాల్గున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష



**భీమదేవరపల్లి, వుదయం:**

భీమదేవరపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ మాచర్ల కుమారస్వామి అధ్యక్షతన ఎంపిడిఓ వీరేశం గారు ముఖ్యఅతిథిగా భీమదేవరపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చి మొదలుపెట్టని లబ్ధిదారులను పిలిపించి త్వరలో మొదలు పెట్టాలని సూచించడం జరిగినది. తాపీ మేస్త్రీలను పిలిపించి మొదలు పెట్టినటువంటి ఇళ్లని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జనార్ధన్, ఉప సర్పంచ్ ఐలయ్య, సెక్రటరీ రాజు, వార్డు సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ




**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ అన్నారు శనివారం కాటారంలోని ఎస్డిపిఓ, కార్యాలయంలో డి.ఎస్.పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు లు వాలంటరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైట్, వారి సహకారంతో కాటారం సబ్ డివిజన్ లోని గ్రామాలలో ఉన్న ప్రజలకు సైబర్ క్రైమ్ మరియు డిజిటల్ అరెస్ట్ లకు సంబందించిన అవగాహన కల్పించడానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరిచారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సూర్యనారాయణ మట్లాడుతూ మొబైల్స్ వినియోగదారులు అనుమానస్పద కాల్స్ కు ఓటీపీలు చెప్పకూడదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సైబర్ బారిన పడినవారు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు.ఈ పోస్టర్లు మరియు కరపత్రాలను పోలీస్ మరియు వాలెంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలమెంట్ వారు ప్రజలకి పంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలెంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలమెంట్, సిఎఫ్ ఎల్ కౌన్సిలర్లు రాజేష్, శ్రీనివాస్, సురేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో సహాయక వంట మనిషి కోసం దరఖాస్తులు



**ఖానాపురం, వుదయం:**

మండలంలోని బుధరావుపేట మోడల్ పాఠశాలలో సహాయక వంట మనిషి కోసం అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి ఎం చరణ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ అనుమతితో మోడల్ పాఠశాల వసతి గృహంలో ఖాళీగా ఉన్న సహాయక వంట మనిషి కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలుపుతూ, ఏడవ తరగతి పాసై 18 నుంచి 45 సంవత్సరాల వయసుగల మహిళలకు మాత్రమే అవకాశం ఉన్నట్లు తెలుపుతూ, 25 నుంచి 27వ తేదీ వరకు మోడల్ స్కూల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలుపుతూ, 28వ ఉదయం 10 గంటలకు తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న మహిళలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.

## ఆలయంలో చోరీలు జరగకుండా సీసీ కెమెరాల ఏర్పాటు



**ఖానాపురం, వుదయం:** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని గతంలో జరిగిన చోరీలు మరల పునరావృతం కాకుండా ఉండేందుకోసమే దాతల సహాయ సహకారంతో ఏ వన్ నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ శాశ్వత చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దాతలు గోనిగుంట్ల పెద్దారావు, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, మల్లంపాటి శ్రీధర్, చెలసాని వరప్రసాదరావు, చెలసాని కోటేశ్వర్ రావు, కొంతం వెంకట్ రెడ్డి, గోగినేని ప్రసాదరావులకు ఆలయ కమిటీ తరపున గ్రామస్తుల తరపున భక్తుల తరపున ఆలయ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ బాలిక దినోత్సవం

**ధర్మసాగర్ వుదయం**



ఈరోజు ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ బాలికల దినోత్సవాన్ని సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ బి అరుణ, పల్లె ధావఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ అలేఖ్య, సూపర్వైజర్లు కె.రామ్మోహన్రావు, కె.సులోచన,యం.ప్రసన్నకుమారి, ఆయుష్ ఫార్మసిస్ట్ కె. శ్రీకాంత్ మరియు రఘవేందర్, ఏఎన్ఎం విజయ, ఆశాలు మరియు రోహిణి నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం కావాలనే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోంది

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం కావాలనే నిర్వీర్యం చేస్తోందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆరోపించారు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి, అక్కడ పని చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనిదినాలు తగ్గడం, వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం వల్ల తాము ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు నాయకులకు విన్నవించారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు కూలీలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం కావాలనే నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కూలీలకు పనిదినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం చేయడం ద్వారా గ్రామీణ కుటుంబాలను ఆర్థికంగా నలిపేస్తోందని మండిపడ్డారు.గ్రామీణ కూలీలకు వెంటనే ఏడాదికి 100 రోజుల పని హక్కు కల్పించాలి అని సకాలంలో పూర్తి వేతనాలు చెల్లించాలి. ఉపాధి హామీ పనులపై పంచాయతీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలనీ కాంట్రాక్టర్ల రహిత ఉపాధి హామీ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామీణ కూలీల హక్కులను కాపాడుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ వమన్ రావు, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అస్రార్, నాయకులు చక్రమ్, హరీష్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో శారీరక దృఢత్వం మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చు

**జయశంకర్ భూపాలపల్లి వుదయం:**



వ్యాయామంతో శారీరక దృఢత్వం మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చు అని జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన ఛాంపియన్ జిమ్ సెంటర్‌ను శనివారం జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యువత ముఖ్యంగా విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలు మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడంలో వ్యాయామానికి కీలక పాత్ర ఉందని, క్రీడలు మరియు ఫిట్‌నెస్ ద్వారా యువత సరైన దిశలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఇలాంటి జిమ్ సెంటర్లు యువతను సానుకూల మార్గంలో నడిపించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.అలాగే, పోలీస్ నోటిఫికేషన్లు విడుదలవుతున్న నేపథ్యంలో పోలీస్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులకు జిమ్, క్రీడల ద్వారా శారీరకంగా మరియు మానసికంగా సిద్ధమవడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

# రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి వుదయం:**

### రాష్ట్ర వ్యవసాయ చేనేత సహకార జౌళి మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలం పాత విస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాలు పామాయిల్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో పామాయిల్ సాగు జరగడం లేదని పేర్కొన్నారు. రైతులను ప్రోత్సహిస్తూ పామాయిల్ సాగు విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పామాయిల్ పంటను నిక్కచ్చిగా మద్దతు ధర లభిస్తుందని ఇప్పటికే టన్నుకు రూ.20వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు సాగు చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. పామాయిల్ సాగుకు ఎకరానికి సంవత్సరానికి రూ.51 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు.ప్రైవేట్ కంపెనీలు లక్ష్యాల మేరకు పనిచేయాలని, నిర్దేశిత లక్ష్యాలు నెరవేర్చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతాంగానికి ఇప్పటివరకు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతులకు 3 వేల కోట్లు సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించినట్లు తెలిపారు. 16 వేల కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ అందిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ గోదాం నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళ స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు డా కడియం కావ్య మాట్లాడుతూ మార్కెట్ గోదాం నిర్మాణం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. తన ఎంపీ నిధుల ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలో రైల్వే లైన్, విద్యాలయాలు తదితర అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ కృషి చేస్తానని తెలిపారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు సరైన మార్కెట్ ధరలు లభించని పక్షంలో పంట నిల్వ చేసుకునే సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు. మెయిన్ రోడ్ నుండి గోదాము వరకు రహదారి సౌకర్యం కల్పించేందుకు 2 కోట్ల 50 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్‌తో పాటు మిర్చి పరిశోధన కేంద్రం, అదనపు సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు వరి, మిర్చి, పత్తి అధికంగా సాగు చేస్తుంటారని తెలిపారు. చిట్యాల, జడల్ పేటలో అదనపు గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. బుద్ధారం ప్రాంతంలో కూడా 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల పక్షాన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఈ ప్రాంత రైతులకు మార్కెట్ గోదాం నిర్మాణం వల్ల పంట నిల్వ, విక్రయ సౌకర్యాలు మెరుగవుతాయని, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, డీఆర్డీఓ బాలకృష్ణ, డిఏఓ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎంఆర్ఓ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది

**జయశంకర్ భూపాలపల్లి వుదయం:**



పేదవారికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ కూడలి లో 6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ళ అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాలు లో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ, వడ్డీలేని రుణాలు, చేనేత రుణాలు మాఫీ ఉత్తర్వులను అందచేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల పాటు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేశామని, చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణేనని, రూ.13 వేల కోట్లతో ఈ పథకం అమలవుతోందన్నారు. రైతులకు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తూ ఇప్పటివరకు రూ.3,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని నిక్కచ్చిగా చెల్లిస్తున్నారని అభినందించారు.పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డా కడియం కావ్య మాట్లాడుతూ, గోదాములకు శంకుస్థాపన చేయడం సంతోషకరమని, రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ప్రభుత్వం గోదాములు మంజూరు చేసిందన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి రోడ్లు, రైల్వే, ఆలయాలు, విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30వార్డుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 కోట్లతో శంకుస్థాపన చేశామని, భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు రూ.500 కోట్లు, భూపాలపల్లి నుండి గుడెప్పాడు వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.664 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. విద్యాభివృద్ధి కోసం రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులు మరణించిన మాదాసి నిర్మల కుటుంబానికి ఆర్థిక సహాయం



**ధర్మసాగర్, వుదయం**

ఈరోజు ఎలుకుర్తి గ్రామం లో పదిరోజుల క్రితం మాదాసి నిర్మల స్వర్గస్తులైనందున బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలిపాక సురేష్ అధ్యక్షతన బిఆర్ఎస్ నాయకుడు గుండవరం మాధవ్ రావు ఆర్థిక సహాయం గా 50 kg బియ్యము ఇవ్వడం జరిగింది.

ఇంధులో భాగం గా కాంటెస్ట్ సర్పంచ్ బేరే దేవేందర్, బిఆర్ఎస్ వార్డు మెంబర్లు, బెరె రూప కోటి, మాదాసి స్వాతి, ప్రశాంత్, నాయకులు మాచర్ల రాజమ్మ, మాచర్ల ఐలయ్య, ధర్మసాగర్ మండల అధికార ప్రతినిధి బెరె మధుకర్ ఇంద కృష్ణ మేడి జనార్ధన్, మేడి రమేష్, మాదాసి నవీన్‌బాబు, కొలిపాక రజినికాంత్, చిలుక కిరణ్ మేడి రాములు, కనకం అనిల్, మాదాసి ప్రవీణ్ మెడి ఉప్పలయ్య యువకులు మేడి వంశీ కొలిపాక సన్నీ, కనకం హరీష్, కోలిపాక మున్నా, మేడి అన్వేష్, ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

## 20వేల క్యాష్ బహుమతి పొందిన సంవౌశిత

**హనుమకొండ టౌన్, వుదయం:**



రాష్ట్రవ్యాప్తంగా సద్గురు శ్రీ శివానంద నృత్య మాల సంస్థ వాళ్ళు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జనవరి 19 2026 రోజున నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో (హనుమకొండ చర్చ్ కాంపౌండ్) చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థిని సంవౌశిత మొదటి స్థానంలో నిలిచి 20వేల రూపాయల క్యాష్ బహుమతిని గెలుచుకుంది. అంతర్జాతీయ స్థాయిలో భూటాన్ లో భూటాన్ కల్చరల్ టూర్ వారు నిర్వహించిన కూచిపూడి నృత్యంలో కూడా బహుమతి గెలుచుకుంది. అంతేకాకుండా అండమాన్ నికోబార్ లో కూడా నిర్వహించిన నృత్య ప్రదర్శనలో బెస్ట్ పెర్ఫార్మర్ గా నిలిచింది. ఇంతటి ప్రతిభ కనబరిచిన సంవౌశిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు మధ్యాస్ రెడ్డి తను భవిష్యత్తులో మంచి నృత్య కారిణి అవుతుందని ప్రశంసించారు. పాఠశాల డైరెక్టర్ గోపు సునీత రెడ్డి కూడా విద్యార్థినిని అభినందించారు.

## రిపబ్లిక్ డే వేడుకలకు ప్రత్యేక అతిథిగా విద్యార్థిని శివాని

**హనుమకొండ, వుదయం:**



జనవరి 26 వ తేది, కర్తవ్య పథ్, న్యూ ఢిల్లీ లో జరుగబోయే రిపబ్లిక్ డే వేడుకలు వీక్షించేందుకు, పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండలో బిఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎ. శివాని " 100 బెస్ట్" మై భారత్ వాలంటీర్స్" లో ఎంపికై, ప్రత్యేక అతిథిగా పాల్గొనే అవకాశం లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారులు ఇ. కవిత మరియు రామా రత్నమాల, డా. వి. మమత ఆ విద్యార్థికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి, అభినందించారు. న్యూఢిల్లీలో జరిగే వేడుకలను చూసేందుకు ఎ. శివాని జనవరి 22వ తేదీన కాజీపేట నుండి బయలుదేరి ఢిల్లీ వెళ్తుందని, తనతోపాటు ఆమె తండ్రి సతీష్ కు కూడా ఈ వేడుకలలో పాల్గొనే అవకాశం లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. డా. బి. చంద్రమౌళి తెలియచేశారు. శివానిని కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధన, బోధన ఇతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

**జయశంకర్ భూపాలపల్లి వుదయం:**




బొమ్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వెన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు శనివారం మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డీటీఎఫ్ మహాదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా గ్రామ సర్పంచ్ చీర్ల చంద్రశేఖర్ రెడ్డి, దాత సురేందర్ రెడ్డి అభినందించారు. ఎమ్ఈఓ పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ, సురేందర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని, మరింత మంది ముందుకువచ్చి విద్యాభివృద్ధికి చేయూత నివ్వాలని కోరారు. డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మడక మధు మాట్లాడుతూ, విద్యార్థులే దేశానికి భవి ష్యత్తు వారి అభివృద్ధికి మేము కృషి చేస్తాము. సురేందర్ రెడ్డి సహకారానికి ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీటీఫ్ జనరల్ సెక్రటరీ సారంగపాణి, స్టేట్ కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు నిరంజన్, గ్రామ పెద్దలు మడక బాపు రెడ్డి, యువత దేవేందర్, పృథ్వీ,సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని వినతి

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ కి చెందిన 3వార్డ్ మెంబర్ కుమ్మరి దుర్గ భవాని శనివారం మహాదేవపూర్ ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఎడపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలోని 3వ వార్డ్ లోని పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు గత కొన్ని సంవత్సరాలుగా నాళీ లేకపోవడం వల్ల వార్డ్లోని ప్రజలు వల్లతీవ్రఇబ్బందులకు గురవుతున్నారు.

# చక్కని ఆరోగ్యం

## అందమైన గోళ్లకు ఈ ఆహారం..

చేతులూ, కాళ్లూ... వేళ్లూ, గోళ్లూ అందంగా కనిపించాలని బోలెడన్ని డబ్బులు ఖర్చుపెట్టి మేనిక్యూర్, పెడిక్యూర్ చికిత్సలు చేయిస్తాం. కానీ, కొన్నాళ్ల తర్వాత మామూలే. ఎందుకంటే దీనికి పరిష్కారంగా కేవలం పైపై మెరుగులకు ప్రాధాన్యం ఇస్తే సరిపోదంటున్నారు నిపుణులు. ఆహారపరంగా కొన్ని మార్పులూ చేసుకోవాలని సూచిస్తున్నారు. గోళ్లు ప్రధానంగా కెరటిన్ అనే ప్రొటీన్‌తో తయారవుతాయి. అయితే, ఇది బలంగా, నాణ్యంగా ఉత్పత్తి అవ్వాలంటే బయోటిన్(విటమిన్ బి7), ప్రొటీన్, జింక్, ఐరన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ సి వంటి పోషకాలు అవసరం. ఇవి లోపిస్తే గోళ్లు పెళుసుగా మారతాయి. నెమ్మదిగా పెరుగుతాయి. ఈ సమస్యను అధిగమించడానికి గుడ్లు, చికెన్, పెరుగు, పాల ఉత్పత్తులు, నట్స్, సీడ్స్, బీన్స్, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, బెర్రీస్, చిలగడదుంప వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవాలి. వీటితోపాటు జింక్ కూడా అవసరమే... ఇది కెరటిన్ నిర్మాణంలో కీలక ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తుంది. ఇది ప్రొటీన్ నిర్మాణంలోనూ కీలకం. ఈ పోషకం తగ్గితే గోళ్లు నెమ్మదిగా పెరుగుతాయి. తెల్ల మచ్చలు ఏర్పడతాయి. అలాకాకుండా ఉండాలంటే... గుడ్లు, సీఫుడ్, చికెన్, పాల ఉత్పత్తులు, చిక్కుళ్లు, గింజలు, తృణధాన్యాలు తగిన మోతాదులో తీసుకోవాలి. అలానే, వీటన్నింటితోపాటు విటమిన్ సి, ఒమేగా త్రీ, విటమిన్ డి, కాల్షియం వంటివీ కావాలి. ఇందుకోసం సమతులాహారానికి ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు తగినన్ని నీళ్లు మంచి నిద్ర ఉంటే సరిపోతుంది.



## మధుమేహానికీ డ్యాష్ ఆహార పద్ధతి!




అధిక రక్తపోటును తగ్గించుకోవటానికి డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్‌టెన్షన్ (డ్యాష్) ఆహార పద్ధతిని చాలాకాలంగా అనుసరిస్తున్నారు. ఇది మధుమేహుల్లో గ్లూకోజు మోతాదులు అదుపులో ఉండటానికీ తోడ్పడుతున్నట్టు తాజాగా బయటపడింది. కాకపోతే డ్యాష్ పద్ధతిని స్వల్పంగా మార్చటం గమనార్హం. డ్యాష్ అనేది సరళమైన ఆహార పద్ధతి. ఇందులో పండ్లు, కూరగాయలు, తవుడుతో కూడిన ధాన్యాలు, వెన్న తీసిన పాలు, పప్పులు, గింజ పలుకులు. మాంసాహారులకైతే చికెన్, చేపల వంటి వాటికి ప్రాధాన్యమిస్తారు. అదే సమయంలో ఉప్పు పరిమితం చేసుకోవటం చాలా ముఖ్యం. ఏ విధంగా చూసినా ఉప్పు రోజుకు 2,300 మి.గ్రా. కన్నా మించనీయొద్దు. 1,500 మి.గ్రా. మించకపోతే ఇంకా ఉత్తమం. అలాగే మాంసం, మిఠాయిలు, చక్కెర, తీపి పానీయాలు, ఆహార ఉత్పత్తులు (చక్కెర, ఉప్పు, కొవ్వు కలిపి తయారుచేసేవి) తగ్గించుకోవాలి. ఈ డ్యాష్ పద్ధతి రక్తపోటును తగ్గించటం ద్వారా గుండె ఆరోగ్యం మెరుగవటానికి తోడ్పడుతున్నట్టు చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే మధుమేహం గలవారిలో రక్తంలో గ్లూకోజు మోతాదుల మీద ఎలాంటి ప్రభావం చూపుతుందనేది స్పష్టంగా తెలియరాలేదు. అందుకే కొత్త అధ్యయనంలో దీనిపై దృష్టి సారించారు. రక్తపోటును సమర్థంగా తగ్గిస్తున్నందున డ్యాష్ పద్ధతిని మధుమేహం, ఇతర సమస్యలు గలవారికీ తరచూ సూచిస్తుంటారు. అయితే గ్లూకోజు నియంత్రణ కోసం పరిశోధకులు డ్యాష్ పద్ధతిలో స్వల్పంగా మార్పులు చేశారు. తీపి పదార్థాలు, పిండితో కూడిన బంగాళాదుంపల వంటి వాటిని మరింతగా తగ్గించారు. దీనికి డ్యాష్4డీ అని పేరు పెట్టారు. కొందరు మధుమేహులను ఎంచుకొని ఐదు వారాల పాటు దీని ప్రభావాన్ని పరిశీలించారు. మామూలు ఆహారం తీసుకున్నవారితో పోలిస్తే డ్యాష్4డీ పద్ధతిని పాటించినవారిలో రక్తంలో గ్లూకోజు నిర్ణీత మోతాదుల్లో ఎక్కువసేపు స్థిరంగా ఉన్నట్టు గుర్తించారు. డ్యాష్ పద్ధతి రక్తంలో గ్లూకోజు మోతాదులను గణనీయంగా మెరుగుపరుస్తున్నట్టు ఒక నియంత్రిత అధ్యయనంలో తేలటం ఇదే తొలిసారని జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఎలిజబెత్ సెల్విన్ చెబుతున్నారు.

## 'డబుల్ చిన్' ఉందా? ఇంటి చిట్కాలతో ఉపశమనం!

అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది. ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.. డబుల్ చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. అధిక బరువు - అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం. వంశపారంపర్యంగా - డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు. వయసు పైబడడం - వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం.. గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులవడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట! డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది దృఢంగా మారే అవకాశం ఉంటుందట. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే. రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి.. ఈ మిశ్రమాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుందట. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌నూ క్రమంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుందట. అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.



## తేన్పులకు వీటితో చెక్!

నలుగురిలో ఉన్నప్పుడు పదే పదే తేన్పులొస్తుంటే ఇబ్బంది పడతాం.. అసౌకర్యానికి గురవుతాం. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కొన్ని ఇంటి చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గించడంలో అల్లం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉన్న ఔషధ గుణాలే దీనికి కారణం! రోజుకు ఒకటి లేదా రెండుసార్లు చిన్న అల్లం ముక్కను నమలడం వల్ల తేన్పుల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు. ఒక టేబుల్ స్పూన్ అల్లం ముక్కల్ని తీసుకొని నీటిలో వేసి ఓ పది నిమిషాల పాటు మరిగించాలి. ఈ మిశ్రమం గోరువెచ్చగా అయ్యేంత వరకు ఆగి, అందులో కొంచెం నిమ్మరసం లేదా తేనెను కలుపుకొని తీసుకోవాలి. ఇలా రోజుకు ఒకటి లేదా రెండుసార్లు చేస్తే తేన్పుల నుంచి ఉపశమనం పొందచ్చని నిపుణులు సూచిస్తున్నారు. తేన్పుల సమస్య నుంచి ఉపశమనం కలిగించడంలో బొప్పాయి కూడా కీలకపాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే 'పపైన్' అనే ఎంజైమ్ జీర్ణవ్యవస్థ, గ్యాస్ సంబంధిత సమస్యలను దూరం చేస్తుందట. పెరుగు తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణమై, కడుపుబ్బరం.. వంటి సమస్యలను దూరం చేసే మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేయడంలో పెరుగు సమర్థంగా పనిచేస్తుంది. ఈ క్రమం లోనే పెరుగుతో తేన్పుల సమస్యను కూడా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియ పనితీరు మెరుగుపడి, తేన్పులతో పాటు ఇతర పొట్ట సంబంధిత సమస్యలను కూడా నయం చేసుకోవచ్చంటున్నారు. భోజనం తర్వాత సోంపు గింజలను తీసుకోవడం చాలామందికి అలవాటే. దీనివల్ల తీసుకున్న ఆహారం త్వరగా, సులభంగా జీర్ణమవుతుంది. అయితే తేన్పుల సమస్యను తగ్గించడంలోనూ సోంపు ప్రభావవంతంగా పనిచేస్తుందని చెబుతున్నారు నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా జరిగి.. కడుపుబ్బరం, తేన్పులు వంటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందంటున్నారు నిపుణులు.



## ఆ ముప్పుని తగ్గించే ఆటలు!

కౌమార దశలోని బాలికలు శారీరక వ్యాయామం ఎక్కువగా చేయడం వల్ల వారి రొమ్ము కణజాలం ఆరోగ్యంగా ఉంటుందనీ, భవిష్యత్తులో బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుందనీ చెబుతోంది ఓ కొత్త పరిశోధన. కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనం 'బ్రెస్ట్ క్యాన్సర్ రీసర్చ్' జర్నల్‌లో ప్రచురితమైంది. రిక్రియేషనల్ ఫిజికల్ యాక్టివిటీ- ఆర్‌పీఏ బాలికల రొమ్ము కణజాలంలోని నీటిశాతంతో పాటు ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా తగ్గిస్తుందని గుర్తించారట. రొమ్ములో నీటిశాతం ఎక్కువగా ఉంటే బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని గత అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సమస్యకు దూరంగా ఉండాలంటే ఆటలు, నడక, డ్యాన్స్... ఇలా ఏ రూపంలో అయినా శరీరానికి శ్రమ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.



## అందుకే.. వీటికి దూరంగా..!

మధుమేహం ఉన్న వారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపుబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు. కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూడదంటున్నారు నిపుణులు. కృత్రిమ తీపి పదార్థాలు సహజసిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి క్యాలరీలు తగ్గించాలనుకునేవారు.. సహజంగా లభించే ప్రత్యామ్నాయ పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటున్నారు నిపుణులు. అలాగే ప్రత్యేకించి మధుమేహ రోగులు కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.



## నీరు తాగండి.. రక్తపోటు తగ్గించుకోండి

అధిక రక్తపోటును తగ్గించుకోవాలని అనుకుంటున్నారా? అయితే తగినంత నీరు తాగటం అలవాటు చేసుకోండి. రక్తంలో సోడియం మోతాదులు నార్మల్‌లో గరిష్ఠ స్థాయికి దగ్గరలో ఉండటానికీ అధిక రక్తపోటు, గుండె వైఫల్యం ముప్పులు పెరగటానికీ సంబంధం ఉంటున్నట్టు ఇజ్రాయెల్‌లోని బార్-ఇలాన్ యూనివర్సిటీ హెచ్చరిస్తోంది. పరిశోధకులు నాలుగు లక్షలకు పైగా మంది ఆరోగ్య వివరాలను సమీక్షించి ఈ విషయాన్ని గుర్తించారు. తగినంత నీరు తాగితే సహజంగానే సోడియం సాంద్రత తగ్గుతుంది. దీన్ని చిన్న విషయంగా భావించటం తగదని, ఇది దీర్ఘకాల గుండెజబ్బుల నివారణకు సమర్థమైన మార్గమని చెబుతున్నారు. రక్తంలో సోడియం మోతాదులు 135-146 ఎంఎంఓఎల్/ఎల్ ఉండటం నార్మల్‌గా భావిస్తారు. ఇవి పైస్థాయికి చేరుకోకముందే ముప్పులు పెరుగుతుండటం గమనించదగ్గ విషయం. సోడియం మోతాదులు 140 నుంచి 146 ఎంఎంఓఎల్/ఎల్ ఉన్నవారికి అధిక రక్తపోటు, గుండె వైఫల్యం తలెత్తే అవకాశం పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. వయసు, లింగ భేదం, శరీర ఎత్తు బరువు నిష్పత్తి, పొగ తాగే అలవాటు, పొటాషియం మోతాదుల వంటి వాటిని పక్కనపెట్టి చూసినా వీటి మధ్య సంబంధం కనిపిస్తుండటం విశేషం. సోడియం మోతాదులు 143 ఎంఎంఓఎల్/ఎల్ కన్నా మించగానే అధిక రక్తపోటు ముప్పు 29%, గుండె వైఫల్యం ముప్పు 20% పెరుగుతున్నట్టు తేలింది. ఒంట్లో నీటిశాతం తగ్గకుండా చూసుకోవటం చాలా కీలకమని ఇది తెలియజేస్తోందని పరిశోధకులు చెబుతున్నారు. దీర్ఘకాల జబ్బుల నివారణకిది తేలికైన, సమర్థ మార్గమని వివరిస్తున్నారు. ఎందుకంటే ఒంట్లో నీటిశాతం తగ్గితే రక్తంలో సోడియం మోతాదులూ పెరుగుతాయి. అందుకే అధిక రక్తపోటు, గుండెజబ్బుల ముప్పును అంచనా వేయటానికి రక్తంలో సోడియం మోతాదులను తెలిపే పరీక్ష చవకైన, తేలికైన మార్గంగానూ ఉపయోగపడగలదని పరిశోధకులు సూచిస్తున్నారు. మగవారు రోజుకు సుమారు 3.7 లీటర్లు, ఆడవారు 2.7 లీటర్ల నీరు తాగాలని ఆరోగ్య సంస్థలు సూచిస్తున్నాయి. అయితే ఆయా వ్యక్తుల ఆరోగ్యం, చేసే పనులు, వాతావరణాన్ని బట్టి నీటి అవసరం మారుతూ వస్తుంది.



## మీది జిడ్డు చర్మమా?

జిడ్డు చర్మతత్వంతో చాలామంది అసౌకర్యానికి గురవుతుంటారు. కానీ ఈ రకమైన చర్మతత్వం వల్ల కొన్ని ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా ఈ తరహా చర్మతత్వం ఉన్నవారు తమ చర్మాన్ని పొడిగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలోనే జిడ్డును తగ్గించే క్రీములు వాడడం, పౌడర్ సాయంతో చర్మం పొడిగా కనిపించేలా చేయడం.. వంటివి చేస్తుంటారు. కానీ, దీనివల్ల తమ సమస్యను వారు మరింత పెంచుకుంటున్నట్లే అంటున్నారు



నిపుణులు. ఈ క్రమంలో జిడ్డు చర్మతత్వం కలిగిన వారికి ఉండే కొన్ని అపోహలు, వాటి వెనకున్న వాస్తవాలేంటో తెలుసుకుందాం రండి.. 'అసలే చర్మం జిడ్డుగా ఉంది... దీనికి తోడు సన్‌స్క్రీన్ రాసుకుంటే ఇంకా జిడ్డుగా తయారవుతుంద'ని కొంతమంది సన్‌స్క్రీన్ రాసుకోవడం మానేస్తారు. కానీ ఇది సరికాదు. సన్‌స్క్రీన్ వాడకపోతే సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాల ప్రభావం నేరుగా చర్మంపై పడుతుంది. తద్వారా చర్మం నల్లబడడం, ముడతలు పడడం వంటి సమస్యలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసుకోవాలి. ఇది అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా అడ్డుగోడగా నిలుస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం ఉన్న వారిలో చాలామంది తమ చర్మం సహజసిద్ధమైన నూనెల్ని ఉత్పత్తి చేస్తున్నప్పుడు బయటి నుంచి మాయిశ్చరైజర్ అందించాల్సిన అవసరమేముందని అనుకుంటారు. కానీ ఇది పొరపాటు! ఎలాంటి చర్మానికైనా మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి. అయితే ఆయిలీ స్కిన్ ఉన్నవారు మాత్రం ఆయిల్ బేస్డ్ కాకుండా నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ని ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు.. ఇది అప్లై చేయడానికి ముందుగా టోనర్‌తో చర్మాన్ని శుభ్రపర్చుకుని ఆ తర్వాత మాయిశ్చరైజర్‌ని రాసుకోవాలి. దీనివల్ల చర్మానికి తగిన పోషణ అందడమే కాదు.. జిడ్డుగా కనిపించకుండానూ ఉంటుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మతత్వం ఉన్న వారు తమ చర్మం ఉత్పత్తి చేసే అధిక నూనెల్ని పౌడర్‌తో కవర్ చేసుకోవాలనుకుంటారు. అయితే దీనివల్ల సమస్యకు తాత్కాలిక పరిష్కారం దొరికినా.. ఈ పౌడర్ చర్మ రంధ్రాలను మూసేయడం వల్ల మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉంటుందట. ఫలితంగా చర్మం మరింత జిడ్డుగా మారుతుందట. అందుకే పౌడర్‌ని ఉపయోగించడం కంటే సహజమైన ఉత్పత్తులను ఉపయోగించి జిడ్డుదనాన్ని కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

## వృద్ధాప్యానికి ఔషధ కళ్లెం!

వృద్ధాప్య ఛాయలు త్వరగా ముంచుకురాకుండా చూడటానికి వ్యాయామం ఎంతగానో తోడ్పడుతుంది. మరి వ్యాయామం చేయలేనివారి పరిస్థితేంటి? ఓ మామూలు ఔషధ మూలకంతో వ్యాయామ ఫలితాలను పొందగలిగితే? చైనా పరిశోధకులు అలాంటి ఘనతే సాధించారు. శరీరమంతటా వృద్ధాప్యాన్ని అడ్డుకునే ప్రభావాలను వ్యాయామం ఎలా పుట్టిస్తుందో గుర్తించటమే కాదు, వాటిని అనుకరించగల మూలకాన్నీ కనుగొన్నారు. ఈ అధ్యయనంలో భాగంగా- విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, తీవ్ర వ్యాయామం చేస్తున్నప్పుడు ఒంట్లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా విశ్లేషించారు. ఇందులో కిడ్నీలు అదృశ్య కేంద్రంగా పనిచేస్తూ బిటేన్ అనే జీవక్రియ ద్రవ్యాన్ని శరీమంతటికీ సరఫరా చేస్తున్నట్టు తేలింది. ఒంట్లో సమతుల్యతను పునరుద్ధరించటానికి, రోగనిరోధక కణాలను ఉత్తేజితం చేయటానికి, వాపు ప్రక్రియను అదుపు చేయటానికి బీటేన్ తోడ్పడుతుండటం గమనార్హం. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే- దీర్ఘకాల వ్యాయామ ప్రయోజనాల్లో చాలా వాటిని బీటేన్ ఒక్కటే సాధిస్తుండటం. బీట్‌రూట్, పాలకూర వంటి వాటిల్లో బీటేన్ ఉంటుంది. శరీరమూ దీన్ని సొంతంగా తయారుచేసు కుంటుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నప్పుడు కిడ్నీలు దీన్ని పెద్దమొత్తంలో విడుదల చేసి, శరీరమంతటికీ వృద్ధాప్యాన్ని అడ్డుకునే సూచనలను పంపిస్తుండటం గమనార్హం. అందుకే దీన్ని ఎలుకలకు మందు రూపంలో ఇచ్చి పరిశీలించగా.. వ్యాయామంతో సమానమైన ఫలితాలు కనిపించటం విశేషం. వాపుప్రక్రియ తగ్గింది. జీవక్రియ, విషయగ్రహణ సామర్థ్యం ఇనుమడించాయి. బీటేన్ సురక్షితమైంది, సమర్థవంతమైంది కావటం వల్ల వ్యాయామం చేయలేనివారికిది ఉపయోగపడగలదని పరిశోధకులు చెబుతున్నారు.



# టెకీలూ.. భారత్‌కొచ్చేయండి



ఇతర దేశాల్లో పనిచేస్తున్న భారత వృత్తి నిపుణులు మాతృదేశానికి రావాలని, ఇక్కడి భారీ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జోహో సహ వ్యవస్థాపకుడు, చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ వెంబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయంగా వాణిజ్య, టారిఫ్, వీసా అనిశ్చితులు నెలకొన్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన అంతర్జాతీయ కంపెనీలు విస్తరణ నిమిత్తం మనదేశంలోనే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఏర్పాటు చేస్తున్నాయని గుర్తుచేశారు. 'భారత్‌లో నిపుణులకు మంచి అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుంది. మన విద్యా వ్యవస్థ, మౌలిక వసతులు, విధానాలు.. ఇలా అన్నీ కలిసి మనకు గొప్ప శక్తినిచ్చాయ'ని శ్రీధర్ పేర్కొన్నారు. హెచ్1బీ కొత్త వీసా ఫీజు భారీగా పెంచడంతో పాటు, మన ఉత్పత్తులపై అమెరికా విధించిన టారిఫ్‌లపై ప్రశ్నించగా.. భారత వృత్తి నిపుణులు ఇక్కడే పనిచేసి, ఇక్కడే పన్నులు కట్టాలని ఆయన సూచించారు. ప్రస్తుతానికి తమ సంస్థను పబ్లిక్ ఇష్యూకు తెచ్చే ఆలోచనేమీ లేదని శ్రీధర్ తెలిపారు. దేశీయ కంపెనీల కోసం ఎంటర్‌ప్రైజ్ రీసోర్స్ ప్లానింగ్ (ఈఆర్‌పీ) సొల్యూషన్‌ను ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. అంతర్జాతీయ ఈఆర్‌పీ సొల్యూషన్లకు ప్రత్యామ్నాయంగా జోహో ఈఆర్‌పీని తీసుకొచ్చినట్లు కంపెనీ సీఈఓ శైలేశ్ దవే పేర్కొన్నారు. అమెరికా ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్, మరో విడత భారీ లేఆఫ్‌లకు సిద్ధమవుతోందని వార్తలొస్తున్నాయి. 14,000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించే యత్నాల్లో సంస్థ ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం నుంచి ఈ ప్రక్రియను సంస్థ ప్రారంభించొచ్చనీ చెబుతున్నారు. 2025 అక్టోబరులోనూ ఇంతే స్థాయిలో సిబ్బంది కోతను సంస్థ విధించిన సంగతి విదితమే. తాజా ప్రతిపాదనతో కలిపి, ఈ కంపెనీ మొత్తం లేఆఫ్‌ల సంఖ్యను 30,000 వరకు తీసుకెళ్లొచ్చని ఆంగ్ల వార్తా సంస్థ 'రాయిటర్స్' తెలిపింది. సంస్థ 3 దశాబ్దాల చరిత్రలోనే ఇంతమందిని తొలగించడం ఇప్పుడే. ఈ విభాగాల్లో కోతలు: అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), రిటెయిల్ కార్యకలాపాలు, ప్రైమ్ వీడియో, మానవ వనరుల విభాగం (పీఎక్స్‌టీ) తదితరాల్లోని సిబ్బందిపై తాజా లేఆఫ్‌ల ప్రభావం పడొచ్చని ఈ అంశాలతో సంబంధమున్న వ్యక్తులను ఉటంకిస్తూ వార్తాసంస్థ పేర్కొంది. ఆర్థిక వ్యయాలు, ఏఐ (కృత్రిమమేధ) అమలు వల్ల సిబ్బంది కోతలు చేపట్టడంలేదని, కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగానే తమ చర్యలున్నాయని అక్టోబరు లేఆఫ్‌ల తర్వాత కంపెనీ సీఈఓ యాండీ జాస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఏజెంటిక్ ఏఐ నైపుణ్యాలకు అధిక గిరాకీ

ఏజెంటిక్ ఏఐ (కృత్రిమ మేధ), స్పెషలైజ్డ్ జెన్‌ఏఐ ఉద్యోగాలకు గిరాకీ గణనీయంగా పెరుగుతోంది. 'ఏటా ఈ కొలువుల సంఖ్య 35-40% పెరిగే అవకాశం ఉందని, అయితే ఆయా నైపుణ్యాలున్న అభ్యర్థుల కొరత 50% పైగా ఉంటుందని', అంతర్జాతీయ వర్క్‌ఫోర్స్ సొల్యూషన్ల సంస్థ క్వెస్‌కార్ప్ తాజా నివేదికలో వెల్లడించింది. కృత్రిమ మేధ అధునాతన రూపమే ఏజెంటిక్ ఏఐ. స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకోవడం, చర్యలు చేపట్టడంపై ఇది దృష్టి పెడుతుంది. ప్రస్తుతం సంస్థల నియామకాల్లో ఏజెంటిక్ ఏఐ కొలువులను కలుపుతున్నారు. జెన్ ఏఐ పైలట్‌ల నుంచి ఉత్పత్తి- గ్రేడ్ స్వయంప్రతిపత్తి పనులకు వ్యవస్థలు మారడం ఇందుకు దోహదం చేస్తోందని నివేదిక తెలిపింది. 'ఈజ్ ఇండియాస్ వర్క్‌ఫోర్స్ రెడీ ఫర్ ది ఏజెంటిక్ ఏఐ ఎరా?' పేరిట క్వెస్‌కార్ప్ ఈ నివేదిక వెలువరించింది. 28,000కు పైగా ఉద్యోగ పోస్టింగ్‌లను విశ్లేషించి, దీన్ని రూపొందించింది. 2024లో భారత ఏజెంటిక్ ఏఐ మార్కెట్ విలువ దాదాపు 276 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.2500 కోట్లు)గా ఉంది. 2030కు ఇది 3.5 బిలియన్ డాలర్ల (రూ.31,500 కోట్ల)కు చేరే అవకాశం ఉందని అంచనా. సీనియర్ ఆర్కిటెక్చర్, సేఫ్టీ స్థానాల్లో పనిచేస్తున్న వారి వేతనాలు 20- 28% వరకు పెరుగుతున్నాయి. అధునాతన ఏఐ కొలువుల్లో 30-35 శాతాన్ని అంతర్గత నియామకాల ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇందుకోసం 70- 75% జీసీసీలు, పెద్ద కంపెనీలు సొంతంగా ఏఐ శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాయి. మొత్తం అధునాతన ఏఐ నియామకాల్లో 15-20% మందికి 'ఇంటి నుంచే పని చేసే' సౌలభ్యాన్ని కంపెనీలు కల్పిస్తున్నాయి. ఏజెంటిక్ ఏఐ నియామకాల గిరాకీలో 54% గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాల (జీసీసీ) నుంచే వస్తోంది. జీసీసీ వ్యవస్థల్లో వస్తున్న మార్పులను ఇది సూచిస్తోంది. ఉత్పత్తులు, వినియోగదారు సేవలకు ఏజెంట్లను కలపడం ద్వారా, ఏజెంటిక్ ఏఐను 68% టెక్, ఎస్‌ఏఏఎస్ సంస్థలు అందిపుచ్చుకుంటున్నాయి. ఏజెంటిక్ ఏఐ నియామకాల్లో 70 శాతానికి పైగా మధ్య-స్థాయి సీనియర్ నిపుణులు ఉంటున్నారు. ప్రారంభ స్థాయి నియామకాల వాటా 20%. పరిపాలన, భద్రత, ప్రోడక్ట్ వ్యూహాల్లో నాయకత్వ పదవులు ఉంటున్నాయి. మూడేళ్ల క్రితం పెద్దగా గుర్తింపు లేని ఏఐ ఆర్కెస్ట్రేషన్ ఇంజినీర్లు, ఏజెంట్ బిహేవియర్ అనలిస్ట్‌లు, ఏజెంట్ సేఫ్టీ, గవర్నెన్స్ స్పెషలిస్ట్‌లు, వెక్టర్ డేటాబేస్ ఆర్కిటెక్ట్‌లు, ఏజెంట్ లైఫ్‌సైకిల్ మేనేజర్లు, ఏజెంటిక్ ఏఐ ప్రోడక్ట్ మేనేజర్లు లాంటి స్థానాలకు అధిక గిరాకీ ఉంది. ఏజెంటిక్ ఏఐ నియామకాల్లో 62% బెంగళూరు, హైదరాబాద్‌ల్లోనే జరుగుతున్నాయి. కోచి, కోయంబత్తూర్, జయపుర, అహ్మదాబాద్ వంటి ద్వితీయ శ్రేణినగరాల వాటా 10 శాతంగా ఉంది. పరిపాలన, విస్తరణ, వర్క్‌ఫ్లో నిర్వహణ కేంద్రాలుగా దిల్లీ-ఎన్‌సీఆర్, పుణె, చెన్నై విస్తరిస్తున్నాయి. టెక్నాలజీ నిపుణులకు ఏజెంటిక్ ఏఐ ఒక కొత్త నైపుణ్యమే కాదని, కెరీర్ కూడా అని క్వెస్‌కార్ప్ ఐటీ స్టాఫింగ్ సీఈఓ కపిల్ జోషి తెలిపారు.




## సాధారణ బీమా కంపెనీల్లో వేతన సవరణకు ప్రభుత్వ ఆమోదం

దిల్లీ: ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలతో పాటు నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)లోని ఉద్యోగుల వేతన సవరణ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), నాబార్డ్‌లో పదవీ విరమణ చేసిన వారికి పింఛను సవరణకూ అనుమతులు ఇచ్చింది. దీంతో మొత్తం 46,322 మంది ఉద్యోగులు; 23,570 మంది పింఛనుదారులు; 23,260 మంది కుటుంబ పింఛనుదార్లకు ప్రయోజనం కలగనుందని శుక్రవారం ఆర్థిక శాఖ పేర్కొంది. పీఎస్‌యూ సాధారణ బీమా కంపెనీలకు 2022 ఆగస్టు 1 నుంచి వేతన సవరణ అమల్లోకి వస్తుంది. ఇందుకోసం రూ.8,170.30 కోట్లు వెచ్చించనున్నారు. నాబార్డ్‌లో వేతన సవరణ 2022 నవంబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. అదనపు వార్షిక వేతనం కింద రూ.170 కోట్లతో పాటు, మొత్తం రూ.510 కోట్ల బకాయిలను చెల్లిస్తారు. ఆర్‌బీఐ పింఛనుదార్లు, కుటుంబ పింఛనుదార్లకు బేసిక్, డీఏపై 10% పెంపు ఉంటుంది. దీనిని 2022 నవంబరు 1 నుంచి అమలు చేస్తారు.



# బిజినెస్

## ఫోన్‌పే ఐపీఓ: వాటాల అమ్మకానికి ముందుకు రాని షేర్‌హోల్డర్లు!




దిల్లీ: ఒక కంపెనీకి పబ్లిక్ ఇష్యూకు వస్తుందంటే.. అందులో మొదట్లో పెట్టుబడి పెట్టిన వారు తమ వాటాలను విక్రయిస్తుంటారు. అందినకాడికి లాభాలను వెనకేసుకుంటారు. ఒకవేళ కంపెనీ వృద్ధికి ఇంకా అవకాశం ఉందని భావిస్తే కొద్ది మొత్తంలో షేర్లను అట్టిపెట్టుకోవడం చూస్తుంటాం. త్వరలో ఐపీఓకు రానున్న ఫోన్‌పే విషయంలో పరిస్థితి అందుకు భిన్నం! ఈ కంపెనీలో ప్రస్తుతం వాటాదారులెవరూ షేర్లను విక్రయించడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. 2026లో అతిపెద్ద ఐపీఓగా ఫోన్‌పే రాబోతోంది. ఇప్పటికే సెబీ దీనికి ఆమోదం తెలిపింది. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. అంటే కంపెనీ కొత్తగా ఎలాంటి షేర్లూ జారీ చేయడం లేదు. ఇప్పటికే ఉన్న షేర్‌హోల్డర్లు తమ వాటాలను విక్రయిస్తున్నారు. ఇందులో భాగంగా ఫోన్‌పేలో ప్రధాన వాటాదారు అయిన వాల్‌మార్ట్ (72 శాతం వాటా ఉంది) సుమారు 9% (45.9 మిలియన్ షేర్లు) అమ్ముతోంది. మైక్రోసాఫ్ట్ గ్లోబల్ ఫైనాన్స్ 36.78 లక్షల షేర్లు (0.7 శాతం), టైగర్ గ్లోబల్ 10.39 లక్షల షేర్లను (0.2 శాతం) చొప్పున వాటాలు విక్రయించనున్నాయి. ఇతర వాటాదారులు ఎవరూ తమ వాటాలను విక్రయించడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. సెబీ నిబంధనల ప్రకారం.. లిస్టెడ్ కంపెనీలు కనీసం 10శాతం వాటా విక్రయించాల్సి ఉంటుంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వాల్‌మార్ట్ తన వాటాను తగ్గించుకుంటోంది. మరోవైపు ఫోన్‌పేలో జనరల్ అట్లాంటిక్ గతేడాది 600 మిలియన్ డాలర్ల పెట్టుబడితో తన వాటాను 8.9 శాతానికి మరింత పెంచుకుంది. ఈ లావాదేవీలో భాగంగా వ్యవస్థాపకులు, ఉద్యోగులు తమ స్టాక్ ఆప్షన్లను ఎక్సర్‌సైజ్ చేసి షేర్లుగా మార్చుకున్నారు. వారు టాక్స్ లయబిలిటీ కవర్ చేయడంలో భాగంగా 39% షేర్లను జనరల్ అట్లాంటిక్‌కు విక్రయించారు.

## తగ్గిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లాభం

ఇండస్‌ఇండ్ బ్యాంక్, డిసెంబరు త్రైమాసికంలో రూ.127.98 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.437 కోట్లతో పోలిస్తే, ఇది 90% తక్కువ. సూక్ష్మరుణ వ్యాపారంలో ఒత్తిడి పెరగడం ఇందుకు కారణం. నికర వడ్డీ ఆదాయం కూడా 13% తగ్గి రూ.4562 కోట్లుగా నమోదైంది. స్థూల నిరర్థక ఆస్తులు సెప్టెంబరు త్రైమాసికం నాటి 3.60% నుంచి 3.56 శాతానికి మెరుగైనా, 2024-25 డిసెంబరు త్రైమాసికం నాటి 2.25 శాతంతో పోలిస్తే పెరిగాయి. సాంకేతికంగా రద్దు చేసిన రుణాల మొత్తం రూ.983 కోట్ల నుంచి రూ.2612 కోట్లకు; కేటాయింపులు రూ.1744 కోట్ల నుంచి రూ.2096 కోట్లకు చేరాయి.

## 57% క్షీణించిన సిప్లా లాభం




సిప్లా, డిసెంబరు త్రైమాసికంలో రూ.676 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.1,571 కోట్లతో పోలిస్తే ఇది 57% తక్కువ. అమెరికా మార్కెట్‌లో అమ్మకాలు తగ్గడం ఇందుకు కారణమని కంపెనీ తెలిపింది. మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.7,073 కోట్ల నుంచి రూ.7,074 కోట్లకు చేరింది. ఉత్తర అమెరికాలో విక్రయాలు రూ.1,906 కోట్ల నుంచి 22% క్షీణించి రూ.1,485 కోట్లకు పరిమితమయ్యాయి. 'మా భాగస్వామిపై యూఎస్‌ఎఫ్‌డీఏ ఆడిట్ తర్వాత, అమెరికాలో లాన్రియోటైడ్ ఔషధానికి సరఫరా సవాళ్లు ఎదురయ్యాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు కలిసి పని చేస్తున్నాం. 2026-27 ప్రథమార్థంలో ఔషధ సరఫరాలు పునరుద్ధరించే అవకాశం ఉంది' అని సిప్లా ఎండీ, గ్లోబల్ సీఈఓ (డెసిగ్నేట్) అచిన్ గుప్తా పేర్కొన్నారు.

# క్రీడలు

## సింధు, లక్ష్యసేన్ పరాజయం



ఇండోనేసియా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్‌లకు క్వార్టర్‌ఫైనల్లో చుక్కెదురైంది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు 13-21, 17-21తో చెన్ యుఫెయ్ (చైనా) చేతిలో పరాజయం పాలైంది. 42 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సింధుపై పైచేయి సాధించిన చెన్.. భారత క్రీడాకారిణిపై తన గెలుపోటముల రికార్డును 8-6తో మరింత మెరుగుపరుచుకుంది. చివరి సారి 2019లో చెన్‌పై సింధు గెలిచింది. పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 18-21, 20-22తో పనిచాఫాన్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడాడు. 21 ఏళ్ల పనిచాఫాన్ ప్రీక్వార్టర్స్‌లో పారిస్ ఒలింపిక్ కాంస్య పతక విజేత లీ జియా (మలేసియా)ను చిత్తుచేశాడు.

## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమ్ఇండియా



అండర్-19 వరల్డ్ కప్‌లో భాగంగా భారత్, న్యూజిలాండ్ జట్లు బులవాయో వేదికగా తలపడుతున్నాయి. తొలుత టాస్ గెలిచిన భారత జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ఔట్‌ఫీల్డ్ తడిగా ఉండటం వల్ల టాస్ కాస్త ఆలస్యమైంది. మ్యాచ్‌ను 47 ఓవర్లకు కుదించారు. ఈ టోర్నీలో టీమ్ఇండియాకు ఇది మూడో మ్యాచ్. ఇంతకుముందు యూఎస్‌ఏ, బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచుల్లో టీమ్ఇండియా గెలిచింది. రెండు విజయాలతో టీమ్ఇండియా నాలుగు పాయింట్లు సాధించింది. గ్రూప్ బిలో ప్రస్తుతం భారత జట్టు మొదటి స్థానంలో ఉంది. భారత తుది జట్టు: అయుష్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, విహాన్ మల్హోత్ర, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), అరోన్ జార్జ్, కానిష్క్ చౌహాన్, అంబ్రిష్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, మహ్మద్ ఎనాన్ న్యూజిలాండ్ తుది జట్టు: ఆర్యన్ మన్, హ్యూగో బోగ్, టామ్ జోన్స్(కెప్టెన్), స్నేహిత్ రెడ్డి, మార్కో ఆల్ఫే(వికెట్ కీపర్), జాకబ్ కాటర్, జస్కరన్ సంధు, కల్లమ్ శాంసన్, ఫ్లిన్ మోరీ, సెల్విన్ సంజయ్, మాసన్ క్లార్క్.

## ఆమె సలహాతోనే తిరిగి ఫామ్‌లోకి.. సూర్యకుమార్ యాదవ్

టీమ్ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మళ్లీ ఫామ్ అందుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో సూర్య (82★; 37 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సులు) చెలరేగాడు. తన భార్య దేవిషా శెట్టి ఇచ్చిన సలహాతోనే ఇది సాధ్యమైందని సూర్య అన్నాడు. కివీస్‌తో రెండో టీ20లో ఇషాన్ కిషన్ (76; 32 బంతుల్లో) కూడా అదరగొట్టాడు. దీంతో 209 పరుగుల లక్ష్యాన్ని టీమ్ఇండియా 15.2 ఓవర్లలోనే ఛేదించింది. మ్యాచ్ అనంతరం సూర్య, ఇషాన్ సంభాషించుకున్నారు. పేలవమైన ఫామ్‌లో ఉన్నప్పుడు తన మైండ్‌సెట్ ఎలా ఉంది, అప్పుడు దేవిషా శెట్టి ఏం సలహా ఇచ్చిందో సూర్య వెల్లడించాడు. "కొన్నిసార్లు మనకు ఇంట్లో కూడా కోచ్ ఉంటారు. వారెవరో కాదు మన జీవిత భాగస్వామి. దేవిషా శెట్టి నన్ను దగ్గరి నుంచి చూసిం ది. ఆమెకు నా మనసు కూడా తెలుసు. ఇటీవల ఆమె నాకు ఓ సలహా ఇచ్చింది. ఆరంభంలో దూకుడు తగ్గించి కాస్త నెమ్మదిగా ఆడాలని కోరింది. ఆ సలహాను న్యూజిలాండ్‌తో సిరీస్‌లో పాటిస్తూ జాగ్రత్తగా ఆడుతున్నా. ఇన్నింగ్స్ ఆరంభంలో నెమ్మదిగా ఆడుతున్నా. నేను నెట్స్‌లో చక్కగా బ్యాటింగ్ చేస్తున్నానని చెబుతూనే ఉన్నా. కానీ మ్యాచ్‌లలో స్కోర్ చేస్తేనే పూర్తిస్థాయిలో నమ్మకం కలుగుతుంది.



## అతడు ఆత్మవిశ్వాసంతో ఆడాడు: సునీల్ గావస్కర్

రాయ్‌పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 37 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 468 రోజులు, 24 ఇన్నింగ్స్‌ల తర్వాత హాఫ్‌సెంచరీ చేశాడు. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ చక్కగా బ్యాటింగ్ చేశాడని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ కొనియాడాడు. అతడు బ్యాటింగ్‌లో టెక్నికల్‌గా కొన్ని మార్పులు చేసుకుని తిరిగి ఫామ్ అందుకున్నాడని ప్రశంసించాడు. 1.1 ఓవర్లకు టీమ్ఇండియా 2 వికెట్లు కోల్పోయి 6 పరుగులతో ఉన్న విషమ పరిస్థితుల్లో సూర్యకుమార్ బ్యాటింగ్‌కు దిగాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి మూడో వికెట్‌కు శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మొదటి 11 బంతులు నెమ్మదిగా ఆడిన సూర్యకుమార్ తర్వాత పుంజుకున్నాడు. ఈ క్రమంలో తన అర్ధశతకాన్ని కేవలం 23 బంతుల్లోనే సాధించడం విశేషం. 'సూర్యకుమార్ యాదవ్ మొదటి 11 బంతులు చాలా నెమ్మదిగా ఆడాడు. సూర్య, ఇషాన్ కిషన్ మూడో వికెట్‌కు 122 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఇందులో 76 పరుగులు ఇషాన్ బాదాడు. (సూర్య 39 పరుగులు చేశాడు.) ఈ సమయంలో సూర్యకుమార్ తన పరిణితి ప్రదర్శించాడు. అవతల బ్యాటర్ అద్భుతంగా పరుగులు రాబడుతున్నప్పుడు సూర్య అతడికే ఎక్కువ బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చేలా చూశాడు. ఎప్పుడైతే ఇషాన్ కిషన్ పెవిలియన్‌కు చేరాడో.. అప్పుడు సూర్యకుమార్ యాదవ్ తన గేరు మార్చాడు. బంతిని బౌండరీలకు తరలించాడు. అతడు మొదట సాధ్యమైనంత స్ట్రెట్‌గా ఆడేందుకు ప్రయత్నించాడు. తర్వాత తన ఫేవరెట్ షాట్లతో చెలరేగిపోయాడు. వరల్డ్‌కప్‌నకు ముందు సూర్యకుమార్ యాదవ్ ఫామ్ అందుకోవడం టీమ్ఇండియాకు శుభపరిణామం' అని గావస్కర్ అన్నాడు.



## పాపం.. అభిమన్యు ఈశ్వరన్!



సర్వీసెస్ జట్టుతో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో బెంగాల్ కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ గురువారం దురదృష్టకర రీతిలో రనౌటయ్యాడు. ఆ సమయంలో అతడు 81 పరుగులతో ఉన్నాడు. తన 28వ ఫస్ట్ క్లాస్ సెంచరీ సాధించేలా కనిపించాడు. కానీ విచిత్ర పరిస్థితుల్లో పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. ఆదిత్యకుమార్ వేసిన 41వ ఓవర్ చివరి బంతికి, మరో బెంగాల్ బ్యాటర్ సుదీప్ ఛటర్జీ నేరుగా బౌలర్ వైపు కొట్టాడు. ఓవర్ పూర్తయిందని, డ్రింక్స్ వస్తున్నాయని భావించిన ఈశ్వరన్ క్రీజు నుంచి బయటకు వచ్చి పెవిలియన్ వైపు ముందుకు నడవడం ప్రారంభించాడు. అయితే, బంతి ముందు ఆదిత్య వేళ్లను తర్వాత స్టంప్స్‌ను తాకింది. దీంతో సర్వీసెస్ జట్టు సభ్యులు రనౌట్ కోసం అప్పీల్ చేశారు. ఆన్-ఫీల్డ్ అంపైర్లు నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు నివేదించారు. చివరికి థర్డ్ అంపైర్ బ్యాటర్‌ను రనౌట్‌గా ప్రకటించాడు. అయితే ఇందులో ప్రత్యర్థి జట్టు తప్పు లేదని, తనదే పొరపాటని ఈశ్వరన్ అంగీకరించాడు. సర్వీసెస్ జట్టు తనను తిరిగి బ్యాటింగ్‌కు పిలవాల్సింది అనే వాదనను తోసిపుచ్చాడు. 'ఇన్నింగ్స్ చాలా బాగా సాగింది, కానీ నేను చేసిన తప్పు నన్ను కూడా ఆశ్చర్యపరిచింది. క్రీడా స్ఫూర్తితో ప్రత్యర్థి జట్టు నన్ను తిరిగి బ్యాటింగ్‌కు పిలిచి ఉండవచ్చని కొందరు అనుకోవచ్చు. కానీ దాని గురించి ఎటువంటి ప్రశ్నా లేదు. ఎందుకంటే ఇది పూర్తిగా నా తప్పు' అని ఈశ్వరన్ అన్నాడు. ఈ సంఘటన 2011లో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఇయాన్ బెల్ రనౌట్ సంఘటన లాంటిదేనా అని అడిగినప్పుడు బెంగాల్ కోచ్ లక్ష్మీ రతన్ శుక్లా తన అభిప్రాయం వ్యక్తంచేశాడు. 'రెండూ ఒకేలా అనిపించవచ్చు. కానీ పరిస్థితులు వేరు. నేరుగా పోల్చడం సరికాదు. అయితే ఇది కేవలం బ్యాటర్ చేసిన తప్పు. ఈశ్వరన్‌కు అవగాహన లేదని కాదు. అతడు సీనియర్ ఆటగాడు. కానీ క్రికెట్‌లో ఎప్పుడు, ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. క్రీడాస్ఫూర్తితో ప్రత్యర్థి జట్టు అతడిని తిరిగి పిలవాలని మనం అనుకోవచ్చు. కానీ వారు తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి తప్పూ లేదు. ప్రతిదీ రూల్స్ ప్రకారమే జరిగింది' అని లక్ష్మీ రతన్ శుక్లా అన్నాడు. ట్రెంట్ బ్రిడ్జ్ టెస్ట్‌లో టీ విరామానికి ముందు బంతి డెడ్ అయిందని భావించి బెల్ రనౌట్ అయ్యాడు. అయితే, అప్పటి ఇంగ్లాండ్ కెప్టెన్ ఆండ్రూ స్ట్రాస్ జోక్యం చేసుకోవడంతో, భారత్ తమ అప్పీల్‌ను వెనక్కి తీసుకుంది. బ్రేక్ తర్వాత బెల్ తన ఇన్నింగ్స్‌ను తిరిగి ప్రారంభించాడు.

## నన్ను నేను ప్రశ్నించుకున్నాను: ఇషాన్ కిషన్

రాయ్‌పుర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన టీమ్ఇండియా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో మొదట బ్యాటింగ్‌కు దిగిన కివీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. అనంతరం ఛేదన ప్రారంభించిన భారత జట్టు ఆరంభంలో తడబడింది. ఓపెనర్లు సంజు శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) విఫలమయ్యారు. టీమ్ఇండియా 6 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో కూరుకుపోయినట్లు కనిపించింది. కానీ ఇషాన్ కిషన్ (76; 32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (82★; 37 బంతుల్లో, 9 ఫోర్లు, 4 సిక్సులు) భారత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు కేవలం 48 బంతుల్లోనే 122 పరుగులు జత చేశారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ ఫోర్లు, సిక్సులతో విరుచుకుపడ్డాడు. కివీస్ బౌలర్ల దగ్గర సరైన సమాధానమే లేకపోయింది. ఎక్కడ బంతిని సంధించినా.. ఇషాన్ దాన్ని బౌండరీకి తరలిస్తూ చెలరేగిపోయాడు. తన సునామీ బ్యాటింగ్‌తో టీమ్ఇండియా విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. దాదాపు రెండేళ్ల విరామం అనంతరం.. పునరాగమనంలో నాగ్‌పుర్ వేదికగా జరిగిన మొదటి టీ20లో కేవలం 8 పరుగులే చేసి విఫలమైన ఇషాన్.. రెండో మ్యాచ్‌లో మాత్రం ఊహకందని విధ్వంసం సృష్టించాడు. దేశవాళీల్లో నిలకడగా రాణించి టీమ్ఇండియాలో చోటు దక్కించుకున్న ఇషాన్.. అంతర్జాతీయ క్రికెట్‌లో సత్తా చాటుతున్నాడు.



# ఉదయం సినిమా

## ధురంధర్ రికార్డు బ్రేక్ చేసిన బోర్డర్2



చాలాకాలం తర్వాత వెండితెరపై 'బోర్డర్' మ్యాజిక్ మళ్ళీ రిపీట్ అయ్యింది. సన్నీడియోల్ ప్రధాన పాత్రలో, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. 1971 భారత్-పాక్ యుద్ధ నేపథ్యంలో సాగే ఈ చిత్రం, గణతంత్ర దినోత్సవ వీకెండ్‌ను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు జనవరి 23న థియేటర్స్‌లోకి వచ్చింది. ఈ సినిమా మొదటి రోజే దేశవ్యాప్తంగా ₹30 కోట్ల వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. అంతేకాకుండా గత ఏడాది డిసెంబర్‌లో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్' సృష్టించిన ₹28 కోట్ల రికార్డును ఈ యుద్ధ ప్రాతిపదికన రూపొందిన చిత్రం 'బోర్డర్-2' బద్దలు కొట్టింది.

మొదటిరోజేరూ. 32.10కోట్లు రాబట్టింది.

## 'విశ్వంభర' నుంచి బిగ్ ట్రీట్..



మెగాస్టార్ చిరంజీవి అంటేనే రికార్డుల రారాజు అని అంతా చర్చించుకుంటున్నారు. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించిన చిరు, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'విశ్వంభర' తో ప్రేక్షకులను ఒక అద్భుతమైన ఫాంటసీ లోకంలోకి తీసుకెళ్లబోతున్నారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈమూవీ, అనౌన్స్‌మెంట్ నుంచే టాలీవుడ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. అయితే 'విశ్వంభర' ఇప్పటికే థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. వాయిదా పడింది. గతంలో వచ్చిన గ్రాఫిక్స్ సినిమాల కంటే భిన్నంగా, హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఈక్రమంలో.. తాజాగా, ఈ చిత్రానికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. త్వరలోనే సినిమా నుంచి ఒక సాలిడ్ వీడియో టీజర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ టీజర్ కేవలం గ్లింప్స్ లాగా కాకుండా, మూవీలో ఉండబోయే భారీ ప్రపంచాన్ని, చిరంజీవి పవర్‌ఫుల్ గెటప్‌ను, అబ్బురపరిచే విజువల్స్‌తో చూపించబోతున్నారట. కాగా.. ఈ సినిమాలో చిరంజీవి సరసన స్టార్ బ్యూటీ త్రిష హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో కనిపించనుంది. వీరిద్దరు చాలాకాలం తర్వాత స్క్రీన్ మీద కనిపించబోతుండటం విశేషం. ఇక ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో లెవల్‌లో ఉండబోతోందని తెలుస్తోంది.

## 'స్వయంభూ' వాయిదా

టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ. భరత్ కృష్ణమాచారిదర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం భారతీయ చరిత్ర, పురాణాల నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని అద్భుతమైన విజువల్స్, అబ్బురపరిచే యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో తీసుకురాబోతున్నారు. ఇందులో నభా నటేష్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అయితే షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం ప్రకటించి చాలా రోజులే అవుతున్నప్పటికీ పోస్టర్స్ తప్ప మరే అప్టేడ్ రాలేదు.



## తల్లి కాబోతున్న శివజ్యోతి

యాంకర్ శివజ్యోతి ఈ పేరు తెలియని తెలుగు ప్రేక్షకులు ఉండరు. తనదైన తెలంగాణ యాసతో వార్తలు చెబుతూ సావిత్రిగా.. పాపులారిటీ సంపాదించిన ఆమె, బిగ్‌బాస్ షోతో మరింత పాపులారిటీ దక్కించుకుంది. ప్రస్తుతం శివజ్యోతి గర్భవతి అన్న విషయం అందరికీ తెలిసిందే. తన జీవితంలోని ఈ మధుర క్షణాలను ఎంజాయ్ చేస్తున్న శివజ్యోతి.. సోషల్ మీడియాలో కొందరు కావాలని చేస్తున్న తప్పుడు ప్రచారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా ఆమె ఐవీఎఫ్ పద్ధతి ద్వారా తల్లి కాబోతోందని, సహజంగా పిల్లలు పుట్టే అవకాశం లేక ఇలా చేసిందంటూ కొన్ని యూట్యూబ్ ఛానళ్లు థంబ్‌నెయిల్స్ పెట్టి వైరల్ చేస్తున్నారు. తాజాగా, ఈ విషయంపై స్పందించి శివజ్యోతి ఓ వీడియోను షేర్ చేసింది. "నన్ను ప్రేమించే వారి కోసమే ఈ క్లారిటీ ఇస్తున్నాను. పెళ్లైన పదేళ్ల వరకు మేము పిల్లలను కావాలనుకోలేదు. అది మా వ్యక్తిగత నిర్ణయం. 30 ఏళ్లు దాటాక తల్లి కావాలని నేను ముందే అనుకున్నాను. నా శరీరం, నా జీవితం.. ఎప్పుడు బిడ్డను కనాలనేది నా ఇష్టం. ఇతరులకు దీనితో సంబంధం ఏంటి? అని ఫైర్ అయింది.





## సదరన్ ట్రావెల్స్ హాలిడే మార్ట్ ప్రారంభం

### దేశీయ & అంతర్జాతీయ టూర్లపై అదిరిపోయే ఆఫర్లు




**హాలిడే మార్ట్ ప్రత్యేక ఆకర్షణలు:**

- దేశీయ & అంతర్జాతీయ హాలిడే ప్యాకేజీలపై రూ.58,000/- వరకు క్యాష్బ్యాక్
- ప్రతి అంతర్జాతీయ టూర్పై ప్రత్యేక ఉచిత ఆఫర్లు
- ప్రముఖ గమ్యస్థానాలపై ఎర్లీ బర్డ్ ఆఫర్లు, పరిమిత కాలపు డీల్స్
- సులభమైన మరియు సౌకర్యవంతమైన చెల్లింపుల కోసం ప్రత్యేక EMI సదుపాయాలు
- సదరన్ ట్రావెల్స్ అధికారిక వెబ్సైట్ మరియు బ్రాంచ్ల ద్వారా ముందస్తు బుకింగ్లకు ప్రత్యేక ప్రయోజనాలు

భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ట్రావెల్ బ్రాండ్లలో ఒకటైన సదరన్ ట్రావెల్స్ తమ వార్షిక ఫ్లాగ్షిప్ సేల్ "హాలిడే మార్ట్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ట్రావెల్ ఫెస్టివల్లో దేశీయ మరియు అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై అద్భుతమైన డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి.

జనవరి 24, 2026 నుంచి ప్రారంభం కానున్న ఈ హాలిడే మార్ట్ ద్వారా, భారతదేశం నలుమూలల నుంచి ప్రయాణికులు తమ కలల విహారయాత్రలను అత్యంత ఆకర్షణీయమైన ధరల్లో బుక్ చేసుకునే అవకాశం పొందనున్నారు. భారతదేశంలోని సుందరమైన పర్యాటక ప్రాంతాల నుంచి విదేశాల్లోని ప్రముఖ గమ్యస్థానాల వరకు, ప్రతి ప్రయాణికుడికి ఆకర్షనీయమైన ధరలతో హాలిడే మార్ట్ అందిస్తుంది.

ఈ సందర్భంగా సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ మోహన్ అలపాటి & జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట ప్రవీణ్ కుమార్ అలపాటి మాట్లాడుతూ, "నాణ్యమైన ప్రయాణ అనుభవాలను ప్రతి భారతీయ కుటుంబానికి మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో హాలిడే మార్ట్ను రూపొందించాము. రూ.58,000/ వరకు డిస్కౌంట్లు, సౌకర్యవంతమైన చెల్లింపు విధానాలు, నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించిన టూర్స్ ను ప్రణాళికలతో మా కస్టమర్లు పూర్తి నమ్మకంతో తమ కలల సెలవులను ప్లాన్ చేసుకోవచ్చు. దేశీయ, అంతర్జాతీయ మరియు ఆధ్యాత్మిక టూర్లలో హాలిడే మార్ట్కు విశేష స్పందన లభిస్తుందని ఆశిస్తున్నాము" అని తెలిపారు.

ఇటీవలి కాలంలో దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానాలకు డిమాండ్ గణనీయంగా పెరిగినట్లు సదరన్ ట్రావెల్స్ వెల్లడించింది. దేశీయంగా అయోధ్య, వారణాసి, కామాఖ్య వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు విశేష ఆదరణ పొందుతుండగా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, కేరళ వంటి ప్రకృతి అందాలతో నిండిన ప్రాంతాలు పర్యాటకుల తొలి ఎంపికగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయంగా యూరప్, ఆస్ట్రేలియా, చైనా, అల్మాటీ, శ్రీలంక, వియత్నాం, దక్షిణాఫ్రికా వంటి గమ్యస్థానాలు ప్రయాణికులను ఆకర్షిస్తున్నాయి.

హాలిడే మార్ట్ సమయంలో ప్రయాణికులు తమకు నచ్చిన ఏ టూర్ ప్యాకేజీ అయినా భారీ డిస్కౌంట్తో బుక్ చేసుకోవచ్చు. కేవలం రూ.5,000 టోకెన్ అమౌంట్ చెల్లించి బుకింగ్ను నిర్ధారించుకునే సౌకర్యం కల్పించబడింది. ఈ మొత్తం ఎంపిక చేసిన టూర్ ప్యాకేజీలో సర్దుబాటు చేయబడుతుంది.

ఈ సంవత్సరం సదరన్ ట్రావెల్స్ దేశీయ మరియు అంతర్జాతీయ గమ్యస్థానాల కోసం 2500కి పైగా గ్రూప్ మరియు కస్టమైజ్డ్ టూర్ ప్యాకేజీలను ప్రారంభించింది. యూరప్, జపాన్ చెర్రీ బ్లాసమ్, ఆఫ్రికా, చైనా, ఆస్ట్రేలియా నుంచి దుబాయ్, అమెరికా, కెనడా, ఫార్ ఈస్ట్ ఆసియా వంటి మరెన్నో టూర్స్ అందుబాటులో ఉన్నాయి. దేశీయంగా రాజస్థాన్, కేరళ, అండమాన్, చార్ ధామ్, హిమాచల్, కాశ్మీర్, ఈశాన్య భారతం, తమిళనాడు, గుజరాత్ వంటి గమ్యస్థానాలు ఉన్నాయి. బడ్జెట్ ట్రావెల్ నుంచి ఫ్యామిలీ హాలిడేస్, హనీమూన్స్, వెల్నెస్ టూర్స్, అడ్వెంచర్ మరియు గ్రూప్ టూర్స్ వరకు ప్రతి ఒక్కరి అవసరానికి తగిన ప్యాకేజీలు హాలిడే మార్ట్లో లభ్యమవుతాయి.

హాలిడే మార్ట్ అన్ని సదరన్ ట్రావెల్స్ బ్రాంచ్లలో మరియు ఆన్లైన్లో www.southerntravels.com ద్వారా అందుబాటులో ఉంది.

**సదరన్ ట్రావెల్స్ గురించి**

1970లో స్థాపించబడింది మరియు న్యూ ఢిల్లీలో ప్రధాన కార్యాలయం ఉంది, సదరన్ ట్రావెల్స్ను భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తించింది. దేశవ్యాప్తంగా ఐదు దశాబ్దాలకు పైగా నైపుణ్యం మరియు అనేక శాఖలతో, సదరన్ ట్రావెల్స్ వ్యక్తిగత సెలవులు, ఫిక్స్డ్ టూర్స్, ప్రోత్సాహక సెలవులు, ప్రత్యేక ఆసక్తి గల పర్యటనలు, వీసాలు మరియు హోటల్ బుకింగ్లతో సహా అనేక రకాల సేవలను అందిస్తోంది. దాని విస్తృతమైన ఆఫర్లతో పాటు, సదరన్ ట్రావెల్స్ న్యూఢిల్లీ, జైపూర్ మరియు విజయవాడలో 200 కంటే ఎక్కువ గదులతో హోటళ్లను కలిగి ఉంది మరియు గౌరవనీయులైన భారత ప్రధానమంత్రిచే ఇటీవల ప్రారంభించబడిన వారణాసిలోని కాశీ టెంపుల్ కారిడార్లో ప్రతిష్టాత్మకమైన భీమశంకర్ అతిథి గృహాన్ని నిర్వహిస్తోంది. సదరన్ గ్రూప్ త్వరలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో "మ్యారియట్కు చెందిన కోర్ట్యార్డ్" భాగస్వామ్యంతో "176 గదుల లగ్జరీ హోటల్ను" ప్రారంభించనుంది. మరిన్ని వివరాలకు కాల్: 98480 23236

## తాతల వయసున్న వారే అలా ప్రవర్తించారు

బాలీవుడ్ నటి మౌనీ రాయ్ హర్యానాలోని కర్నాల్‌లో జరిగిన ఒక వివాహ వేడుకలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేడుకకు అతిథులుగా వచ్చిన కొందరు వృద్ధులు మరియు పురుషులు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఆమె సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. తాను స్టేజ్ వైపు వెళ్తున్న సమయంలో ఫోటోలు తీసుకునే నెపంతో కొందరు వ్యక్తులు తన నడుముపై చేతులు వేసి వేధించారని, దానిని తాను అభ్యంతరపెడితే వారు మరింత దురుసుగా ప్రవర్తించారని మౌనీ రాయ్ పేర్కొన్నారు.తాతల వయసున్న వారు కూడా అలా ప్రవర్తించడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి అంతటితో ఆగకుండా, తాను స్టేజ్‌పై ప్రదర్శన ఇస్తున్న సమయంలో కూడా ఇద్దరు వ్యక్తులు స్టేజ్ కింద నిలబడి అసభ్యకరమైన సైగలు చేస్తూ, అసభ్య పదజాలంతో దూషించారని మౌనీ తెలిపారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.